ఆంధ్రసచిత్రవార

పత్రిక

12-8-66





BM

బాబూమూవీస్

కన్నెమనసులు

దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు నిర్మాత సి. సుందరం సంగీతం. మహదేవన్

శ్రీ ఫిలిమ్స్


HVKR.




ఫిలిప్స్ నోవాసోనిక్ రేడియోలు

★ అసామాన్య శబ్దగ్రహణము
★ అధునాతనమైన సాంకేతికాలు
★ సొమ్ముకు తగిన కొత్త రకములు


B6CA37A/01
PHILIPS
MAESTRO
రూ. 896/-



B3CA47U
PHILIPS
PHILETTA
SUPER
రూ. 325/-
3 బ్యాండులు –
5 వాల్వులు



B5CA37A
PHILIPS
MAJOR
రూ. 645/-




L4CA38T/01
PHILIPS
TRANSISTOR
PORTABLE
రూ. 485/-
3 బ్యాండులు
లెదరు బ్యాగు
ఎక్స్ట్రా రు. 30



B4CA39T
PHILIPS
TRANSISTOR
MINOR
రూ. 485/-
4 బ్యాండులు



4BCA57A
PHILIPS
MINOR
రూ. 485/-
4 బ్యాండులు –
6 వాల్వులు –



అనుమతి పొందిన సబ్ డీలర్లు:

1. విజయ ఎలక్ట్రానిక్స్, విజయనగరం.
2. వాణి రేడియో హోమ్, అనకాపల్లి.
3. శ్రీ వెంకటేశ్వర రేడియో హౌస్, నరసిపట్నం.
4. సరస్వతీ మ్యూజికల్ అండ్ ఎలెక్ట్రికల్స్, పార్వతీపురం.
5. సయ్యాదు రేడియో హౌస్, ఇచ్ఛాపురం

(పన్నులు అదనము.)

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు అనుమతి పొందిన డీలర్లు:

టెలిగ్రాం: 'సౌండ్'

వైజాగు రేడియో కో.,
విశాఖపట్టణం - శ్రీకాకుళం.

ఫోన్స్: 120
42


పి.ఎస్.ఆర్.పిక్చర్స్ సమర్పించు
హంతకులొస్తున్నారు జాగర్త!
దర్శకుడు: S.D.లాల్
నిర్మాత: పింజల సుబ్బారావు
మాటలు: T.P. మహారథి పాటలు: C. నారాయణరెడ్డి
సంగీతం: విజయకృష్ణమూర్తి కెమెరా: S.S.లాల్
ఆంధ్ర.సీడెడ్: అపరాజిత
నైజాం: ఉషాఫిలిమ్స్
ఈస్టర్న్ - వెస్టర్న్: విఘ్నేశ్వర
గంగాధర్
VIJAYA

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

1966 దీపావళి కథల పోటీ

ఎప్పటివలె ఈ సంవత్సరం కూడా 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక దీపావళి కథల పోటీ' నిర్వహించపోతున్నదని తెలుపటానికి సంతోషిస్తున్నాము. కథకులందరూ ఎప్పటివలె మాతో సహరించి ఈ పోటీని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

మొదటి బహుమతి రు. 1100

రెండవ బహుమతి రు. 750

మూడవ బహుమతి రు. 500

నిబంధనలు

1 కథలు స్వంత రచనలయి ఉండాలి ప్రతి కథతోనూ రచయిత అది తన స్వంత రచనేననీ, దేనికీ అనువాదంకాని అనుసరణకాని కాదనీ హామీ రాసి పంపాలి ఈ హామీ వేరే కాగితంమీద కాక కథ వ్రాతప్రతిమీదనే రాసిఉండాలి

2. కథలు తెలుగువారి జీవితానికి సంబంధించి ఉండాలి.

3. వ్రాత ప్రతిమీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా రాయాలి కాగితానికి ఒకవైపు మాత్రమే సిరాతో రాయాలి రచయిత పేరు, పూర్తి చిరునామా కూడా వ్రాత ప్రతి మీద స్పష్టంగా రాయాలి

4 కవరుమీద ''దీపావళి కథల పోటీకి'' అని స్పష్టంగా రాయాలి పోటీకి రచనలు 'సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టివీధి, మద్రాసు—1' కి పంపాలి

5. పోటీ గడువు తేదీ 31—9—1966 ఆ తేదీ తర్వాత మా కార్యాలయం చేరిన కథలని మామూలుగా ప్రచురణకి పరిశీలిస్తాము.

6. పోటీలో బహుమతి పొందిన కథలని 'దీపావళి ప్రత్యేక సంచిక'గా 11—11—1966తేదీ కల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురిస్తాము.

7. పోటీ తుది నిర్ణయం ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంపాదకుడిదే ఈ విషయమును ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరపటానికి వీలులేదు

8. వ్రాతప్రతులని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపటానికి సాధ్యంకాదు పోటీలో పాల్గొనే వారు తమ రచనలతో తపాలా బిళ్లలు అతికించిన స్వంత చిరునామాకల కవర్లు పంపనవసరంలేదు.

9. పోటీలో బహుమతి పొందక మామూలుగా ప్రచురణకి స్వీకరించిన కథల రచయితలకి ఆవిషయం ప్రచురించేముందు తెలుపుతాము.

ఉత్తరాలు

కథలు

"తెల్లకోక కత శానా బాగుండాది. గిట్లంటి కతలు మళ్లా మాకు ఇత్తాంటే బాగుంటాంది. మానేస్తులందరూ కత రాసినోరుకి అడిగినట్లు సెప్పండ్రు.

—ఎస్. వి. ఎస్. ఎస్. మూర్తి,

పి. వి. ప్రభాకర్‌రావు (బరంపురం)

* * *

'తెల్లకోక' కథలోని భాష తెలంగాణా ప్రాంతపు పల్లెటూరిదైనా రచయిత కొంత అర్థంగాని స్వంత భాష కూడ వాడినారు.

కొంగండ్ల యాదగిరి

(కొత్తగూడెం కాలరీస్)

సీరియల్

ముద్దమందార సీరియల్ బాగుంది. కాని నాకో సందేహం. రాము కార్లో వెళ్లాడు గదా! అటువంటప్పుడు పొలములో ఎలా వుంటాడు ఒకవేళ పొలం మధ్యనుంచి బాట వుందా? అలా వున్నా ప్రయాణిస్తున్నకార్లోకి పామువచ్చి రాముని ఎలా కరుస్తుంది? క్రింద కెలా వచ్చాడు? ఈ సందేహం మినహా నవల చాల బాగుంది.

వెలివల భారతి (హైద్రాబాదు)

* * *

"నిరుద్యోగపర్వం"లో "ఉద్యోగాపహరణం" నన్నెంతో ఆకర్షించింది. రచయితగారు చాల చక్కగా, సహజంగా వ్రాశారు. ఈనాడు ఉద్యోగాలు చాలావరకు కేవలం 'ముడుపు' వల్లనే లభ్యమగుచున్నవని రచయితగారు వ్రాయుట చాలా సహజముగానున్నది. ఈ రోజులలో ఉద్యోగాలు సంపాదించుట యెంత కష్టమో, వారు చక్కగా తెలిపారు.

దమ్మవళం రామారావు (అమ్మనబ్రోలు)

వనితాలోకం

శ్రీమతి రాధా రాఘవ్ గారు వ్రాసిన వ్యాసం చాలా బాగుంది. ఇంకొన్ని రోజులుపోతే ఢిల్లీలోకూడ, విదేశాలలోలాగా గంటకు ఇన్ని రూపాయలని పుచ్చుకునేలా తయారవుతుందేమో అనిపిస్తోంది.

రాజ్యలక్ష్మీప్రసాద్ (న్యూఢిల్లీ)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 12—8—'66
పరాభవనామ సం॥ అధిక శ్రావణ మాసం బ॥ దశమి
సంపుటము : 58 సంచిక : 50
స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

క్రొత్త రేట్ల ననుసరించి 14—1—1966 మొదలు ఆంధ్రసచిత్ర వారపత్రిక చందా వివరాలు.

భారతదేశం

	పోస్టుద్వారా రూ పై.
సంవత్సర చందా	19.25
6 మాసముల చందా	9 62
3 మాసముల చందా	4.80

ఇతర దేశాలకు
ఓడమీద (Sea Mail)

సంవత్సర చందా	32 00
అర్ధ సంవత్సర చందా	16.00

రచయితలకు మనవి

మా కార్యాలయం చేరే ప్రతిరచనతోనూ దానిరచయిత గాని, రచయిత్రిగాని అది తమ స్వంతరచనేనని, దేనికీ అనుకరణ కాదనీ హామీ వ్రాసి పంపాలి. ఇటువంటి హామీలేని రచనలను ప్రచురణకి స్వీకరించలేము.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

మనలో మాట

ద్రావిడోద్యమాలను పరిశీలిస్తూ శ్రీ మోహన్‌రావ్ రాసిన వ్యాసాలు ఈవారంతో ముగుస్తున్నాయి. ఇవి న్యూఢిల్లీనుంచి వెలువడే ఆంగ్ల వారపత్రిక 'మెయిన్‌స్ట్రీమ్'లో యింతకుముందు ప్రచురింపబడ్డాయి. ఆ పత్రిక అనుమతితో వాటిని ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులకి అందించడం జరిగింది...

* * *

పద్మశ్రీ భానుమతీరామకృష్ణ హాస్యరచనను ఈ సంచికలోని 14 వ పేజీలో పాఠకులు చూడవచ్చు. బొమ్మలు శ్రీ బాపూ వేశారు...

* * *

దీపావళి కథలపోటీకి సంబంధించిన ప్రకటనను ఈ సంచికలోని 4 వ పేజీలో వేశాము. రచయిత(త్రు)లందరూ ఎప్పటి మాదిరిగా ఉత్సాహంతో పోటీలో పాల్గొంటారని ఆశిస్తున్నాము...

* * *


వచ్చేవారం ఆంధ్రసచిత్రవారపత్రిక స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా పిల్లల ప్రత్యేక సంచికగా వెలువడుతుంది...

* * *

రచనలు పంపేవారు మా కార్యాలయంలో పాటించే నిబంధనలను గమనించకుండా ఉత్తరప్రత్యుత్తరాలు జరపటానికి ప్రయత్నిస్తున్నారు. రచనతోబాటు స్వంత చిరునామా కలిగి స్టాంపులు అంటించిన కవరు జతపరిస్తే ప్రచురణార్హం కాని పక్షంలో తిప్పిపంపటం జరుగుతుంది. రచనతోబాటు కాక విడిగా అలాంటి కవరు పంపినా తిప్పిపంపటం సాధ్యపడదు. నవలలు పంపేవారు వ్రాతప్రతితోబాటు తగినన్ని తపాలాబిళ్ళలు కల కవరును పంపనవసరంలేదు.

విషయానుక్రమణిక

ముఖచిత్రం : బాల నటి బేబీ పద్మినిని ముద్దాడుతున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి.


కొండల్ని కదిలించే యత్నం
అబ్దుల్లాను తనవైపుకు లాగాలనే
జయప్రకాశ్ ఊహ
అచంచలమైన అబ్దుల్లా ఉద్దేశాలు
నేనధికారంలో లేనని ఎవరన్నారు?
నేనున్నాం
వెంటనే గుణమిచ్చే ఔషధాలు పనికిరావు
ఎం.పి.
దిగజారిపోతున్న ఆర్థిక వ్యవస్థ
అమ్మా! మీరు పెట్టెల్ని వెనకే వదిలేశారు
రూపాయి విలువ తగ్గింపు

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

పెరిగిపోతున్న ప్రభుత్వ వ్యయం!

వ్యయాన్ని 3 శాతం తగ్గించడానికి కేంద్రం చేస్తున్న భగీరథ ప్రయత్నాలను కేంద్రమంత్రుల్లో ఒకరు ఈ క్రిందివిధంగా పోల్చారు.

“స్థూలకాయుడొకడు మరణించాడు. నలుగురూ కలసి ఆ మహాకాయాన్ని ఎత్తడం సాధ్యపడలేదు. బంధుమిత్రులంతా ఏం చేయాలా అని చర్చించుకుంటున్న సమయంలో ఒక నిపుణుడు చనిపోయిన వ్యక్తి తల వెంట్రుకలు, గడ్డం తీసేయడం ద్వారా సమస్యా పరిష్కారం సాధ్యపడుతుందని సలహా యిచ్చాడు” వ్యాఖ్యానాలు అనవసరం.

వార్తలని బట్టి తెలుస్తున్నదేమంటే కార్యదర్శులు తమ వ్యయాన్ని తగ్గించుకోడానికి, (విమాన ప్రయాణంలో ‘ఎకానమీ’ తరగతి ఉపయోగించడం మొదలైనవి) సూచనలు చేశారు

ఎన్నికల సంవత్సరం కాకున్నా కేంద్ర ప్రభుత్వోద్యోగులను తగ్గించాలన్న సూచన అంత బాగాలేదు.

కొత్త ఉద్యోగులను తీసుకోడం విషయంలో ఇటీవలి నిషేధం తొలగింపబడింది ఆర్థిక దృష్ట్యా పెరుగుదల లేకున్నా కేంద్రప్రభుత్వోద్యోగాలలో వ్యక్తుల పెరుగుదల ఆఫీసులకు, గృహవసతులకు కావలసిన స్థలాన్ని పెంచడమే కాకుండా జీతాల బిల్లులపై కూడా బాగా ప్రభావాన్ని చూపిస్తుంది. అద్దాల కిటికీల కోసం పెద్ద మొత్తాలు ఖర్చు చేశారు కానీ అవి పెట్టిన దగ్గర్నుంచీ యింతవరకూ వాటిని తుడిచే దిక్కులేక దుమ్ము గొట్టుకుని ఉన్నాయి. మామూలు కిటికీలు పెట్టేలా పథకాన్ని రూపొందించడం ద్వారా- ఎంతో పొదుపు సాధ్యం అవుతుంది. తన మంత్రిగారి ఆఫీసుకు రెండు కిటికీలున్నట్లు తనకూ కావాలని, ఆయనకున్న ఖరీదైన కారే తనకూ ఉండాలనే ఓ డిప్యూటీమంత్రి చేసిన అభ్యర్థన ఫలితంగా చిన్నకారులు ఉపయోగించాలన్న సూచన చేయబడింది. పౌరోద్యోగుల విషయంలో ఉన్న సీనియారిటీ మీద ప్రతిభ గుర్తింపు, మంత్రుల సంఘం సభ్యులకు కూడా వర్తిస్తుందా లేదా అన్న విషయం యింకా తెలియలేదు.

పర్యటనల్లో డిప్యూటీమంత్రులైనా సరే తమ భార్యను గానీ, లేక ఓ బంధువునిగానీ వెంబడి తీసికెళ్ళచ్చన్న నియమం ఒకటి వుంది దాన్ననుసరించి చాలామంది డిప్యూటీ మంత్రులు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ బొంబాయి నుంచి అస్సాం దాకా పర్యటనలు చేశారు. అనవసరమైన పర్యటనల్ని తగ్గించడంగానీ, భార్యో బంధువో పర్యటనల్లో వెంబడించడంగానీ నిషేధించడం విషయంలో ఏ సూచనా చేయబడలేదు. ఇక ప్రభుత్వ సిబ్బంది ఉపయోగించే కార్ల విషయంలో ఖర్చు తగ్గించడానికి సూచనలు చేస్తే దేశం ఆర్థిక వ్యవస్థలో కొంత మంచిమార్పు కన్పిస్తుంది.

ఇక పోతే విదేశాలకు పంపబడుతున్న సంఘాల ఖర్చులో రూపాయి విలువ తగ్గింపు అనంతరం వచ్చిన మార్పులను ఎలా సరిదిద్దులారో విదేశీ వ్యవహారాలమంత్రి శ్రీ సర్దార్ స్వరణ్‌సింగ్ యింతవరకూ వివరించనే లేదు. విదేశాల్లోని భారతదేశం దౌత్య సంఘాల నిమిత్తం జరిగే వ్యయం ఈ క్రింది విధంగా ఉంది:

రాయబార కార్యాలయాలు, సంఘాలు— రు.3,93,16,600లు, హైకమీషన్స్— రు. 1,18,41,100లు, వినోదపు ఖర్చులు —రు. 12,76,000లు, సబ్సిడీలు రు. 4,97,31,000.

సబ్సిడీలు మినహా మిగతా ఖర్చు రు. 5,24,33,700లు. రూపాయి విలువ తగ్గింపువల్ల ఇది 57.5శాతం పెరిగింది. విదేశాలకు పంపబడుతున్న సుహృద్భావ సంఘాల విషయంలో కూడా ఇలాంటి పరిశీలన అవసరం

న్యూఢిల్లీలో వర్క్సశాఖామాత్యులు షాజహాన్‌తో పోటీ పడుతున్నారు. ఆయన హయాంలో పథకాలను రూపొందించి అమలు జరపటం న్యూఢిల్లీలో సిమెంటు, గృహనిర్మాణ పరికరాలు లభ్యం అవటంపై ప్రభావాన్ని చూపింది భారీఎత్తున జరిగిన ఈ పథకం ఎన్నో మురికివాడలు రూపొందటానికి కూడా తోడ్పడింది దీనికి తోడు ఆ మంత్రిగారు హోటల్ నిర్మాణ కార్యక్రమాన్ని ఆరంభించారు. రెండు హాస్టల్స్‌ని హోటల్స్‌గా మార్చారు కాని అవి ఎక్కువ మందిని ఆకర్షించవు. అధునాతనమైన హంగులతో కూడిన మరొక హోటల్ నిర్మాణంలో ఉంది. దీనిపేరు హోటల్ అక్బర్. ఈ గృహనిర్మాణ కార్యక్రమాలు దేశం ఆర్థిక యిబ్బందులలో ఉన్నప్పుడు తలపెట్టాల్సినవికావు.

దేశంలోని ఆర్థిక వ్యవస్థను భద్రంగా ఉంచడానికి ఆర్థిక సంఘం తన అధికారాలను వినియోగించాల్సిన అదను వచ్చినప్పటికీ యింతవరకూ ఆర్థిక వ్యవస్థలో క్రమశిక్షణ రూపాయి విలువను అనుసరిస్తున్నట్లు ఆధారాలేవీ కన్పించడంలేదు.

* *

అసలు ప్రణాళికాసంఘమే రాష్ట్రాలలోని ఆర్థిక అవకతవకలకు కొంత కారణం. దానికి పెద్దపెద్ద ప్రణాళికలను రూపొందించాలన్న ఆతృత ఉంది కానీ అది ప్రతిసారీ నిర్ణయించే అంచనాలను రాష్ట్రాలు అందుకోడానికి తగిన వనరులు వాటికి వాస్తవంగా ఉన్నాయా లేదా అన్న ఆలోచన మాత్రంలేదు.

ప్రణాళికకి సంబంధించని ఖర్చు విషయంలో రాష్ట్రాలు కేంద్రంతో బాగా స్నేహంగా ఉంటాయి రెండూ కలిసి ప్రమాదరహితంగా ప్రణాళికకు సంబంగించని వ్యయాన్ని పెంచుతున్నాయి

ఆర్థికమంత్రి శ్రీ శచీన్ చౌధురి తమ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పథకాలను రూపొందించుకోవలసిందిగా ఈ వారంలో ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. కానీ ఆయనకు లభించిన సమాధానం—ఎన్నికల సంవత్సరంలో ప్రణాళికకు సంబంధించని ఖర్చును తగ్గించుకోడంగానీ బ్రహ్మాండంగా ఉందనిపించని పథకాలను దేశానికి చూపించడం కానీ ఆచరణయోగ్యం కాదు.

ఇక ఓవర్‌డ్రాఫ్టుల విషయం సరేసరి. రిజర్వుబ్యాంక్‌లో ఉన్న ఓవర్‌డ్రాఫ్టులను, చెల్లించడానికి 1965—66 లో ఆంధ్రప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్, మైసూర్, రాజస్తాన్‌లకు 45 కోట్ల రూపాయల మేరకు ప్రత్యేక ఋణాలు యివ్వబడ్డాయి. మూడవ ప్రణాళికలో కేంద్రం రాష్ట్రాలకు కేటాయించిన మొత్తం 210 కోట్ల రూపాయలు. అయినప్పటికీ 1966 జూన్ నెల ఆఖరుకు రిజర్వుబ్యాంక్‌లో ఏడు రాష్ట్రాల ఓవర్‌డ్రాఫ్టులు ఉన్నాయి. అవి: ఆంధ్రప్రదేశ్—రు.34.35 కోట్లు, రాజస్తాన్—

రు. 22.10 కోట్లు, మైసూర్—రు. 15.65 కోట్లు, మధ్యప్రదేశ్—రు. 12.25 కోట్లు, అస్సాం—రు. 4.80 కోట్లు, ఒరిస్సా—రు. 3.15 కోట్లు, బీహార్—రు. 1.95 కోట్లు. మొత్తం 94.25 కోట్లు రూపాయలు. ఈ ఓవర్ డ్రాఫ్టులను వదిలించడానికి కేంద్రం ధనాన్ని సమకూర్చాలి. దొడ్డి దారిన కేంద్రం సృష్టిస్తున్న ఆర్థిక కొరత యిది.

ప్రణాళికాసంఘానికి రాష్ట్రాల వనరులకు సరైన వివారణ, ఆధారాలు లేకుండా అంగీకరించరాదని సలహా యివ్వాలి. ప్రణాళికా సంఘం, కేంద్రం తమ పాత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రాల సామర్థ్యం ఎంతో తెల్సుకొని వానికి తగినట్లు వ్యవహరించాలి. తగిన వనరులను కల్పించనిదే కేంద్రం ఎలాంటి ప్రణాళికకు సంబంధించని వ్యయాన్ని అంగీకరించదని రాష్ట్రాలకు చెప్పాలి.


* * *


దేశీయాంగమంత్రి శ్రీ లాలా గుల్జారీలాల్ నందా హిందీ మాట్లాడే రాష్ట్రాల వారికి రాసిన లేఖ హిందీని బలవంతంగా దేశంలో అందరి మీదా రుద్దటానికి యింకొక మార్గాన్ని అనుసరిస్తున్నట్లు తెలియజేస్తుంది. అది యిలా ఉంది:


"1964 డిశంబర్ 13న జరిగిన, ముఖ్యమంత్రుల సమావేశంలో రాష్ట్రాలు కేంద్రానికి పంపే హిందీ ఉత్తరాలతోపాటు దాని ఇంగ్లీషు తర్జుమా కూడా ఉండాలన్న అభ్యర్థన అంగీకరించబడిందన్న విషయం మీాకు గుర్తుండే ఉంటుంది. హిందీ మాట్లాడే రాష్ట్రాల వారు ఉత్తరాలన్నీ హిందీలో ఉండాలన్న పట్టుదలను వెల్లడించడమే బహుశా ఈ అభ్యర్థనకు కారణం కావచ్చు.

"ఆ సందర్భాన్ననుసరించి ఆ నిర్ణయం తీసుకొనడం జరిగింది. కేంద్ర ప్రభుత్వోద్యోగులలో చాలామందికి హిందీ పరిజ్ఞానం తగినంత లేకపోవడమే దానికి కారణం. అందువల్ల ఆంగ్ల తర్జుమా జతపరచని హిందీ ఉత్తరాలపై నిర్ణయాలు తీసుకోడంలో జాప్యం జరుగుతుందని అప్పట్లో దానికి అంగీకరించడం జరిగింది. ప్రస్తుతం నేను మీాకు చెప్పదల్చుకున్నదేమిటంటే— మేము వివిధ మంత్రిత్వశాఖలతో హిందీ నుంచి ఇంగ్లీషు తర్జుమాకు ఏర్పాట్లు చేసుకున్నాము. కాబట్టి మనకు సంబంధించినంతవరకూ మీరు హిందీలో రాసే ఉత్తరాలకు ఇంగ్లీషు తర్జుమా పంపించాలన్న









కుమారి సి.వి. రేవంతల

కుమారి రజినిగారికి,

నమస్తే. ఇటీవల 'పత్రిక'లో ధారావాహికంగా వెలువడిన మీ "ఆదర్శాలు—ఆవేశాలు" నవల చదివాను. అది నన్ను ఎంతగా ఆకర్షించిందో మాటలలో తెలుపలేను మొత్తానికి యింత మంచి కథ నేనిది వరకు ఎప్పుడూ చదువలేదంటే నమ్మండి. మీ నవలలోని 'మాధవి' పాత్ర నన్ను మరీ, మరీ కదిపివేసింది. చదువు, సంస్కారము, సుగుణము గల స్త్రీగా మాధవి పాత్ర ఆ నవలకే నిండుదనాన్ని తెచ్చింది. చదువుకున్న స్త్రీలు అహంకారంతో కూడి వుంటారనీ, వాళ్లలో ఏమాత్రం మంచి గుణాలుండవనీ, వాదించే మూర్ఖులకు, మీ 'మాధవి' చక్కటి పాఠం నేర్పిందండీ. పోతే, రఘు పాత్ర చిత్రణలో మీకు పురుష లోకం మీదున్న కసంతా తీర్చుకున్నారేమో ననిపించింది. విద్యావంతుడైన 'రఘు' సుగుణాల రాసి మాధవిని, కేవలం అందం లేదనీ, ధనవంతురాలు కాకపోవటం చేత తన అంతస్థుకు సరితూగదనీ, నిరాకరించటం అంత సమంజసంగా లేదేమో. అలాంటి అభిప్రాయాలు ఎక్కడో చదువు సంస్కారం లేనివాళ్లకుంటాయిగానీ, నేటి సమాజంలో అలాంటి యువకులు లేరేమో. అదీకాక 'మాధవి' రఘులు బి.ఎ., యం.ఎ. కూడ ఒకే కాలేజీలో చదువుకుని స్నేహంగానే వున్నారు కదా. అలాంటిది మాధవి గుణగణాల్ని గొప్పదనాన్ని అర్థం చేసుకోలేక మూర్ఖునిలాగ ఆమెను తిరస్కరించాడంటే అంత బాగుండ లేదండీ. మొత్తానికి మీకు పురుషుల మీద అంత మంచి అభిప్రాయం లేదనుకుంటాను. పోనీలెండి. పురుష పాత్రలని మీరు నిర్దాక్షిణ్యంగా చిత్రించినా, స్త్రీ పాత్రలు మాత్రం అందరి అభిమానాన్ని చూరగొనేలా వున్నాయి నేను యింత సూటిగా అభిప్రాయాన్ని వ్రాసున్నందుకు కోపగించుకోకండేం. మరో మాట. నాకు రచయిత(త్రు)లతో పరిచయం చేసుకోవడం, ఆపరిచయాన్ని స్నేహంగా పెంపొందించుకోవడమంటే సరదా నీ నుండి తప్పక జవాబు వస్తుందని నమ్ముతున్నాను అభిమాన పాఠకులను నిరుత్సాహపరచరనుకుంటా. కవరుపైనున్న అడ్రసుకు రిప్లైయిస్తారు కదూ.

మిమ్మల్ని అభిమానించే
సుధాకర్.

ఉత్తరం చదవటం ముగించిన రజిని చిన్నగా నవ్వుకుంది తన నవల, పోటీలో ప్రథమబహుమతి పొంది ప్రచురింపబడుతున్నప్పటినుంచీ తనకు పాఠకుల నుండి వచ్చే వుత్తరాలకు అంతేలేదు అందరూ తన నవల ఎంతో బాగుందని, దానికి ప్రథమ బహుమతి నివ్వటంలో ఆశ్చర్యమేమీ లేదని ఎంతో మెచ్చుకుంటూ వ్రాశారు ఈ సుధాకర్ ఎవరోగానీ విమర్శనా దృష్టితోనే చదివినట్టున్నాడు. ఫ్రమ్ అడ్రస్ చూచింది. ఫైనల్ యం. బి. బి. యస్, ఓహో మెడిసన్ చదువుతున్నాడన్నమాట. సాధారణంగా డాక్టర్లు సాహిత్యరంగంలో ప్రవేశించరు అలాంటిది, ఇతడింత విమర్శనా దృష్టితో చదివాడంటే గొప్ప మాటే. రఘు పాత్రను అంత వెనుకేసుకొచ్చాడేం? అంటే యితడు గుణాన్నేగానీ, అందచందాలను, డబ్బును అంత ప్రధానంగా తీసుకోడనా. ఇంతవరకు ఎవ్వరూ 'రఘు'ను గురించి అలా వ్రాయలేదు. ఆ పాత్ర చిత్రణ ఎంత సహజంగా వుందో తెలియజేయాలి.

వారం తిరిగేసరికి సుధాకరుకు జవాబు వచ్చింది.

సుధాకర్‌గార్కి,

నమస్తే. మీరు అభిమానంతో వ్రాసిన వుత్తరాన్ని చదివాను అయితే అందులో నేను, మీరు సూచించిన పాత్రకు అన్యాయమేమీ అంటగట్టలేదనే అనుకుంటా. ఎంత ఆదర్శాలూ, ఆశయాలూ అంటూ వెయ్యి కంఠాలతో కోటి వేదికల మీద వుపన్యాసాలిచ్చినా తమ దాకా వచ్చేసరికి తల తడుముకోవటమే కదండీ నేటి యువకులలో చాలా మంది పైకి ఎంత ఆదర్శంగా యితరుల మెప్పు కోసం మాట్లాడినా తీరా తమ పెళ్లి ప్రసక్తి వచ్చేసరికి, అమ్మ, నాన్నల నెపంతో వేలకు వేలు కట్నంగా లాగ జూవే వారే. మరికొందరు సౌందర్యోపాసకులు చంచలమైన అందచందాలనే ఆరాధిసూ ప్రేమా గీమా అంటూ పెద్దల నెదిరించయినా సరే, ఓ అందాల బొమ్మను పెళ్లాడి తరువాత విరుద్ధ భావాలతో సంసారాన్ని నరకంగా తయారు చేసుకునే వారు మన అనుదిన జీవితంలో తారసపడూనే వుంటారు. ఇంకా కొంతమంది ఘనులు పై రెండు తెగలవారిని మించినవారు. "డబ్బు లేని అందం, అందం లేని ఆ డబ్బు, ఆనందం కావని తలచేవారు అలాంటి తెగకు చెందినవాడే 'రఘు'. చదువు, సంస్కారం వున్న వాళ్లకు అలాంటి అభిప్రాయాలు వుండవన్నారు కదూ మీరు. చదువుకు, మనిషి స్వభావానికి సంబంధం అందరి విషయంలోనూ ఒకేలా వుంటుందటండీ. అలా అవుతే ఇక మానవులంతా ఏకాభిప్రాయులుగా మారి, భూతలాన్ని నాకంగా మార్చరుటండీ! చదువు దారి చదువుదే, మనిషి దారి మనిషిదే అనే రకంగానే వుందికదండీ నేటి ప్రపంచం. అలాంటి వాడే 'రఘు' విద్యావంతుడైనా 'మాధవి'తో బాగా స్నేహంగా వున్నవాడే అయినా, తనలోని బలహీనతను జయించి అందము, డబ్బు లోపించిన ఆమెతో తన జీవితాన్ని ముడిపెట్టుకోలేక పోయాడు. ఇందులో ఆ పాత్రకు జరిగిన అన్యాయమేమీ లేదు. పురుషలోకంపై నాకు కసిపుంటుందని ఎందుకు వూహించారు? 'రఘు' లాగే యువకులందరూ వుంటారని ఎక్కడైనా వ్రాశానా? మీరు మెడిసన్ చదువుతూన్నా సాహిత్యమంటే యిష్టమే ననుకుంటాను. మీరు సహృదయంతో చేసిన విమర్శకు సంతోషం.

రజిని.

ఉత్తరం చదువుకున్న సుధాకర్ కాస్త తెల్లబోయి తమాయించుకున్నాడు. 'ఎంత మంది ఆడపిల్లలతోనో, ఎన్నెన్ని రకాలుగానో తను ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నాడుకానీ, ఏ అమ్మాయి కూడా ఏ విషయంలోనూ, ఎప్పుడూ యింత సూటిగా, ఘాటుగా సమాధాన మీయలేదు ఎంతయినా రజిని రచయిత్రి కదూ! చేతిలోని వుత్తరాన్ని మరో మారు చదువుకున్నాడు. వెరిగుడ్. తను మళ్లీ జవాబు వ్రాయడానికి అవకాశం వుంది.

రజిని గారికి

మీ జవాబు ఎనిసార్లు చదివానో చెప్పలేను. మొత్తానికి మీరు రచయిత్రి లనిపించుకున్నారండీ ఎంత నేర్పుగా సమర్థించుకోగలరు మీరు! అవున్లెండి. ఆ నేర్పే లేకపోతే అంత చక్కటి నవల వ్రాసి ప్రథమ బహుమతినెలా కొట్టగలిగేవారు! కానీ మీ వుత్తరంలో నన్ను బాధించింది ఒకే విషయమండీ! డాక్టర్లకు అనుమానం రోగులు మందులే ప్రపంచ మనుకోకండి. వాళ్లనేదో ప్రత్యేక జీవులుగా వూహించకండి ప్లీజ్. మెడిసన్ చదివితే మాత్రం యితర రంగాలలో వుత్సాహముండదుటండీ! నామట్టుకు నాకు మంచి సాహిత్యమన్నా, కళాకారులన్నా ప్రాణమంటే నమ్మండి. నేటి యువకులలో చాలమందిని గురించిన మీ అభిప్రాయానికి బాధ కల్గిందండీ. 'చాలమంది' లనేందుకంటే 'కొద్దిమంది' అంటే బాగుంటుందేమో! అందము, డబ్బు ఏమంత ముఖ్యమైనవండీ? ఎంతో అందమైన వాళ్ళు కూడ వ్యాధిగ్రస్తు లయ్యే సరికి అంత కంటే వికారులు వుండరేమో అనిపించేలా తయారయ్యే వారిని మేము సాధారణంగా చూస్తూనే వుంటాము ఇక, డబ్బు దేముందండీ ఈ దినం వుంటుంది, రేపు పోతుంది. మీరు మీ నవలలో చివరి వరకు నిలిచేది సహృదయము, గుణమేనని చక్కగా నిరూపించారు

మరోమాట. ఈ 'అండీ'లతో ఛస్తున్నానండీ. మీకు అభ్యంతరం లేకుంటే ఆ 'అండీ'లకు గుడ్‌బై చెప్పేద్దామని వుంది. మన స్నేహం కలకాలం నిలవాలని వీలయితే మిమ్మల్ని ఒక్కసారి చూడాలని కోరే

మీ స్నేహితుడు సుధాకర్.

ఉత్తరం పోస్టు చేసి వచ్చిన సుధాకర్ వూహాలోకంలో తేలిపోయాడు రజిని వుత్తరం చూచిన తనపై ఏలాంటి అభిప్రాయాన్ని ఏర్పరచుకుంటుందో? తనకు అమ్మాయిలకు వుత్తరాలు రాయడవంటే ఎంతో సరదా సరదాగా వుత్తరాలు రాసే వాళ్ళని ఏడిపించటం మరీ సరదా కాలం గడిచే కొద్దీ తనకు పాత స్నేహాలతో విసుగెత్తుతుంది ఇంతవరకు ఏ అమ్మాయితోనూ వట్టుమని రెండేళ్లు స్నేహంగా వున్నది లేదు. కానీ ఈ రజినిలో మాత్రం చాలా కాలమే స్నేహం చేయాలనిపిస్తూ వుంది. ఈ రజిని ఎవరోగాని ఆ పేరులోని మాధుర్యంతోనే తనలో క్రొత్త వూహలు రేపింది. పేరే యింత అందంగా వుంటే ఇక మనిషి ఎంత అందంగా వుంటుందో. బహుశా పల్చగా, గులాబీరంగు శరీర కాంతితో, మీనాల్లాంటి చంచలమైన కళ్లతో చలాకీగా నాజూకుగా వుంటుందేమో.'

"ఏరా బ్రదర్ తీరుబాటుగా వూహాలోకంలో విహరించేస్తున్నావ్? ఏ హీరోయిన్నయినా తోడు తీసుకున్నావా లేదా?" హాస్యంగా అడుగుతున్న భాస్కర్ పలకరింపులో వులిక్కిపడ్డాడు సుధాకర్.

చేతిలోని వుత్తరం వంకే చూస్తూ ఆలోచించ సాగింది రజిని ఏమిటీ ఈ సుధాకర్! కొద్ది కలం పరిచయంతోనే కొంత చనువు తీసుకుంటున్నట్టు వుంది. అయితే యీ కాబోయే డాక్టరుగారు డబ్బుకు

ఆశించరన్నమాట. మంచిదే. డాక్టరుకు వుండవలసిన ముఖ్యమైన సుగుణాలలో అదీ ఒకటే. 'అండీ'లతో విసిగి పోతున్నాట్ట. పాపం. అంతమాత్రానికే విసుగైతే రేపు రోగుల కష్టాలను వినే సహనం ఏలా వస్తుందో. వీలయితే తన్ని చూడగోరు తున్నాట్ట. ఓహో, యీ కోరిక మరీ చాలా బాగుంది. ఈ పత్ర పరిచయాన్ని పెంచటం అట్టే క్షేమకరంకాదు.

"ఏమిటండోయ్, రచయిత్రి గారూ, అంత దీర్ఘాలోచనలో మునిగిపోయారు? ఎవరైనా కథానాయకుణ్ణి గురించా లేక కాబోయే మనోనాయకుణ్ణి గురించా..."

రజిని చేతిలోని వుత్తరాన్ని గమనించిన రాధిక రక్కున తన ధోరణి నాపింది.

"ఎవరు వ్రాశారేమిటి ఆ వుత్తరం? అంతలా దాన్ని చేతిలో వుంచుకొనే ఆలోచిస్తున్నావు?"

రజిని సమాధాన మీయకుండా లేచి వెళ్లి ఇంతకుముందు సుధాకర్ నుండి వచ్చిన వుత్తరము, రెండూ కూడా రాధిక కిచ్చింది. త్వరత్వరగా వాటిని చదివిన రాధిక ఆశ్చర్యంగా రజిని వెపు చూచింది.

"ఇవేమిటె, సాధారణంగా నీవు పాఠకుల కెవ్వరికీ డైరెక్టుగా జవాబు లివ్వవు కదూ! ఈ సుధాకరుడు తన వుత్తరాలనే కిరణాల చల్లదనంతో నిన్ను కరిగించాడేమిటి?" హాస్యంగా నవ్వుతూ అంది రాధిక.

రజిని లకాధికారి రామయ్యకు ఏకైక గారాల బిడ్డ. తల్లి లేని లోటు తప్పితే ఇంకే లోటు లేదు ఆమెకు. బి.ఏ. దాకా చదువు కుంది. ఎవరైనా ఒక్కసారి ఆమెకేసి చూసే కనీసం రెండు మూడు నిముషాల యినా తమ కళ్లను మళ్లించుకోలేని అందం ఆమెది. సెకండరీగ్రేడు టీచరుగా ఆ వూరికి వచ్చిన రాధికతో, అనుకోని విధంగా ఆమెకు ఒకనాడు దేవాలయంలో పరిచయ మేర్పడింది. వారి స్నేహలత వయస్సు సంవత్సరమే అయినా, త్వరగా పుష్పించి ఫలించింది అందుకే వారిద్దరూ ఎంతో చనువుగా హాస్యాలాడుకుంటూ వుంటారు.

"ఛ ఛ! అలాంటిదేమీలేదు. ఎందరి వుత్తరాలో వచ్చాయి కానీ యింతవరకు ఎవ్వరూ అంతగా విమర్శించలేదు. ఆ విమర్శే నన్ను జవాబు వ్రాసేలా చేసింది. ఇక యింతటితో స్వస్తిపలుక దలచానులే." సమాధానంగా అంది రజిని.

"సరేకానీ, యీ డాక్టరు మహాశయుడు

కథతెచ్చిన వ్యధ

కాస్త ఆదర్శభావాలు కలవాడుగా కన్పిస్తున్నాడు కదూ! యీ వుత్తరాలను చూసే ."

"ఆ ఆ, కబుర్లలో అలాంటి ఆదర్శాలు యెన్నయినా దొర్లుతాయి కానీ, వాస్తవికతలోకి వచ్చేసరికే వున్న చిక్కంతాను."

హాల్లోంచి ఎందుకో రామయ్యగారు 'రజిని' అని కేకేయటంతో వాతావరణం మారింది.

'రెండునెలలు గడిచినా రజినీ నుండి జవాబేలేదు. ఏమై వుంటుంది చెప్మా' అంటూ ఈజీచైర్‌లో కూర్చుని సిగరెట్టు పొగను మేఘాల్లా వదులూ ఆలోచిస్తున్నాడు సుధాకర్. ఆదివారం కాబట్టి కాలేజీ గొడవలేదు. 'తను ఏమంత తప్పుగా వ్రాశాడని కోపం తెచ్చుకోడానికి? అలా అయివుండదు. ఏమైనా సుస్తీ చేసిందేమో! ఛ. పాడు ఆలోచన. అందంగా వుండాల్సిన తన రజినిని రోగిలా వూహించకూడదు. బహుశః రజిని చాలా అందంగానే వుండి వుంటుంది. ఎందుకంటే 'అందమైన వాళ్లే తెలివిగలవారిగా వుంటార'ని అంటాడు వెంకట్రావ్. అదీ నిజమేమో. వీలయితే రజనిని తనదాన్నిగా చేసుకోవాలి. రజని మాత్రం తనలో ఏమిలోటు చూపెట్టగలదు? రజినికి తనే మళ్లీ ఓ వుత్తరం రాసే' అనుకుందే తడువుగా లెటర్‌పాడ్



పెన్ను తీసుకున్నాడు.

డియర్ రజినీ,

ఇటీవల నీ నుండి జాబేలేదు. కొంపదీసి నా మీదేమైనా కోపం వచ్చిందా? నా అభిప్రాయాలేవైనా నీకు విరుద్ధంగా తోచాయా? ఎందుకింత మౌనం వహించావు? అడుగడుగునా ఓ సవాలు లాగ వుండి కవ్వించే నీ వుత్తరాలు చూడకపోతే బ్రతకటమే వృథానేమో అనిపిస్తూ వుంది ఇంకా ఎన్నాళ్లు జవాబు వ్రాయకుండా వుండ దలచావు? కొత్త కథలు సృష్టించటంలో బిజీగా వున్నావా ఏమిటి?. ఏలాగైనా కొద్ది సమయం నాకోసం కేటాయించు నీ ఫోటో కూడా పంపుతావుకదూ? నిన్ను కనీసం అలా అయినా చూస్తూ వుంటాను. కావాలంటే నా ఫోటో కూడా పంపగలను. వెంటనే జవాబు వ్రాయి.

నీ ప్రాణస్నేహితుడు
సుధాకర్.

వుత్తరంపూర్తి చేసి తృప్తిగా గాలి పీల్చుకున్నాడు. ఆదివారమన్నైనా అనుకోకుండా. వెంటనే పోస్ట్ చేసి వచ్చాడు.

దాదాపు యిరవై దినాలయినా రజని నుండి జవాబు రాకపోయేసరికి సుధాకర్ వూహలు తల్లక్రిందులయ్యాయి! 'రజినికి కోపం వచ్చిందేమో! కోపం వస్తే చీవాట్లు పెడూ అయినా వ్రాయదూ, హాయిగా, సరదాగా వుత్తరాలు రాసేందుకేం? ఛీ, ఏమి ఆడవాళ్లో, వీళ్లకి యీ నిమిషాన వున్న బుద్ధి మరో నిమిషానికి వుండదు. మొదటో వెంటనే జవాబిచ్చి యిప్పుడే మొచ్చిందని మానేసిందో. బహుశః తన వుత్తరం చేరలేదేమో. అంతే అయివుంటుంది. ఇంకోటి తనే రాసే మాత్రం పోయేదేముంది? రజిని రాసినవుత్తరం గర్వంగా స్నేహితులకు చూపించాడు కానీ యిప్పుడు వాళ్లు, "ఏం బ్రదర్, మీ రచయిత్రి అప్పుడే గుడ్‌బై చెప్పిందా?" అంటూ ఎగతాళి పట్టిస్తుంటే తను ఎంత సిగ్గుతో చచ్చిపోతున్నాడు. ఏలాగైనా ఆమె నుండి జవాబు తెప్పించాలి. ప్రియమైన రజనికి.

నేను వ్రాసే వుత్తరాలు నీకు సరిగా అందటంలేదా? అవునే, చేరితే జవాబు ఎందుకు వ్రాయవు? ఏమిటోగానీ నీ వుత్తరాలు రాకపోయేసరికి నిజంగా పిచ్చి పట్టినట్టే వుంది. కాలేజీకికూడ వెళ్ల బుద్ధికావటం లేదంటే నమ్ము. అస్తమానం నీ

(46 వ పేజీ చూడండి)


బహిష్టు రోజులలో నొప్పికి స్నేహితురాలి సలహా
ఈ రోజులలో నాకు ఎంతో బాధగా వుంటున్నది. నన్ను కృంగ దీస్తున్నది. ఏం చెయ్యడానికి తోచదు!
ఇదుగో, ఒక సారిడన్ తీసుకో. నేనెప్పుడూ చేసేది అంతే!
కమల ఒక సారిడన్ వేసుకొనును
తరువాత...
సారిడన్ గురించి తెలిపినందుకు నా కృతజ్ఞత. ఇప్పుడు నా కెంతో హాయిగా వుంది!





అత్తగారూ అంతరాత్మ

భానుమతీ రామకృష్ణ

ఆ రోజే పికెంగ్ యియర్ ఎమ్. బి. బి. ఎస్. చదువుతున్న మావాడు ఒక స్కెలిటన్ కొని పట్టుకొచ్చాడు యింటికి...తల డిప్పలూ, వెన్నెముకలూ, చేతి ఎముకలూ, కాలి ఎముకలూ, మిగతా చిల్లర ఎముకలూ అన్నీ వేరు వేరు అట్ట పెట్టెల్లోంచి బయటికి తీసి గుడ్డని తేలేసి ఆశ్చర్యంతో చూస్తున్న నాకూ, పనివాళ్లకూ, ఒక్కొక్క ఎముకా చూపించి, వాటి పేర్లన్నీ ఏమిటో యింగ్లీషులో చెపుతూ, వెన్నుపూసలన్నీ ఒక్కొక్కటే తీసి సీతాదుకు గుచ్చడం మొదలెట్టాడు పూలు గుచ్చినట్లు....

అప్పుడే మడిగట్టుకుని వంటింటోకి వెళ్లబోతున్న మా అత్తగారు మనవడి గొంతు విని,

"ప్రొద్దున్నే ఏం కొనుక్కొచ్చావ్‌రా.." అంటూ హాల్లోకొచ్చారు...

"దేవుడు చేసిన బొమ్మనే కొనుక్కొచ్చాను నానమ్మా...." అంటూ ఆమెను ఏడిపించడానికి, తలకాయ డిప్పలూ, ఎముకలూ చూపించాడు మా వాడు...మా అత్తగారు అదిరిపడి.. "ఓయమ్మ,— యిదేమిట్రా..", ఛీ ఛీ ఛీ..యీ ఎముకలేమిటి పీడా. అవెందుకు తెచ్చావ్... అబ్బబ్బ, వాటిని తాకుతావేమిట్రా..ముందవి బయట పారేయించి వెళ్లి స్నానం చెయ్యి" అంటూ మా అత్తగారు హడావిడి పడుతూంటే మా వాడు పడిపడి నవ్వి

"యివి బయట పారేస్తే వీలాగా నానమ్మా..యివి దొరకడంలేదు. యాభై రూపాయలిచ్చి కొనుక్కొచ్చాను" అన్నాడు.

"శ్రీరామచంద్రా... ఏం ప్రారబ్ధంరా యిదీ.. ఎక్కడో పడుండాల్సిన యీ పీడా ఎముకలన్నీ కొనుక్కురావడమేమిట్రా... అసలివి ఎందుకు తెచ్చావ్ ప్రొద్దున్నే"...

"అలా అడుగు చెప్తాను..నా చదువుకు యివి చాలా ముఖ్యంగా కావాలి, యివి చూసి నేను చాలా చదవాలి తెలిసిందా"...

"ఓరి నీ చదువు బంగారంగానూ! యిదేం చదువురా!.. దొరబిడ్డ లాగా చదివి నీ కలెక్టరో కావలసిన వాడివి యీ పాపిష్టి ఎముకలు చూసి నేర్చుకునేదేమిట్రా...ముందవన్నీ తీసి దిబ్బలో పారేస్తావా లేదా"... అంటూ ఆవేశంతో ముందుకొస్తున్న మా అత్తగార్ని చూసి మావాడు మళ్లీ పడీ పడీ నవ్వడం మొదలెట్టాడు.

"నానమ్మా, యీ పీడా ఎముకలే నీలోనూ వున్నాయి తెలుసా! యీ ఎముకలు నీవడివో పాపం. వాడు బ్రతికుండి వస్తే యిట్లా అనేదానివా.. 'రాబాబూ కూర్చో' అనేదానివి... పైన కప్పి వుండే చర్మం, కండలూ, లేకుండా చూస్తే అందర్లో వుండేదీ అస్తిపంజరమే నానమ్మా..ఆడా మగా ఎముకల్లో కాస్త తేడాలుంటాయి అంతే... యిదుగో నానమ్మా యితని ముఖం చూశావా.. నిన్ను చూసి ఎలా నవ్వుతున్నాడో చూడు"..అంటూ తలకాయ డిప్పలు పట్టుకుని మా అత్తగారి దగ్గిరికి తీసుకెళ్లాడు..

"ఓయమ్మ.'ఓనాయనా!—అవి చూస్తేనే భయంగా వుందిరోయ్.. దూరంగా తీసుకెళ్లరా, నీ పుణ్యమాయిరి....నేనిప్పుడే మడిగట్టుకున్నాను..."అంటూ మాఅత్తగారు భోజనాల గదిలోకి పరుగెత్తారు.

"ఎందుకు నానమ్మా అంత భయం.. నీను పట్టుకోలా..చూడు".

"అందుకేరా తండ్రీ నాకీ కంపరం..ఎక్కడో పడుండాల్సిన పాపిష్టి పుర్రెలన్నీ నువ్వు చేత్తో పట్టుకుంటే ఎట్లా చూడమన్నావురా...యీ అస్తిపంజరాలు చదువు చదవకపోతే ఏమైందిరా...యివన్నీ ముట్టుకుంటే తిండి ఎట్లారా తినేది నువ్వు."

మా వాడు తేలిగ్గా నవ్వేసి


"అలవాటైపోతుంది నానమ్మా... నీలాగా నేను మడిగట్టుక్కూర్చుంటే నా చదువెట్లా సాగుతుందనుకున్నావ్... రేపట్నుంచి రోజూ ప్రొద్దుటే వెళ్లి 'డిసెక్షన్' చెయ్యాలి నేను..."

"అదేం సెక్షన్‌రా.. యీ ఎముకల చదువు కాక యింకోకటుందా ఏమిటి"..

మావాడు వాళ్ల నానమ్మ మాటలకు నవ్వలేక పొట్ట పట్టుకుని,

"సెక్షన్ కాదు నానమ్మా..' డిసెక్షన్ అంటే శవాన్ని కోసి శరీరంలో వుండే





విషయాలూ, విశేషాలూ తెలుసుకుని చదవాలి'' అని మా వాడు చెప్తూంటే మా అత్తగారు "ఏమిటీ" అంటూ ఒక్కక్షణం, కొయ్యబారి నిలబడిపోయారు..

"ఎంత ఘోరం...ఎంత ఘోరం శవాన్ని కొయ్యడమా..అది చదువా."

"అవున్నాన్నమ్మా. మరి డాక్టర్లు కావాలంటే వూరికే అనుకున్నావా."

"నే ననుకోడం ఏమిట్రా.. లక్షణంగా పుస్తకాలు చదివి డాక్టర్లు కాలేర్రా.. అయినవాళ్ళంతా యిట్లాగే అయినారా... యీ కాలం చదువు లిట్లా అయినయిగానీ".

"అయ్యో నానమ్మా .. అందరూ యిట్లా చదివే డాక్టర్లయినారు'' మావాడు మళ్ళీ నవ్వడం మొదలెట్టాడు.

"ఏంగాదు.. నాకు తెలిసి ఎంతమంది డాక్టర్లను నేను చూళ్ళేదు..పుస్తకాలల్లో తెలీకపోతే ఏంమందు ఎప్పుడివ్వాలో, ఎట్లా యివ్వాలో పెద్దడాక్టర్ల దగ్గిరికి వెళ్ళి అడిగి తెలుసుకో..."

"అట్లా డాక్టర్లను అడిగి ఏంమందు యివ్వాలో తెలుసుకుని యిస్తే కాంపౌండర్ని అవుతాను నానమ్మా.. డాక్టర్నెట్లా అవుతాను..."మా వాడు నవ్వలేక అలిసిపోయాడు.

"కాకపోతే ఏమీ అంట. నేను మొదట్నే చెప్పాను. బిడ్డను లక్షణంగా కలెక్టరుకు చదివించమని...మీ అబ్బ విన్లేదు. పొద్దున్నే వెళ్ళి ఏ దిక్కుమాలిన పీడాకారాన్నో కోస్తూ, ఆ పాపిష్టి ఎముకలు ముందేసుకుని యీ చదువు చదవకపోతే ఎవడడిగాడూంట ? వాడికి లేకపోతే నీకైనా జ్ఞానం వుండక్కర్లా. బిడ్డని యిట్లాంటి చదువా చదివించేది"..అంటూ మా అత్తగారు నా వైపు తిరిగారు.

పాతోస్మి. ఏంచెప్పేది నా అవస్థ... ఆమె లాగే నేనూ మావాడు చెప్పిందంతా విని మతిపోయి నిలబడ్డాను. 'బిడ్డను యిలాంటి చదువు చదివిస్తున్నామే'.. అనే బాధ ఓవైపూ, రేపు వాడు పెద్ద డాక్టర్ అవుతాడనే సంతోషం యింకోవైపూ పెనవేసుకుని ఏం మాట్లాడాలో తెలీని అయోమయ స్థితిలోవున్న నన్ను చూసి మావాడు,

"ఏమ్మా. నీకూ భయంగా వుందా'' అని అడిగాడు. మా అత్తగారే అందుకున్నారు.

"భయం ఏమిట్రా, కంపరం పుట్టుకొస్తుంటేనూ...ముందా ఎముకలన్నీ తీసి దిబ్బలో పారేస్తావా లేదా?

"నానమ్మా. నువ్వు నిజాన్ని చూసి భయపడుతున్నావ్..మనలో వుండేవీ యిట్లాంటి ఎముకలే''...

"వూరుకోరా పిచ్చికుంకా. మాటిమాటికీ ఆ పీడా ఎముకలకీ, మన ఎముకలకీ పోలుస్తావ్''.

"సారీ నానమ్మా..అన్నట్లు నీలో వుండే ఎముకలు మడి ఎముకలు గదూ...కానీ వాటి ఆకారం గూడా యీ ఎముకల్లాగే''..

"ఛాల్లే వూరుకో.. మళ్ళీ అదేమాట.. ముందవన్నీ తీసి బయట పారేస్తావా లేదా.. ఛీ ఛీ ఛీ..యిదొక చదువా..నేనింకా అన్నీ చదువుల్లాగే ఆడుతూ పాడుతూ పుస్తకాలు చదివి డాక్టర్లవుతా రనుకున్నాను గానీ, యిట్లా ఎముకలు పట్టుకుని వూరేగుతారని తెలిస్తే ఆరోజే ఒద్దనేదాన్ని..యింతకైనా యీ డాక్టర్ చదువు మానేసి కలెక్టర్‌కు చదువు..నాకేం బాగాలేదీ చదువు.."

"సరేలే నానమ్మా. వాన్ని వచ్చింతర్వాత నేనేం చదవాలో చెప్పు'' అంటూ మావాడు అవన్నీ తీసుకుని మేడ మీది కెళ్ళబోయాడు.

"అవెక్కడికిరా..ముందా పీడావన్నీ తీసుకెళ్ళి పెరట్లో పారెయ్. పనివాళ్ళకు చెప్పి ఎక్కడన్నా తీసుకెళ్ళి పడేసిరమ్మంటాను'' అంటూ మా అత్తగారు అడ్డు తగిలారు... మావాడు ఒక్కక్షణం ఆలోచించి.

"సరే నానమ్మా. పెరటి వేపు పడేస్తాను. పనివాళ్ళక్కర్లేదు.. నేను డబ్బిచ్చినవాడే వచ్చి తీసుకెళ్తాడు చెప్తే..వాడికి కావాలి యివి''...అంటూ అవన్నీ తీసుకుని పెరటి వేపు వెళ్ళి వెనక మెట్ల మీది నుంచి మేడ మీది కెళ్ళాడు..

మొదటి సంవత్సరం మావాడు ఏం చదువుతున్నదీ మా అత్తగారికి తెలిసు వీ



అత్తగారూ - అంతరార్థా

రాదు. అసలు డాక్టర్ చదువంటే ఏమిటో గూడా ఆమెకు తెలీదు. కాని మనవడు డాక్టర్ కాబోతున్నాడంటే తనకు మంచి లిస్తాడు, తనింకే డాక్టర్ దగ్గిరకీ వెళ్ల క్కర్లేదు...అంటూ మురిసిపోయేది. అసలు తన పుట్టింటివేపూ, అత్తింటివేపూ కూడా డాక్టర్లయిన వాళ్లు ఎవరూ లేరు. అంతా ప్యూలు మేష్టర్లూ, ఇన్స్పెక్టర్లూ తప్ప. తన మనవడు కలెక్టరు కావాలని ఆమెకు చాలా కోరికగా వుండేది. ఆమె కలెక్టరు తర్వాత రెండవస్థానం డాక్టర్‌కే యిచ్చేది. "అయితే కలెక్టరు, లేకపోతే ఉద్ధారరంత పెద్దడాక్టరు కావాలి నా మనవడు" అంటూండేది మా అత్తగారు.

ఉద్ధారర ఆమె తల్లిగారి వూళ్లో, వుండే అమెరికన్ హాస్పిటల్ డాక్టర్..ఆమె పదేండ్ల పిల్లగా వున్నప్పుడు ఉద్ధారరను "జిడ్డుదొర" అని ఎగతాళి చేసేదట..ఆమె తల్లిదండ్రులు ఉద్ధారరను అట్లా అన గూడదనీ, దేవుడి తర్వాత ఉద్ధారరే దేవుడనీ చెప్పేవారట. ఎంతటి జబ్బునైనా, యిట్టే నయం చేసేవాడట. ఉద్ధారర పేరు ఆ వూరు చుట్టుప్రక్కలే కాకుండా, ఎక్కడెక్కడికో పాకిపోయిందట. కొన్ని వందల మైళ్ల దూరాన్నుంచి వచ్చేవారట ఎంతకీ నయంగాక మొండికి పడ్డ జబ్బుల వాళ్లంతా, ఉద్ధారరను వెతుక్కుంటూ.. మా అత్తగారి పెళ్లయ్యేప్పటికే ముసలి వాడైన ఉద్ధారర ఇంగ్లాండు వెళ్లి పోయాట్ట. మా అత్తగారి అభిమానం చూరగొన్న ఏకైక డాక్టర్ ఉద్ధారర.. ఆమె నుండు యింకెవర్నీ 'పెద్దడాక్టర్' అనేవాళ్లంకాదు. అంటే ఉద్ధారర పేరు తీసుకొచ్చేవారు.

"అంతటి డాక్టర్ మీ మనవడు కావాలనేగా మీరు కోరుకున్నారు. ఉద్ధారర గూడా యిలాంటి చదువు చదివేగా అంత పెద్ద డాక్టరయినాడు" అన్నాను, మా అత్తగారికి కాస్త నచ్చచెప్పి చూదాం అని....

"ఆ కాలంలో యిట్లాంటి చదువు వుండేదే కాదు... ఉద్ధారర యిట్లా అంతా చేసేవాడు కాదుగాని, రణాలూ, కడుపులో పిల్లలూ, ఆపరేషన్ చేసి తీసేసేవాడు.. చచ్చేవాళ్లను బ్రతికించేవాడు. యిట్లా చచ్చినవాళ్లను కోస్తూ కూర్చుండేవాడు కాదు" అన్నారు మా అత్తగారు..యింకేం చెప్పేది ఆమెతో. ఆపూట జరిగిన గాథంతా కొడుకు ద్వారా తెలుసుకున్న మావారు భోజనానికి యింటికి రాకుండా ఆఫీసుకే పంపించమని ఫోన్ చేశారు. ఆమె ఆవేశం తగ్గిందాకా కంటబడి లాభంలేదని...

దేవుడు రక్షించాడా అన్నట్లు మా బావగారొచ్చారు మా బంధువులింటి పెండ్లికి. కుశల ప్రశ్నల్లో మా అత్తగారు కాసేపు మనవడి చదువు విషయం మర్చిపోయారు. మావాడు వాళ్ల నానమ్మ కంటబడకుండా దొంగిలా కాలేజీకి వెళ్ళొచ్చాడు మా బావగారు రాగానే కనిపించక తప్పలేదు. "మా వంశానికంతా మొక్కొక్కడివేనోయ్ డాక్టరువి! మిగతా అందరూ బడిపంతుళ్ళే.. బాగా చదువుతున్నావా"..అంటూ మా బావగారు మా వాడిని పక్కన కూర్చోబెట్టుకుని మాట్లాడుతూంటే మా అత్తగారు అందుకున్నారు పంటిబిగువున్నట్లు నవ్వుతూ...

"ఆ. చదువుతున్నాడు... వాడు చదివే చదువేంటో తెలిస్తే నువ్వీపూట అన్నం తినవు. నిదపోవు...ఒరేయ్ నరం.. పుస్తకాలు చదివి డాక్టర్లయింది ఏ కాలంలోనూ నా కాలం లోనూరా..యీ కాలం చదువులే మారి పోయినయ్..నువ్వైనా చెప్పరా వాడికీ డాక్టర్ చదువు మాన్పించి, కలెక్టరుకు చదివించమని" అని మా అత్తగారు చెప్తూంటే మా బావగారు ఆమె ఏంచెప్తోందో అర్థంగాక అయోమయంగా నావైపు చూశారు. మా వాడు నవ్వుకుంటూ స్నానం చేసివస్తా నని పైకి వెళ్లాడు..నేను మా బావగారికి జరిగిన సంగతంతా చెప్పాను. మా అత్తగారు మధ్య మధ్య అడ్డుతగులుతూ, డాక్టర్ చదువు యీ కాలంలో ఎంత ఘోరంగా పరిణమించిందో వరి వస్తూ వుంటే..

అంతా విన్న మా బావగారు నవ్వి, "అదా సంగతి... యింతకీ నువ్వనేదేమిటి కక్కా.. ఆ కోతపనులు చేయకుండా, ఎముకలు ముట్టుకోకుండా చదవాలంటావు..అంతేనా."

"అంతేరా.. లక్షణంగా పుస్తకాలు చదువుకుని డాక్టరయితే నాకేం బాధరా"..అన్నారు. మా అత్తగారు.. నిట్టూర్పు విడిస్తూ....


"అసలు మన్వీందులో బాధపడాల్సిందేముంది కక్కా... శరీరతత్వం తెలుసుకోకుండా డాక్టర్లెట్లా అవుతారు.. మందులెట్లా యిస్తారు....."

"ఒరేయ్, నువ్వు అట్లాగే మాట్లాడతావేమిట్రా తెలీకడుగుతా. కటిక కసాయి వాళ్లు చేయాల్సిన పన్లన్నీ పసిబిడ్డ చేస్తూంటే ఎట్లా మనసొప్పుతుందిరా, ఆ చదువు చదివించడానికీ శరీరతత్వాలు బాగా తెలిసిన పెద్దడాక్టర్ల దగ్గిరికెళ్లి అడిగి తెలుసుకుంటే సరి".. అని ఆమె చెప్తూంటే మా బావగారు పొట్ట చెక్కలయ్యేట్లు నవ్వి, "అలాగే కక్కా, నువ్వు చెప్పినట్లే చేద్దాం.. అబ్బాయితో మాట్లాడతాలే" అంటూ లేచి నిలబడ్డారు.

"అప్పుడే ఎక్కడికిరా.. వాళ్లింట్లో పెళ్లి రేపుగదూ.."అని అడిగారు మా అత్తగారు.

"పెళ్లింటికి కాదు కక్కా... హరికథ వినడానికి.. మా వూరివాడే చంద్రమౌళి శాస్త్రుల్లు. బాగా చెప్తాడులే..బాగా చదువుకున్న వాడూ, వేదాంతం అంటే ఏమిటో క్షుణ్ణంగా తెలిసినవాడూనూ.. అన్నట్లు వస్తావా కక్కా... తీసుకెళ్తాను. నువ్వు ముఖ్యంగా వినాల్సిన విషయాలు చాలా





చెప్తాడు" అన్నారు మా బావగారు ఉత్సాహంగా.

"అంత కంటేనట్రా. యీ కొబ్బరికుదువుకు యింత వండిపడేయుడం తప్ప అట్లాంటి వేదాంత విషయాలు చెవున పడేసుకునే అవకాశం ఏదీ .నేనుగా ఎటూ వెళ్ళేది లేదు. నువ్వు తీసుకెళ్తానంటే రానంటానా.. తప్పకుండా వస్తా".. అంటూ నన్ను కూడా రమ్మని బలవంతం చేశారు మా అత్తగారు. మా బావగారు గూడా బ్రతిమాలడం వల్ల నేను కూడా బయల్దేరక తప్పలేదు...

హరికథ ఆరంభం అయింది. ముందు వెళ్ళగానే మా బావగారు లోపలికెళ్ళి హరికథ చెప్పే శాస్త్రులతో కాసేపు మాట్లాడి వచ్చారు.. శాస్త్రుల్లుగారు హరికథ ప్రారంభిస్తూనే "శీర్యతేతి శరీరం" అంటే శరీరం నశించే స్వభావం గలది.. వెంటనే మొదలెట్టారు.. వెంటనే మా బావగారు నావైపు చూసి "విన్నావా అమ్మా.. మనకక్కర్లేని విషయమే ఆరంభించాడు" అన్నారు. భావగర్భితంగా నవ్వుతూ.. మా అత్తగారు మా మాటవినే ధ్యాసలో లేరు. శాస్త్రుల్లుగారు ఏంచెప్తారో వినే ఉత్సాహంతో యింకాస్త ముందుకు జరిగి కూర్చున్నారు.

"శరీరం నశించేదైనా ఆత్మ నశించదు. ఆత్మకు చావులేదు. అది కేవలం పరమాత్మ స్వరూపం. ప్రపంచంలో వుండే మానవులందరిలోనూ ప్రకాశించేది ఆ పరమాత్మ స్వరూపం యొక్క ప్రతిబింబమే.. ఉదాహరణకు సూర్యుడు వున్నాడు. ఎదురుగా అద్దం పెడితే ఆ అద్దంలోనూ సూర్యుడు కనిపిస్తాడు. కాని అది సూర్యుని ప్రతిబింబమే. యిద్దరు సూర్యుళ్ళు కారు. అలాగే ఆ అద్దం పగిలి సహస్ర తునకలయిందనుకోండి. ఆ వెయ్యి అద్దం ముక్కల్లోనూ వెయ్యి సూర్యులు కనిపిస్తారు. అవన్నీ ప్రతిబింబాలే. సూర్యుడొక్కడే. అలాగే ఒకే పరమాత్మ స్వరూపం ప్రతి మానవుడిలోనూ ప్రతిబింబిస్తుంది... అదే ఆత్మ. సాక్షాత్ పరమాత్మ ప్రతిబింబమైన ఆత్మ నివసించే దేవాలయమే మన దేహం. అందుకే దేహం దేవాలయః ప్రోక్తః.." అన్నారు.

"ఆహా. ఏం బాగా చెప్తున్నాడ్రా దరం, అన్నీ అమృతవాక్కులే" అంటూ మా అత్తగారు ఆనందపడిపోయారు.

"ఏ విధంగా అయితే అందరిలోనూవుండే ఆత్మ ఒకే స్వరూపమో, అలాగే మన శరీరాలు కూడా పైకి రూపభేదాలు కనిపించినా, మన లోపలున్న అస్థిపంజరాలన్నీ ఒకే విధంగా వుంటాయి. అస్థిపంజరం అంటే దేవుడు లేని శిథిల దేవాలయం అన్నమాట... దేవుడు లోపల వున్నా, లేకున్నా చూస్తూ చూస్తూ శిథిల దేవాలయమే గదా, అని కాల్తో తంతామా.."

"అయ్యొయ్యో. అపచారం అపచారం.." మా అత్తగారు రెండుచెంపలూ వాయించుకున్నారు

"ఆ విధంగానే జీవుడులేని అస్థిపంజరాన్ని కూడా మనం అసహ్యించుకోరాదు ఆ విధంగా అసహ్యించుకున్న వారికి రౌరవాది నరకం అని వ్రాసుంది శాస్త్రంలో. ఎందుకంటే మన అందరిలోనూ వుండేది ఒకే రకమైన అస్థిపంజరం కాబట్టి దాన్ని చూసి అసహ్యించుకోడం అంటే మనల్ని మనం అసహ్యించుకున్నట్లే. అసలు అది తెలుసుకోడమే జ్ఞాని యొక్క లక్షణం. పరమయోగి అయిన వేమన స్మశానంలో అస్థిపంజరాలు చూసి ఎప్పటికైనా నువ్వు అంతా యింతే గదా అంటూ పరమయోగి అయినాడు. గొప్ప గొప్ప వేదాంతులంతా మానవసేవ చేసి అదే మాధవసేవ అనుకుని తరించారు. దాన్ని మించిన పుణ్యం మరొకటి లేదని కూడా చెప్పారు పెద్దలు...ఉదాహరణకు డాక్టర్లున్నారు.. వాళ్ళు నిజంగా ప్రత్యక్ష దేవుళ్ళనే చెప్పాలి. ఒకవిధంగా ఆలోచిస్తే అసలు వాళ్ళే నిజమైన యోగులూ, త్యాగులూనూ.. ఎంత పెద్ద జబ్బయినా, ఎంతటి భయంకరమైన చీము, రక్తాలతో కూడిన రణమైనా అసహ్యించుకోకుండా సేవ చేసి నయం చేసి, బాధపోగొట్టి బ్రతికిస్తారు . డాక్టర్లే అసహ్యించుకుంటే యిక రోగుల గతేమిటి. అసలు డాక్టర్లు కాదలచుకున్న వాళ్ళు ముందు భయమూ, అసహ్యమూ ముడుపు కట్టి మూలబడెయ్యాలి మృతదేహాలనూ, అస్థి




అత్తగారా-అంతరాత్మా

పంజరాలనూ చూసి మానవ శరీర నిర్మాణం తెలుసుకుని, దాని లోటుపాటులు అవగాహన చేసుకుని కష్టపడి చదువుతారు. భగవంతుడు పుణ్యాత్ములని చేరదీసీ, పాపాత్ములని అసహ్యించుకుంటే మనుష్యుల గతేమిటి... అలాగే డాక్టర్లు కూడా.. డబ్బు సంపాదనతో బాటు డాక్టర్లకు పరమార్థం కూడా వున్నది. మంచి డాక్టరు గొప్ప డాక్టరు అనిపించుకోవాలంటే పూర్వజన్మ సుకృతం గూడా వుండాలి. ఎందుకంటే బీదలకు వైద్య సహాయం చేస్తూ, స్వార్థమూ, సోమరితనమూ లేకుండా, ఎటువంటి సందర్భాల్లోనైనా సరే 'పిలిచినప్పుడు' అన్నట్లు అర్ధరాత్రి అయినా వెళ్లి రోగులకు సేవ చేసి, బాధ నివారణ చేసే డాక్టరే ధన్యుడు. అటువంటి త్యాగబుద్ధి, చిత్తశుద్ధి గల డాక్టర్లకు భగవంతుని అనుగ్రహం పరిపూర్ణంగా వుంటుంది... అందుకే ఒక్కొక్క డాక్టరు హస్తం అమృతహస్తం అంటుంటారు .''

యింటి కొస్తూనే మా అత్తగారు హడావిడిగా మేడ మీది కెళ్లారు. మాకు గాభరా కలిగింది. నేనూ మా బావగారూ ఆమె వెనకాలే వెళ్లాం. అప్పుడే మావాడు తను తెచ్చిన అస్థిపంజరాన్ని ముందేసుకుని పుస్తకంలో వున్న పుర్రెనూ అసలు పుర్రెనూ జాగ్రత్తగా పరీక్షిస్తున్నాడు.. మా అత్తగారు వెళ్తూనే ముందు అస్థిపంజరానికి భక్తిగా నమస్కారం చేసి, మూడుసార్లు చెంపలు వాయించుకున్నారు. ఆ తర్వాత మనవడి బుగ్గలు పుణికి ముద్దు పెట్టుకుని, వాడి వీపు నిమురుస్తూ, ''నా తండ్రి, నా దేవుడు.. నువు చదివేదే గొప్ప చదువురా. తిక్కముండని.. తెలీక ఏమిటో అనుకున్నాను .నా నాయనా దీర్ఘాయుష్మంతుడివై, నూరు కాలాల పాటు బీదా, బిక్కీకి సహాయం చేస్తూ గొప్ప డాక్టరు వనిపించుకోవాలి...'' అంటూ మా అత్తగారు ఆనందపడిపోతుంటే ఆమెలో కలిగిన మార్పుకు నిర్ఘాంతపడిపోయి, ఏం జరిగిందో తెలీక మా వాడు అయోమయావస్థలో మావైపు చూశాడు.. వాణ్ణి చూసి నవ్వుతూ, ''తర్వాత చెప్తానోయ్'' అన్నారు సౌండ్ లేని లిప్‌మూమెంట్‌తో మా బావగారు.... ●

వైజ్ఞానిక గాథావళి-10.
పుష్కరీ



నేలబొగ్గు ప్రయోజనం

వి. మర్డాక్

నేలబొగ్గును ఇంధనముగా ఉపయోగించడమే జరుగుతూండేది నూటయాభయి సంవత్సరాల వరకూ. అది కాలినప్పుడు బయల్దేరే పొగలూ, అది ఉపయోగించిన పొయ్యి లోపలి గోడలకు అంటి కారే తారూ, దాని జిడ్డూ గుర్తించాడు కాబోలు విలియమ్ మర్డాక్ అనే స్కాట్లండువాసి, నేలబొగ్గును తగినంత గాలి సప్లై చెయ్యకుండా వెచ్చబెట్టి (నేల) బొగ్గువాయువును తీశాడు. కిరోసీను గాసులాగ ఈ వాయువు మండుతుంది, దీప్తివంతంగా మండుతుంది. ఇప్పటికీ ఇంగ్లండులో చాలచోట్ల ఈ వాయువునే మండించి వీధులకు వెలుతురూ ఇళ్లలో చలికాలంలో వెచ్చదనమూ సాధిస్తున్నారు.

నేలబొగ్గుని ఊపిరి సలపని రిటార్టులలో వెచ్చబెట్టితే అది విరిగి బొగ్గువాయువు దానిలోంచి లేచిపోయి, కోకు అనే నల్లని ఇసుకరాతివంటి బొగ్గు రిటార్టులో మిగులుతుంది. దీనికి జిడ్డుండదూ, ఇది బరువుగానే వుంటుంది. కాఫీ హోటళ్లలో పాలు వెచ్చబెట్టే కుంపట్లలో వాడతారు. పొగరాదూ, మంచి వేడి. ఇనుము కరగబెట్టడానికి ఇది ముఖ్యంగా పనికి వస్తుంది.

నేలబొగ్గుని వెచ్చబెట్టినప్పుడు, ఉదజని కర్బనమూ కలిసి ఏర్పడ్డవి తేలిక హైడ్రోకార్బనులూ, బరువు హైడ్రోకార్బనులూ విడిపోతాయి దానిలోంచి. తేలికదే బొగ్గువాయువు; బరువుది తారు. ఇది రిటార్టు గొట్టాలకు చిగురులాగ పట్టుకుంటుంది. దీన్ని ఎక్కడ పారవేస్తే అక్కడ కంపూ దుర్గంధమూను. దీనితో బాటు, పలచగా నీరులాగవుండే అమ్మోనియా ద్రావణమూ వచ్చేది. ఈ రెండూ ద్రవాలు కనక బొగ్గు వాయువుని గొట్టాల ద్వారా తీసేయడానికి చిక్కులేదుగాని వీటిని పారవేయడమే చిక్కు.

ఈ చిక్కును ఎదుర్కోవడము కోసమే కాకపోయినా, పారవేసే ఆ ద్రవాలలోంచి పనికివచ్చే పదార్థాలు ఏవైనా వస్తాయేమో అని రసాయనికులు అమ్మోనియా ద్రావణాన్ని తారునీ రసాయనిక పద్ధతులతో విశ్లేషించి చూశారు. అమ్మోనియా ద్రావణంలో అమ్మోనియము సల్ఫైడూ, అమ్మోనియమ్ క్లోరైడూ, సల్ఫోసైనైడూ వంటి లవణాలున్నాయి. మొదట వచ్చిన మాతృద్రావణము మంచి బట్టీపట్టి— ఆసవము తీసినట్లు— మరింత శుద్ధ ద్రావణాన్ని తయారు చేసుకుని, సున్నముతో కలిపి, నీటి ఆవిరిని ఆ ద్రావణంలోకి పంపి కళపెళా ఉడికించి ఆ తరవాత జాగ్రత్తగా ఇగురబెట్టి చాలా అమ్మోనియా లవణాలు తీశారు.

అమ్మోనియమ్ సల్ఫేటు ఎరువు. దీనికి ఉప్పు కలిపి అమ్మోనియమ్ క్లోరైడు— నవాసారము— తీశారు. నవాసారానికి చాలా ఉన్నాయి ఉపయోగాలు. రంగుల తయారీ, రంగుల అద్దకమూ, కళాయి పూతా, వైద్యమూ లలో ఉపయోగించడము మనకి తెలుసును. సున్నము కలపడముతో అమ్మోనియము హైడ్రాక్సైడు అనే "అమ్మోనియా" (రూఢి పేరుగల రసాయనిక ద్రవ్యము) వచ్చింది. దీనికి అనేక ప్రయోజనాలు—మందులలో అద్దకాలలో,— ఉన్నాయి. అమ్మోనియమ్ సల్ఫేటు ద్రావణానికి కర్బనమూ సున్నమూ (సున్నము చవకగా దొరికే కాల్షియమ్ హైడ్రాక్సైడు) కలిపి ఉడికించి అమ్మోనియమ్ కార్బనేటు తయారు చేస్తారు. ఇదీ మందులలో, రంగులలో వాడతారు. నేలబొగ్గంటే చిరకాలపు క్షర పదార్థము భూగర్భపు వేడీ ఒత్తిడీ ప్రభావానికి అట్టకట్టుకు పోయి— కాదు రాయి కట్టుకుపోయిన పదార్థము. అమ్మోనియా ద్రావణంలో ఇంకా ఇంకా అమ్మోనియా లవణాలు — బ్రోమైడూ, ఫ్లోరైడూ, నైట్రేటూ, ఇతరాలూ— ఉన్నాయీ, తీశారు. ఇవన్నీ నేలలో దొరికే రాతిబొగ్గునుంచి. దాన్ని తవ్వి తీస్తే వచ్చినది వీటన్నిటికీ ముడిపదార్థమన్నమాట.

అమ్మోనియా ద్రావణము ఎన్నో అమ్మోనియా లవణములు ద్రవములో కరగిన ద్రావణము. ఇది పల్చనిదని చెప్పేను. దీనినుంచే ఎన్నో అమ్మోనియా లవణాలు వచ్చాయంటే ఇక చిక్కని అట్ట—తారు—లోంచి వచ్చే పదార్థాలమాట వేరే చెప్పేదేమిటి? బొగ్గుతారుని గాలి అందకుండా వెచ్చబెట్టితే వచ్చే ఆవిరులు ఫినోలూ బెంజీనూ, టోల్వీనూ, క్సైలీనూ, నాఫ్థలీనూ వంటి అంగారక (Organic) ద్రవాలుగా ఏర్పడతాయి. ఫినోలుతో ఇతర పదార్థాలు చేర్చి బేకలైటు చేస్తారు. అది క్రిమి సంహారికూడాను, ఒకప్పుడు లిస్టరు అనే శస్త్రవైద్యుడు కార్బాలిక్కు ఆమ్లము రూపంలో ఫినోలును శస్త్రమునకు ముందు రోగి శరీరాన్ని శుద్ధము చెయ్యడానికి వాడేడు. ఫినోలుతో కార్బన్ డై ఆక్సైడు సంయోగించి సాలిసిలిక్ ఆమ్లమూ దాన్ని ఆసిటిక్ ఆమ్లముతో చేర్చితే 'ఏస్పిరిన్' ఏర్పడతాయి. అత్తరులు ఎన్నో తీస్తారు ఫినోలులోంచి. టోల్వీను నుంచి సెక్కారిన్నూ, 'బాదం' నూనె తయారు చేస్తారు. మధుమేహము గల రోగులు పంచదారకు బదులు సెక్కారిన్

వాడతారు. ఫిరంగి గుళ్లలో టొల్వీను —ట్రైనైట్రోటొల్వీను— వాడతారు.

విలియమ్ పెర్కిన్ అన్న ఆంగ్లేయుడు క్వినీనును తయారు చెయ్యాలని సంకల్పించి 1856 లో బెంజీను మంచిచేసిన అనిలీనూ గంధక ద్రావకమూ పొటాష్

వైజ్ఞానిక గాథాశతి

డైక్రొమేటూ కలిపేడు. క్వినీను రాలేదు. పాత్రలు కడిగేస్తూంటే నీలిరంగు తోచింది. చూసి ఇది ఉపయోగమే అనుకుని రంగు తయారు చేశాన్నాడు. అది మొదలు ఎన్నో రంగులు తయారయ్యాయి

ఇక చూడు వేలు!

అన్ని రసాయనాలూ తీసేసిన బొగ్గు తారులో చివరికి కీలు మిగులుతుంది. రోడ్లకు తారు పూయటానికి పనికి వస్తుంది. ఇవన్నీ వేలబొగ్గునించి తీశేవి! ●



వెళ్ళొస్తానండి

ఓ. కామేశ్వరి

"విజయా,..... విజ్జీ!" పోర్టికోలో జీపుదిగి బూట్లు టక టక లాడించు' కుంటూ హడావిడిగా లోపలికి వచ్చాడ్యు మేజర్ శ్రీధర్.

బెడ్‌రూములో బేబికి డ్రస్సుచేస్తున్న విజయ 'ఏమిటన్నట్టు' చూసింది.

"నీకో న్యూస్ యివాళ!" బేబి బుగ్గ మీద పాట్‌చేస్తూ అన్నాడు శ్రీధర్.

"ఏమిటాన్యూస్!.... ఎవరైన డిన్నరుకి పిల్చారా? మీరెవరినైనా పార్టీకి ఆహ్వానించారా? లేక మీ హోల్డమాన్ మారాడా?' వేళాకోళంగా అడిగింది విజయ.

శ్రీధర్ దృష్టిలో ప్రతీదీ వో పెద్ద వార్తే! తోటి ఆఫీసరుకి బదిలీఅపుతే అదో న్యూస్. ఎవరైనా పార్టీకి ఆహ్వానిస్తే అదోవార్త, పైఅధికారి మారితే వార్త. యిలాంటి వార్తలన్ని వినడం అలవాటయిన విజయ మామూలు ధోరణిలో వేళాకోళం చేసింది.

శ్రీధర్ కూడ నవ్వేస్తూ "నీకంతా వేళా కోళంగావుంది గాని యీ మారు అలాంటి దేంకాదు. ..... చెప్పుకో చూద్దాం." మంచం మీద కూర్చుని బూటు లేసులు విప్పసాగాడు.

"ఏమిటబ్బా అంత గొప్ప న్యూస్!" ఆశ్చర్యం అభినయించింది విజయ.

"ఏ వూహించలేవులే!" భార్యవంక నవ్వుతూ చూశాడు.

యీసారి విజయ కళ్ళలో కుతూ హలం కనిపించింది. "ఏమిటేది? చెప్పండి త్వరగా, ప్లీజ్!" ఆత్రుతగా చూపింది.

"వింటే, యిందాకటి వేళాకోళం అంతా ఏమవుతుందీ మరి!" తాపీగా షర్టు, బెల్ట్ వూడదీయసాగాడు.

ఒక్కసారి విజయ ముఖంలో రంగులు మారాయి. ఆందోళనగా, "చెప్పండి, త్వరగా, ఏమిటయింది? అందరూబాగున్నారా?.... టెలిగ్రాం ఏదన్నా వచ్చిందా?' అడిగింది.'

"అలాంటిదేంకాదు!" నవ్వాడు శ్రీధర్.

"ఏమిటే చెప్పెస్సు! చెప్పకూడదా త్వరగా?" చికాకు పడింది విజయ.

"ఎందుకంత గాభరా, ఏంలేదు విజ్జీ. అనుకున్నదే, ఏక్షణాన్నయినా రావచ్చునని అనుకుంటున్నదే, అదే, తెలుసుగా పాకీ స్థాన్‌లో యుద్ధం!..... మా యూనిట్ రెండురోజుల్లో ఫ్రంట్‌కి బయలుదేరా లని ఆర్డర్సు వచ్చాయి.... ఎల్లుండి స్పెషల్ ట్రైన్ బయలు దేరుతుంది.....

చెప్తున్న శ్రీధర్ హఠాత్తుగా విజయ

ముఖంచూసి ఆగిపోయాడు. విజయ చేతిలోని పౌడరు పఫ్ జారి పోయింది. విభ్రాంతిపోయినట్లు చూస్తున్న విజయ భుజంమీద చెయ్యేసి కదిపాడు శ్రీధర్.

"మీరు.... మీరూ వెళ్ళాలా?" అదో లోకం లోంచి లాగా వెర్రిగా చూస్తూ అడిగింది.

"ఏమిటా వెర్రి ప్రశ్న, విజ్జీ, ఆర్మీ ఆఫీసరు భార్యవయుండీ..."

"వారం రోజులనించి, పేపరు, రేడియో వార్తలు వింటూ నేను దిగులు పడుతూనే ఉన్నాను,.... చివరికి అనుకున్నంతా....." ఆమె గొంతు తడబడింది.

"నీకేమైనా పిచ్చా ఏమిటి, ఇందులో యింత దిగులు, బాధ, ఆశ్చర్యం ఏముంది చెప్పు. యిన్నాళ్ళు యీ యూనిఫాం ధరించింది, అవసరం వచ్చినపుడు దేశానికి ఉపయోగపడాలనేగా! యిలా దేశంకోసం పిలవబడ్డందుకు నిజంగా గర్వపడాలి, యీనాటికి దేశానికి నేనూ ఏకొద్దిగా నైనా సేవచేయగలుగుతున్నానని గర్విస్తున్నాను!......"

"భారతమాత, దేశసేవ, దేశరక్షణ.... ఆమాటలన్నీ నాకూవచ్చు, అయినా ఏమిటో మీరు వెళ్ళాల్సిరాదను కున్నాను, రాకూడదని దేవుడిని ప్రార్థించాను....." కళ్ళలో తిరుగుతున్న నీరు దాచుకోడానికి శ్రీధర్ గుండెల్లో మొగందాచుకుంది.

"ఏమిటిది, సిల్లీ! ఎందు కంత బెంగ చెప్పు! ఏమయింది యిప్పుడు? అంత బాధపడడానికి, వెళ్ళినవారందరూ చని పోతారా? ప్రతివాడికీ తల్లి, దండ్రి, భార్య, పిల్లలు ఉండనే వుంటారు! ఎవరి క్షేమం వాళ్ళు చూసుకుంటే యింక దేశం గతేంకాను!" లాలనగా అంటూ విజయ తలనిమిరాడు.

"ఎల్లుండే వెళ్ళాలా? యింతత్వరగా!" తడి కళ్ళతో భారంగా అడిగింది.

"యిది మరీ బాగుంది,! 'మా శ్రీమతి యిప్పుడప్పుడే వెళ్ళద్దంది, నాలుగు రోజులు ఆగు, తర్వాత యుద్ధంచేద్దాం' అంటే అయూబ్ ఖాన్ ఆగుతాడేమిటి?"

"మీరలా హాస్యంగా మాట్లాడకండి! దేనికైన మితి వుంటుంది!" రోషంగా. చూసింది విజయ.

"నీబాధ నాకర్థమవుతుంది, డార్లింగ్. నీకన్నా ఎక్కువ భాధ నాకుంది నమ్మవేమో! నిన్నిల్లా యింత త్వరలో యీ

తెల్లవారింది

పసి వాళ్ళను విడిచివెళ్ళడం అంటే నాకేం సర్దాగా వుంటుందా చెప్పు!"

"ఎలా వుంటాను?.... ఎన్నాళ్ళు? ఏమిటో అంతా భయంగాఉంది"

"ఏమిటి విజయా, నేనంత బాధ్యతా రహితంగా నిన్ను, పిల్లలని ఉన్నపాటున వదిలి వెళ్ళిపోతాననుకున్నావా? ఆఫీసునుంచే మీనాన్నగారికి వైరిచ్చాను, బహుశా నేవెళ్ళే లోపలే ఆయనవచ్చి తీసుకు వెళతారు'.....'"

విజయకేం చెప్పాలో, ఎలా చెప్పాలో అంతుచిక్కలేదు.

ఆడుకుంటున్న నాలుగేళ్ళ బేబి పరిగెత్తుకువచ్చాడు—"డాడీ, డాడీ, రాము అంటున్నాడు, మీరు యుద్దానికి వెళ్తారుట! నేను వచ్చి అందరిని యిలా ఢాం ఢాం అంటూ చంపేస్తాను!" టాయ్ పిస్టోలుతో ముద్దు ముద్దుగా అన్న కొడుకు మాటలకి మురిసిపోయాడు శ్రీధర్.

"షెబాష్! నేను ముందు వెళ్ళి వాళ్ళందరిని పట్టుకుని చెట్టుకు కట్టేసి ఉంచుతాను. అప్పుడు నువ్వొచ్చి వాళ్ళని కాల్చేద్దుగాని అంతదాక అమ్మదగ్గర వుండి, బుద్ధిగా అమ్మచెప్పినట్టువింటే వచ్చేటప్పుడు బోలెడు బొమ్మలు, చాకలెట్లు తెస్తాను, ఏం?" బాబుని ఎత్తుకుని ముద్దుపెట్టుకుంటూ అన్నాడు.

"వాణ్ణిదించండి. బట్టలు పాడవుతాయి!" విజయ అంది.

"వాడేంచేసినా, యీవాళా రేపేగా, ఉండనియ్యి, ఫరవాలేదు"

విజయకామాటలు బాణాల్లాగ తగిలాయి. గిరుక్కున వెనక్కిదిరిగి గదిలోంచి వెళ్ళిపోయింది. బట్టలు మార్చుకుని కాఫీకప్పు అందుకుంటూ విజయముఖంలోకి చూశాడు శ్రీధర్.

"అలావున్నావేం విజ్జీ, యింతలోనే ఏమయింది?...... యీ రెండు రోజులయినా కాస్త సర్దాగావుందాం. ఆతర్వాత ఏమవుతుందో, మళ్ళా ఎప్పటికో"

విజయ చప్పున శ్రీధర్ నోరుమూసి చురుకుగా చూసింది. "ఎందుకలాంటి మాటలు అంటారు!.....అసలే నామనసు బాగులేదు!"

"పిల్లీ విజ్జీ.... యింతలోనే నాకేదో అయిపోయినట్టు బాధపడతావేం, నాకేం అవదు, నిక్షేపంలా తిరిగివస్తాను...... ఎవడికైన సరే, చావన్నది ఒక్కసారే వస్తుంది. అది రావాల్సినపుడు యింట్లో పడుకున్నా రాకమానదు!"

"చాల్లెండి! ఆమాత్రం వేదాంతం నాకూవచ్చు"

"అయితే ఇంకెందుకు విచారం! పద అలా సర్దాగా తిరిగివద్దాం"

ఆ రాత్రి పదిగంటలవరకు, పిచ్చెత్తినట్టుగా భార్యా పిల్లల్ని కార్లో వూరంతా తిప్పాడు. బట్టలు, బొమ్మలు, పుస్తకాలు, బిస్కట్లు...... విజయ వారిస్తున్నా వినకుండా కనిపించినవన్నీ ఏవేవోకొన్నాడు. "ఇంక యిదే ఆఖరిసారేమో" అన్న ఎరుక యిద్దర్నీ వేధిస్తోంది. యింటికి తిరిగి వచ్చాక బయటికి వెలిబుచ్చలేని వేదనతో విజయ నిర్లిప్తంగా చూస్తూంటే, తనే స్వయంగా బాబికి,బేబికి తినిపించి కథలుచెప్పి నిద్రపోగొట్టాడు.

ఏక్టివ్ సర్వీసులో పాల్గొనడం శ్రీధర్ కిదే మొదటిసారి. చైనా దురాక్రమణ జరిగినపుడు అతను దూరంగా వుండిపోయాడు. అప్పుడోవిధంగా ఏదో అవకాశం చేయిజారి పోయినట్టుగా నిరుత్సాహపడ్డాడు. యీ నాటికి దేశంకోసం వినియోగ పడుతున్నానన్న ఆవేశం, క్రొత్త ఉత్సాహాన్ని కలిగిస్తోంది.

కాని విజయని చూస్తుంటే, ఆమె పడే ఆరాటం తల్చుకుంటే— అసలతను సైన్యంలో చేరడం పొరపాటనిపిస్తూంది. తనయెడ ఆమె ప్రేమాభిమానాలు అతనికి తెలుసు. తనకేమైనా అయితే ఆమె ఏమవుతుందో!— ఆ ఆలోచన భరించలేకపోయాడు శ్రీధర్. పిల్లలు బొత్తిగా పసివాళ్ళు! తనకెన్నో బాధ్యతలున్నాయి! వీటన్నిటిని మించింది ఉద్యోగ బాధ్యత! దేశంకోసం తనకర్తవ్యం!

అతని మనసు రకరకాల అనుభూతులు మధ్య నలిగిపోసాగింది. తుఫాను నాటి సముద్రంలా అలజడి రేగడమే కాని నివృత్తి అంటూ కనపడదు. తను చెయ్యాల్సింది, చేయగలిగింది ఒక్కటే. దేశంకోసం సైన్యంలో చేరిననాడు చేసిన ప్రమాణం, తనప్రాణాలకి, స్వప్రయోజనాలకి లెక్కచేయకుండా విధి నిర్వర్తిస్తానన్నదొక్కటే అతనికి బాట చూపింది.

అనుకున్నరోజు వచ్చింది. శ్రీధర్, విజయ పిల్లలతో స్టేషనుకి బయలుదేరే వరికి ప్లాట్‌ఫాం అంతా కోలాహలంగావుంది. యూనిఫారాల్లో ఆఫీసర్లు, జవాన్లు అటు యిటు తిరుగుతున్నారు. వాళ్ల నడకలో, మాటల్లో ఒకహుందా, విశ్వాసం ఒక ఉన్నత లక్ష్యానికి కట్టు బడ్డామన్న గర్వం, అటో ఇటో సన్న నిర్లక్ష్యంతో కూడిన సాహసం కనబడుతున్నాయి. వాళ్లని సాగనంపడానికి వచ్చిన తల్లి తండ్రులు, భార్యాబిడ్డలే కాకుండా, యింకా వూర్లో ఎందరో జనంతో ప్లాట్ ఫాం అంతా కిట కిట లాడుతూంది. "భారత్ జిందాబాద్", భారత్‌కే బహదూర్ జవాన్ జిందాబాద్", "ఇండియన్ ఆర్మీ జీతేగా!" లాంటి రకరకాల నినాదాలు మిన్ను ముట్టుతున్నాయి. కొంతమంది పూల గుత్తులు, ఎఱ్ఱ గులాబులు ఆఫీసర్లకి, జవాన్లకి అందించారు. మరి కొందరు బుట్టల కొద్ది పూలరేకులు జవాన్లు కూర్చున్న బోగీల నిండా విరజిమ్మారు. కొందరు స్త్రీలు ఆఫీసర్ల నుదుట తిలకం దిద్ది హారతులిచ్చారు. వూర్లో పెద్దమనుష్యులు కోరిక, పట్టుదల కలిసిన గంభీర కంఠాలతో ఆఫీసర్లతో చేతులు కలిపి 'విష్‌యూ సక్సెస్' అంటూ అభినందించారు. ప్రజల ఆదరాభిమానాలు, ఆప్యాయత, తమలో వారుంచిన నమ్మకం చూసిన ప్రతి సైనికునికి, యిలాంటి దేశంకోసం, యిలాంటి ప్రజల రక్షణ కోసం ఏం త్యాగం చేసినా చాలదని పించింది.

మేజర్ శ్రీధర్ తనకు నిర్ణయించిన కంపార్ట్మెంటులో సామాను పెట్టించి, బయట నిలబడి విజయకు ధైర్యం చెపుతూ పిల్లలిద్దరినీ ఎత్తుకు ముద్దు లాడాడు. తడిగా ఉన్న విజయ కళ్లలోకి ఒకసారిచూసి మృదువుగా, హోదార్పుగా విజయ భుజంమీద తట్టాడు. ట్రైను కదలడానికి యింకా కొన్ని నిమిషాలు వ్యవధి ఉంది—

ఆనాటి ఉదయం అంతా విజయకి వూపిరి సలపని పని. శ్రీధర్‌కి యిష్టమైన వంటలు చేసింది. కొన్ని ఫలహారాలు పాక్ చేసింది. వెళ్లేముందు శ్రీధర్ నుదట తిలకం దిద్ది, హారతి యిస్తుంటే శ్రీధర్ నవ్వి వేళాకోళం చేశాడు. "ఓహోహో!. ఆనాటి మాంచాల, బాలచంద్రుడు గుర్తు వస్తున్నారు. వీర నారిమణి? నేనేం మహారాజును అను కుంటున్నావా? హారతులిస్తున్నావు. అయినా ఇంకా ఈ అణుయుగంలో కూడ ఈ పిచ్చి ఏమిటి విజయా?"

"ఏయుగమైనా మన సాంప్రదాయా లని పాటించాలి. .... యీ రోజు నేనేం చేసినా మీరు భరించి వూరుకోవాలి. అలా వేళాకోళం చేయకండి" విజయ కంఠం వణికింది.

ఆమె కళ్లలో భక్తి, తన యెడల ప్రేమానురాగాలు తలపుకి రాగానే రెండు చేతులు చాచి గాఢంగా హత్తుకుని "విజీ యీ నీ ప్రేమానురాగాలే నాకు శ్రీరామ రక్ష. నీకోసమైనా తప్పక తిరిగివస్తాను. చివరి క్షణం వరకు దేముడితో పోరాడి, ఎలాగయినా నీచేతుల్లో వాల్తాను—" ఉద్రేకంగా అన్నాడు శ్రీధర్.

"వెళ్లిరండి, ... విజయులై తిరిగి రండి .... అందుకోసమే అనుక్షణం మీరొచ్చేవరకు భగవంతుడిని ప్రార్థిస్తూ వుంటాను" విజయ కళ్లు నీటిపొరల వెనుక తళ తళ మెరిశాయి—

రైలు కూసింది. గార్డు జండా వూపాడు. అందరు గబగబ ఎవరివారి దగ్గర వారు సెలవుతీసుకుని భారంగా కదిలారు. మళ్లీ ప్రజలు పువ్వులు వెదజల్లారు. "భారత్‌కే బహదూర్ జవాన్ జిందాబాద్", "ఇండియన్ ఆర్మీ జిందాబాద్", 'జైహింద్'- కొన్ని వందల గొంతుకల నినాదాలతో, పూలవర్షం కురుస్తుండగా, కొన్ని వందల చేతులు ఉత్సాహంగా చేతులు వూపుతుండగా రైలుకదిలింది శ్రీధర్ పిల్లలకి టా టా చెప్పి, విజయ చేయి మృదువుగా నొక్కి రైలు ఎక్కాడు. తలో చెయ్యి వూపుతూ, రైలు కనుమరుగయేవరకు నిశ్చేష్టిత అయి ఉండిపోయింది విజయ.

"చల్ బహన్, అవుర్ క్యాహై దేఖ్ నేకో, అబ్, ఘర్ చలో" మిసెస్ వెనర్జీ, యింకో మేజర్ భార్య, కళ్లొత్తుకుంటూ విజయ భుజంమీద చెయ్యి వేసింది. విజయ ఉలిక్కిపడి వెనక్కిచూసి నిట్టూర్చి, పిల్లల్ని తీసుకుని యింటికి బయల్దేరింది.

* * *

"టెలిగ్రాం!"

వీధి వరండాలో వాలు కుర్చీలో పడుకుని, దూరంగాచూస్తూ ఏదో ఆలో చిస్తున్న విజయ ఉలిక్కిపడింది. తడబడూ లేచి, వణుకుతున్న చేతులతో సంతకం చేసి ఆత్రుతగా విప్పింది.

"నాన్నా!, అమ్మా!" సంతోషంతో ఒక్క వెర్రికేక పెట్టి లోపలికి పరుగెత్తింది.

"ఏమిటమ్మా, ఏమయింది?" కూతురి గాభరాచూసి ఆత్రుతగా అడిగారు రావుగారు.


"ఆయన...... ఆయన"

"ఏమైంది?"

"అదికాదు నాన్నా, ఆయన వస్తున్నారు రేపు యిదిగో టెలిగ్రాం!" అందించింది ఉత్సాహంగా.

"— ఎర్రైవింగ్ టుమారో మెయిల్— శ్రీధర్" కళ్లజోడు తీసి తుడుచుకున్నారు రావుగారు. ఆనందంతో ఆయన మొగం తబ్బిబ్బైంది.

"ఏమోన్, ... అల్లుడు క్షేమంగా ఉన్నాడే! రేపు వస్తున్నట్టు టెలిగ్రాం వచ్చింది."



తెల్లవారింది

అప్పుడే వచ్చి, సంగతి తెలియక కూతురి వంక అయోమయంగా చూస్తున్న పార్వతమ్మగారు యీ మాటవిని సంతోషం పట్టలేకపోయింది.—

"నిజమే!......నిజంగానా!.... అమ్మయ్య! ప్రాణం కుదుట పడింది యిన్నాళ్ళకి! ఆ కబురు విన్నదగ్గిర్నించి దాని బాధ చూడలేకపోతున్నాను. కంటికి నిద్రలేదు. తిండిలేదు. బెంగతో చిక్కి శల్యమైంది తల్లి" చెంగుతో కళ్ళు వత్తుకుంటూ అంది.

"నీ వదృష్టవంతురాలివమ్మా విజయా, నీ ప్రార్థన భగవంతుడు విన్నాడు..... వెళ్ళుతల్లీ వెళ్ళు. యింక అతనికి గదీ అదీ సర్దించు. నెల రోజులనించి ఏడ్చిన దానివి ఏడ్చినట్టే ఉన్నావు" కూతురి వంక ఆప్యాయంగా చూస్తూ అన్నారు రావుగారు.

విజయ మనసులో అంతు తెలియని ఆనందం, ఏవేవో ఆలోచనలు తెచ్చిన సిగ్గు, ఏం చేయాలో తోచని సంభ్రమం పురివిప్పుకున్నాయి.

మేజర్ శ్రీధర్ ఫ్రంట్‌కివెళ్ళిన పదిహేను రోజుల్లో మూడు ఉత్తరాలు రాశాడు. అన్నింటిలోనూ ఒకేమాదిరి వాక్యాలు. 'నేను క్షేమంగా ఉన్నాను. నా గురించే బెంగావద్దు.' అతనిగురించి ఇంకేమీ— ఎక్కడున్నది, ఏం చేసింది— వివరాలు వ్రాసేవాడు కాదు. భర్త క్షేమంగా ఉన్నందుకు విజయ వెయ్యి దేముళ్ళకు మొక్కుకుంది. ఉత్తరం కొంచెం ఆలస్యం అయితే మనసు పరి పరి విధాలపోయేది. తోటి ఆఫీసర్ల భార్యలు రాసే వార్తలు, పేపర్లలో, రేడియోలోవార్తలు వద్దనుకుంటూనే తెలుసుకునేది.

మేజర్ సహానీ శకటం షెల్లింగ్‌లో తుత్తునియలయిపోయింది. కెప్టెన్ చౌధరి స్ట్రాఫింగ్‌లో బంకర్లోనే ప్రాణాలు విడిచాడు! లెఫ్టినెంట్ కల్నల్ సభర్వాల్ శరీరంనిండా బులెట్లవర్షం కురిసింది! లెఫ్టినెంట్ అర్జున్‌సింగ్ మైన్‌మీద అడుగు పెట్టగానే కాలు ఎగిరిపోయింది.

యిన్ని ఘోరాలు! ప్రతిరోజు యిలాంటి వార్తలన్నీ వింటున్న మనసు భయాందోళనతో కంపించేది! ప్రతి రోజూ, ప్రతిక్షణం ఇలాంటి వార్త విన వలసివస్తుందోనన్న భయంతో గడిపేది విజయ. ఆఖరికి విజయ భయపడినట్టే జరిగింది—ఒకరోజు ఆర్మీ హెడ్‌క్వార్టర్సునించి ఉత్తరం— "రిగ్రెట్ టు ఇన్‌ఫాం యు, మేజర్ శ్రీధర్ మిస్సింగ్. ." అన్న వార్త మోసుకొచ్చింది.

అది చదివిన విజయ కొన్ని నిమిషాలు చైతన్యమే కోల్పోయింది. ఏమయిందో? ఎక్కడున్నారో, ఎలా ఉన్నారో? ఎక్కడ ఏ గుండు దెబ్బతినీ, ఎవరికంటా పడని చోట పడిపోయారేమో! గాయాలు, ఆకలి, దాహం అన్ని భరిస్తూ ఎన్నాళ్ళుంటారో! ఎవరన్నా చూసి చేరదీస్తారో! లేక పాకిస్థానీల చేతుల్లో పట్టుబడ్డారో! వాళ్ళు ఆయన్ని ఎలా చూస్తారో! వాళ్ళ ప్రయోజనాల కోసం వినియోగించుకోవాలని చూస్తారు. రక్షణ రహస్యాలు చెప్పమంటారు, లేకపోతే దేశద్రోహకరమైన ప్రకటనలు చేయమంటారు. చేసిందాకా చిత్రహింస పెడతారు. అవన్నీ వూహిస్తూ విజయ రంపపుకోత అనుభవించేది. ఎవరెన్ని విధాల నచ్చచెప్పి చూసినా, ఆమె మనసు చెదువంకే మొగ్గేది. ఆమెబాధ చూడలేక రావుగారు స్వయంగా ఆర్మీ హెడ్‌క్వార్టర్సుకి వెళ్ళి పై అధికారులని కలుసుకుని మాట్లాడినా ప్రయోజనం లేకపోయింది. "అతను చనిపోయిన వారి లిస్టులో లేడని, ఒకవేళ ఎవరికీ కంట బడనిచోట పడిపోతే పడివుండ వచ్చుని, లేకపోతే యుద్ధఖైదీగా పట్టుబడి వుండ వచ్చుని, యుద్ధమాగింది కనక రెడ్‌క్రాస్ సంస్థ ఖైదీల లిస్టు అడిగిందని, ఖైదీ లని విడిచిపెడితేగాని తామేది నిర్ణయించి చెప్పలేమని' అధికారులు చెప్పిన మాటలు విజయకి అప్పగించారు రావుగారు.

దేముని మీద భారంవేసి ఆ రోజు కోసం చూడడం మినహా ఎవరూ ఏం చేయగలరు? ఆశ, నిరాశల మధ్య నలిగిపోతూ భారంగా రోజులు గడుపుతున్న విజయ, అలాంటి సమయంలో శ్రీధర్‌నించి వచ్చిన టెలిగ్రాం చూశాక విజయ ఆనందానికి హద్దులేక పోయింది. ఎన్నాళ్ళకో విజయ మొగంమీద మళ్ళీ నవ్వు తొంగిచూసింది.

ఆ సంతోషపు ఉప్పెన తగ్గగానే విజయలో క్రొత్త అనుమానం తొంగి చూసింది! యింత తొందరగా ఎలారా గలుగు తున్నారు? యుద్ధమాగిన అన్ని స్థావరాలతోనూ సైన్యాలు వున్నారు, యీయన ముందుగా ఇలా రాగలుగు తున్నారు? ఆ అనుమానం రాగానే విజయ భయంతో కంపించింది. ఆయనకి ఏమైనా జరిగిందా? ఏ అంగ వైకల్యమైనా జరిగి బాధ్యత నిర్వహించలేకుండా అయ్యారా? అందుచేతే పంపించేస్తున్నారా? విజయ వ్యర్థ అనుమానాలకి, కుశంకలకి తల్లిదండ్రులు లేకలేశారు. అనవసరమైన అనుమానాలతో అశుభం మాట్లాడవద్దని వారించి, ఏం జరిగి వుండదు, క్షేమంగా వుంటారని ఎంతధైర్యం చెపుతున్నా, ఆ అనుమానం విజయ మనసుని పట్టి పీడించ సాగింది. తనకు తానే నచ్చచెప్పుకుంటూ, రాత్రంతా కలతపడ్డ మనసుతో, ఒక ప్రక్క సంతోషం, యింకో ప్రక్కవిచారం వేధిస్తూంటే, ఆలోచనల్తో నిద్రపట్టక ఎప్పుడో తెల్లవారు ఝామున కన్నుమూసింది.—

మర్నాడు ఆత్రుతగా శ్రీధర్ కోసం నిరీక్షిస్తూ, పోర్టికోలో కూర్చున్న విజయకి ఎంతకీ కాలమే గడవనట్లనిపించింది. స్టేషనికి వెడతానంటే ఇంటి దగ్గిరుండి, రాగానే దిష్టితీసి, హారతి యీయాలని వుండిపొమ్మన్న తల్లిమాట ప్రకారం ... నిన్నుకుంటూ, ఉత్సుకతతో ఎదురు చూడసాగింది. శ్రీధర్‌కి యిష్టమైన వంటలు స్వయంగాచేసి, అన్ని పదార్థాలు అమర్చి, పిల్లల్నిముస్తాబు చేసి, తను అందంగా అలంకరించుకుని, ఆరాటం, ఆందోళన నిండిన మనసుతో ఎదురు చూడ సాగింది.

కారు హారన్ విని గాభరగా లేచి నుంచుంది. పోర్టికోలో కారు ఆగగానే తండ్రి ముందు దిగి, వెనక తలుపు తీసి పట్టుకున్నారు. శ్రీధర్ కంటె ముందుగా కారులోంచి దర్శన మిచ్చిన స్ట్రెచ్చర్స్ చూసి విజయ మనసు భయంతో కంపించింది. స్ట్రెచ్చర్ సహాయంతో, తండ్రి అందించిన చేయి అందుకుని కారుదిగిన శ్రీధర్‌ని చూసి కెవ్వుమని కేకవేసి కూలిపోయింది విజయ.

శ్రీధర్‌కి ఒక కన్నులేదు. ఆ స్థానాన్ని పెద్దలోతు ఏర్పడింది. నుదుటి నించి చెంపదాకా పెద్దమచ్చ, యింకా పూర్తిగా మానని ఎర్రమచ్చ మొగాన్ని వికృతం చేసింది. కుడిచేయి మోచేతివరకు, కుడి కాలు తొడవరకు తెగింది. పెరిగిన గడ్డంతో, నీరసించిన మొహంతో, భయంకరంగా ఉన్నాడు.

కళ్ళు తెరచిన విజయ, తన తల శ్రీధర్ ఒడిలో వుండడం చూసి, భయంతో దిగ్గున లేచి కూర్చుంది. నీరసంగా వున్న శ్రీధర్ కళ్ళలో చిన్న నవ్వు మెరిసింది. "భయపడుతున్నావా విజ్జీ! మొగం చాల మారిపోయింది కదూ" బాధగా అన్నాడు. విజయ మొగం చేతుల్లో కప్పుకుని విశ్వాంగా రోదించ సాగింది.

"ఏడవకు విజయా, యిటుచూడు..." నెమ్మదిగా ఎడంచేత్తో ఆమె మొగాన్ని చేతులు తీయబోయాడు. అతని స్పర్శ తగలగానే, ఉలిక్కిపడి, మొహంమీంచి చేతులు తీసి, శ్రీధర్ చేతుల్లోంచి తప్పించుకోడానికి ప్రయత్నించింది. ఆమె కళ్ళలో ఆందోళన, ఆవేదనకంటె జుగుప్స స్పష్టంగా కనిపించింది శ్రీధర్‌కి. అతని మొగం వెల్లబడింది. దెబ్బతిన్నవాడిలా చూశాడు.

"నేను చాల అసహ్యంగా ఉన్నాను కదూ!" బాధగా అన్నాడు చెయ్యి వెనక్కి తీసుకుంటూ.

అప్పటికే విజయ నోరు పెగలలేదు. ఏమి చెప్పాలన్నట్టు పెదాలు వణికాయి. చూపులు అతన్నించి తప్పుకున్నాయి. తల్లి ప్రక్కనే మంచుని భయంగా చూస్తున్న కొడుకుని చూసి ఆప్యాయంగా చేతులు చాచాడు. "రా, బాబూ!" అంటూ చేయి పట్టుకోగానే గింజుకుని చేయి లాక్కుంటూ "ఛీ.... నన్ను ముట్టుకోవద్దు.... అమ్మా బూచి"....అంటూ తల్లి వెనక దాక్కున్నాడు. విజయ చప్పున బాబుని ఎత్తుకుని గుండెల కదుముకుంటూ "తప్పమ్మా, నాన్న" అంటూనే ఏడవసాగింది. శ్రీధర్ గుండె చెయ్యి రంపంతో కోసినట్టయింది. దుఃఖం, విషాదం మూర్తీభవించినట్టున్న ఆమెరూపం ఆ మవునం శ్రీధర్‌కి ఎన్నో అర్థాలుచెప్పింది.

"మేము ప్రాణాలకి తెక్క చెయ్యకుండా పోరాడాము. కాని భగవంతుడిలా చేశాడు. యిలా మీకందరికి సహించలేని వికృత రూపంతో నీకు బరువుగా తయారవుతానని కలలోకూడ అనుకోలేదు"

"ఛా...ఏమిటా మాటలు! నాకు బరువు గావడమేమిటి?" ఇంతసేపటికి వినవచ్చిన ఆమె మాటలు చాలా పేలవంగా, అసంతృప్తిగా వినబడ్డాయి శ్రీధర్‌కి

"నా కర్మమవుతూంది విజయా. ఇలాంటి బ్రతుకు బ్రతికిరావడంకంటె చావునయం"

"ఎందుకలా మాట్లాడుతారు?" అతని నోరు మూసింది విజయ కోపంగాచూస్తూ.

"నన్ను చెప్పనియ్యి. యీ రూపంతో, యీ పరిస్థితుల్లో నాకు కావల్సింది జాలి, సానుభూతికాదు. కాని నా క్కావలసింది అదికాదు విజయా! నాక్కావలసింది నాకు దొరకదు. యిదివరకటి ప్రేమాభిమానాలు ఇప్పుడింక తల్చుకుని మురవాల్సిందే.... విజయా, నేనే వూహించినట్టే నీకు తెలియదు....ఆ వూహాలు తారుమారయ్యాయి.

"మీరు రపార్థం చేసుకుంటున్నారు... నే ననేది మీరా రర్థం చేసుకోకుండా అపోహ పడుతున్నారు......ఒక్కసారిగా, హఠాత్తుగా

మీతో మార్పు చూసిన వివరి గుండె అయినా ముక్కలవుతుంది.....అవన్నీ కూడ దీసుకుని మళ్లీ మామూలు మనిషి కావ డానికి ఎంతకాలం పడ్తుందో వూహించండి. నేను మాటల్లో నా ప్రేమాభిమానాలు

తెల్లవారింది

వ్యక్తం చేయలేక పోయానంటే, నా అశ క్తత నర్థం చేసుకోండి....."

"ఏమిటి నీ అశక్తత? భర్త విధి నిర్వ హణలో, అవిటివాడు, కురూపి అయి తిరిగి

కొస్తే...ఇదా ఆదరించే విధానం........ కాస్త తియ్యగా మాట్లాడడానికైనా అశ క్తతా? విజయా, యుద్ధానికి వెళ్లేముందు నాయెడ నీ ప్రేమాభిమానాలు ఎలాంటివో నాకు తెలుసు. యీరోజు నాకు నీ ప్రేమాభి మానాలు యిదివరకటికన్నా ఎక్కువ అవ సరం—విజయా, నీకు తెలీదు....నే నెలా మృత్యుముఖంనించి తప్పించుకుని వచ్చానో, ఎవరికోసం వచ్చానో నీకు తెలీదు....నేను నీనించి ఏమాశించివచ్చానో నీకు తెలి యదు.....అబ్బ.....విజయా, నీ విలా మారి పోతావని వూహించగలిగితే....." ఆవేశంగా అన్నాడు శ్రీధర్.

విజయ చెంపల్ని కన్నీళ్ళు ధారలు కట్టాయి. ఆమె ఏదో చెప్పబోయే లోపలే అతను జాలిగా మొదలుపెట్టాడు...

—"ఆ రాత్రి మా బెటాలియన్ ఒక హిల్ ఫీచర్ పట్టుకోడానికి వన్నద్ధమైంది. నేను ఒక ఫ్లాంక్‌ని కమాండ్ చేస్తున్నాను. కొండ దిగువ మేంచేరేసరికి, పైనించి గుండ్లవర్షం గురిసింది. మేమంతా రాళ్ళ గుట్టలు చాటున పొజిషన్ తీసుకున్నాం. కొద్దిసేపటికి ఫైరింగ్ తగ్గింది. మేమంతా మెల్లిగా పైకి పాకడం మొదలుపెట్టాం. యీ చేతులు, కాళ్ళు, ఆ రాళ్ళు, ముళ్ళ మొక్కలు మీదపాకి రక్తం చిందాయి. అలా రెండు మూడు వందల అడుగులదూరం కొండపైకి ఎగబాకడం ఎంత అలసటో వూహించాలి. ఇంతలో ఎటాక్‌కి ఆర్డర్సు వచ్చాయి. మేమంతా ఒక్కుమ్మడిగా శత్రు స్థావరాలమీదకి విరుచుకుపడ్డాం. యింకో ముప్పై గజాలదూరంలో ఉన్నామనగా ఎదు రుగా ట్రెంచి లోంచి ఎవరో గ్రెనేడ్ విసి రాడు. నేను నేల కొరిగాను. ఆ హడావిడిలో యీ కాలు ఒక మైన్‌మీదపడి ఎగిరి పోయింది. అదృష్టవశాత్తు గ్రెనేడ్ క్రిందికి దొర్లి కొంతదూరం పోయాక ప్రేలింది. ఆ చెణుకులు కంటికి తగిలి భగ్గుమంది... భరించలేని బాధతో తెలివి తప్పిపోయింది. ఆ తర్వాత నాకేమయిందో!...ఆ ఎటాక్‌లో విజయం వివరిదీకాదు. వాళ్ళు ఖాళీ చేసి వెనక్కి తగ్గారుగాని, మావైపుకూడ ప్రాణనష్టం ఎక్కువైంది. ఒకవేళ వాళ్ళు ఎటాక్ చేస్తే మేం పట్టుకోడం కష్టం. అందుకని వెనక్కి తగ్గాల్సి వచ్చిందట. ఆ చీకట్లో ఎవరెక్కడ ఉన్నారో, ఎవరు బతికారో, చచ్చారో తెలిసి సంరంభంలో వున్నక్కడే వదిలారు.....తెల్లవారాక శత్రువుల

పె(ట్రోలు పార్టీ ఒకటి నన్ను పట్టుకున్నారుట. అంచేత నన్ను మిస్సింగ్ లిస్టులో చేర్చారుట. తెలివి వచ్చాక, చెయ్యి, కాలు, కన్నులేని నాకు, మొగం అంతాగాయాలతో మచ్చలతో వికృతమైన నాకు....మొట్టమొదటగా గుర్తు వచ్చింది నువ్వు!..... విజయ......నా విజయ ఇప్పుడు నన్ను చూస్తే ఎంత బాధ పడుతుంది అనుకున్నాను. నిన్ను, నా యెడ నీ ప్రేమాభిమానాలు తల్చుకుంటూ, మళ్లీ యీవిధంగానైనా నీ కంటబడ్తే నువ్వు వెలిబుచ్చే ఆనందం, ప్రేమ తల్చుకుంటూ నా బాధని మరచేవాడిని....ఆ సమయంలో నీ ప్రేమ ఒక్కటే వోదార్పు! మొత్తానికి శరీరం ముక్కలు ముక్కలై, సగం రక్తం కోల్పోయి నేను చావునించి బయటబడ్డాను. చావు ముఖంనించి ఎంతసూక్ష్మంగా తప్పించుకోగలిగానో అర్థం అవుతూందా? ఎలా బ్రతికానో నాకే తెలియదు. శారీరక బాధకంటె పాకిస్థాన్ చేతుల్లో బందీనవడం నన్ను ఎక్కువ కృంగదీసింది. ఆ నరకంనించి ఎప్పుడు విముక్తుడనై నీ చెంత వ్రాలుతానా అని రోజులు లెక్కపెట్టుకునేవాడిని....విజయా, నే నెన్ని ఆశలతో, ప్రాణాలతో బయటపడి నీ దగ్గిరకు వచ్చానో నీ వూహించలేవు. నువ్వుండగా నాకు కాలు, చేయి లేకపోతేనేం అనుకున్నాను. 'యీవిధంగానైనా బ్రతికి బయటపడ్డారు, నా అదృష్టంవల్ల. అంతే చాలు'నని అంటావని, మానసికంగా, శారీరకంగా కృంగిపోతున్న నన్ను నీ ప్రేమాభిమానాలతో సేద తీరుస్తావని ఆశించాను. కాని నన్ను చూడగానే నీ మొగంలో కనబడ్డ జుగుప్స, నీ మౌనం, నీ మాటలు.....విజ్జీ!... యిప్పుడనిపిస్తోంది .... ఎందుకు బ్రతికానని!.....యీ ప్రాణాలమీద యింత పేమగింపు నా కెన్నడూ కలుగలేదు.....విజయా నే నాశించిన ఆదరణ, ఆప్యాయతలు మొదటిరోజునే నీదగ్గిర కనపడనపుడు, బీభత్సవంలా గడుపుతూ, బ్రతుకంతా నీకు భారంగా ఉండటం నా కిష్టంలేదు ...అలాంటి నిక్కష్టపు బ్రతుకు నా కవసరమూలేదు..... కానీలే.....యిప్పటికి మించిపోయిందీలేదు!.... ప్రాణాలతో ఆటలాడడం నేర్చిన నాకు కావాలనుకున్నప్పుడు యివి తీసుకోడం పెద్ద పనికాదు!.....కాని ఒక్కటే నన్ను బాధిస్తోంది. యీ మృత్యువు యుద్ధరంగంలో వచ్చివుంటే, కనీసం దేశంకోసం చనిపోయానన్న తృప్తైనా మిగిలేది.....యింత అవమానాన్ని ఎదుర్కొనడమైనా తప్పేది!.... విజయా, నీవు పిల్లలు సుఖంగా ఉండాలని కోరుతూన్నాను''......

విజయ ఏదో చెప్పాలని నోరు తెరిచేలోపలే, ఆమె చెవుల్లో పిస్టల్ ప్రేలిన చప్పుడు వినిపించింది. ఎదురుగా రక్తం ముద్ద!

కెవ్వున కేకవేసింది విజయ.

"అమ్మా!".... బేబి గట్టిగా ఏడుస్తోంది. ఉలిక్కిపడి లేచి కూర్చుని, చుట్టూ అయోమయంగా, భయంగా చూసింది విజయ.

"విజయా.....విజయా! ఏమిటంతలా నిద్రపోతున్నావు? బేబి యిందాకటినించి ఏడుస్తోంది.....లే" తల్లి ప్రక్క గదినించి వచ్చింది.

"ఏమిటో పీడకల!..." తల్లినించి కన్నీళ్ల దాచుకోవాలని చూసింది.

ఆ తర్వాత విజయకి చాలసేపు నిద్ర పట్టలేదు. నిజంగా ఆయన అలా అయి వస్తారా? హే భగవాన్, నిజంగా ఆయన అలా అవిటివారుగా అయిపోయారా? తెలవారుజామున వచ్చే కలలు నిజమవుతాయంటారు?......విజయ మనసు భయాందోళనలతో కంపించింది.


ఒకవేళ నిజంగా ఆయన కలలో మాదిరి వస్తే.....తను అలాగే ప్రవర్తిస్తుందా? విజయ కలలో తన ప్రవర్తనని అసహ్యించుకుంది. ఛా.....తన్నెన్నటికీ అంత అమానుషంగా ప్రవర్తించదు. ఏమైనా ఆయన తన భర్త! ఆయన తన విధి నిర్వర్తించారు. తను తన విధి నిర్వర్తించాలి, నిర్వర్తిస్తుంది.... ఆయనకి తన ప్రేమాభిమానాల గురించి యిలాంటి సందేహానికి తావీయదు. ఆయనకి కాళ్లు చేతులు లేకపోతే తనకున్నాయి. ఆయనకి కళ్లులేకపోతే తన కళ్లతో ఆయనకి వెలుగునిస్తుంది. తన కంఠంలో ప్రాణముండగా అంత బలహీనతకి దిగజారి అంత నీచంగా, అమానుషంగా ఎన్నటికీ ప్రవర్తించదు....


విజయ దృఢంగా నిశ్చయించుకుంది. మర్నాడు ఏమైనా ఎదుర్కోడానికి ఆమె సిద్ధం అయింది. ఏది, ఎలావున్నా ఆయనకి సంతోషంగా స్వాగతమిస్తుంది.

ఏవేవో ఆలోచనల్తో, ఆనందం, విచారం కాని నిర్లిప్తతతో, మగతతో ఆమె నిద్రమరచిన వేళ ....


తెల్లవారింది. ●

అంకితం : పాకిస్తాన్‌తో పోరాటంలో క్షతగాత్రులకి.





Roopkala
భక్త
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్
డి.కోటేశ్వరరావు
రచన:సముద్రాల రాఘవాచార్య
VANIE PUBLICITIES ......నవయుగ .... కెమెరా:పి.నాగేశ్వర రావు


మహత్తర కావ్యాలు రచించి, నాటినుంచి నేటివరకూ
ఆరాధింపబడుతున్న మహాకవులు పోతన, శ్రీనాథులు
సాహిత్యరంగ రథసారథులై కృష్ణార్జునుల వలె
వెలుగొంది, ఎనలేని చరిత్రలు అందించి
చరితార్థులయ్యారు ఆయతోమూర్తుల
పవిత్రగాథే_
భారత్ ఫిలిమ్స
పోతన
నిర్మాత: టి. విశ్వేశ్వర రావు
స్క్రీన్‌ప్లే, డైరెక్షన్: జి. రామినీడు
..మాటలు: దాసం గోపాలకృష్ణ..సంగీతం: యస్. రాజేశ్వర రావు
..కళ: రాజేంద్రకుమార్, B.A., ...నృత్యం: పసుమర్తి ... కూర్పు: హనుమంత రావు

వారఫలం

12-8-1966 శుక్రవారం మొదలు
18-8-1966 గురువారం వరకు.

మేషం : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా కొంతవరకు లాభిస్తాయి ఉద్యోగంలో కొంచెం శ్రమ కలిగినా, మీ కృషిని అధికారులు గుర్తించ గలరు. మిత్రులకు సహాయం చేస్తారు స్త్రీలకు—సంతానానికి అనారోగ్యం చేయువచ్చును. ప్రయాణాలోచనలు చేస్తారు.

వృషభం : వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభించడం వలన ఆదాయం బాగా ఉంటుంది. స్థిరాస్థి వ్యవహారాల్లో కొత్తసమస్యలు తలయెత్తవచ్చును ప్రయాణాలు ఫలిస్తాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. బంధు మిత్రులను కల్సుకొంటారు.

మిథునం : వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహించవలసి వస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలో అనుకూలమైనమార్పులు వస్తాయి. బంధువుల వ్యవహారాల్లో మీ శ్రమ ఫలించకపోవచ్చును. స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం: మీరు స్వంతంగా చేసే వ్యాపారాల కంటే భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు. అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల హడావుడి పెరుగుతుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది.

సింహం : వ్యాపారంలో మీ ఆలోచనలు మీకే కాకుండా మీ మిత్రులకు కూడా లాభదాయకంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంత వరకు లాభిస్తాయి. ఉద్యోగంలో మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. అధిక వ్యయం జరుగుతుంది స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి గాని వారాంతంలో చికాకులు యేర్పడతాయి వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. స్థిరాస్థి వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి.

తుల : గ్రహబలం అనుకూలంగా ఉంది. అన్ని వ్యవహారాల్లోను గౌరవప్రాబల్యాలు బాగా ఉంటాయి, అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు శ్రమ మీద నెరవేరుతాయి కళాకారులకు మంచి సమయం స్త్రీలకు—బంధువుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనుకూల వర్తలను వింటారు.

వృశ్చికం : వారం ప్రారంభంలో వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. కొన్ని వ్యవహారాల్లో మీకంటె పెద్దవారుకూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి కోర్టు వ్యవహారాల్లో వారాంతంలో అనుకూలత లభిస్తుంది మిత్రుల సహాయాన్ని పొందగలరు. స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. పుణ్య కార్యాలు చేస్తారు.


ధనుస్సు : ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనిపించిన అనుకూలత ఆఖరు వరకు నిలవదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. ఉద్యోగంలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో చికాకులు వస్తాయి స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు వస్తాయి. విలాస వస్తువులు కొంటారు

మకరం : వృత్తి వ్యాపారాల్లో ఆదాయం కంటే హడావుడి అధికంగా ఉంటుంది కొన్ని వ్యవహారాల్లో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకించగల ప్రమాదం ఉంది సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు సాహిత్య కళారంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు—ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. బంధుమిత్రులను కల్సుకొంటారు

కుంభం: వృత్తి వ్యాపారాల్లో వ్యయప్రయాసలకు గురి అయినా, దానికి తగిన ప్రతిఫలం లభించగలదు. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. అవసరానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. సాంఘిక కార్యక్రమాల్లో ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి కుటుంబ సంతోషం లభిస్తుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

మీనం : కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది రావలసిన డబ్బు మీద ఆధారపడి నూతన వ్యాపారాలను ప్రారంభించడం తగదు వ్యాపారంలో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. పాటివారితో అకారణంగా మాటపట్టింపులు రావచ్చును. స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు బాగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

—మహేష్



౩

శ్రీ శ్రీ, ఎంతో సరదాగా గడిచినరోజు చివరి కెలా ముగుస్తోంది — అధికారం చెలాయిస్తూ మటు, అధికారం— వాడు బ్రతికుండగా ఆరోజు రాదని తెలియదు కాబోలు'' కసిగా పళ్ళు కొరుక్కుంది తను— — —

మళ్ళీ ఇవాళ కూడ డాక్టరుగారితో కారులో రావడం చూస్తే ఇంకెంత గొడవ చేసేవాలో. ఆ రోజేదో వూరుకున్నారు కాని ఇవాళ ఆయన ముందే నా పరువు తీసేస్తారు.— అయినా నేను వీళ్ళకి భయపడటం ఏమిటి? చక్కగా ఆయన కారులోనే రావలసింది. మళ్ళీ మమ్మల్నిద్దర్నీ చూడగానే బావా అత్తయ్యా వాళ్ళ మొహాలు ఎలా వుండేవో — తన చిలిపి వూహాకి తనే నవ్వుకుంటున్న మంజులకి,

"వచ్చావా, ఇంకో పది నిముషాలు చూసి నేనే వద్దా మను కుంటున్నాను నీకోసం'' అన్న శంకరం మాటలు వినబడి ఆ మధుర మనోహర భావనాలోకం నుంచి ఒక్కసారి క్రింద పడి పట్లయింది.

రిక్షావాడికి డబ్బు లిచ్చి, "నాకు లేనిభయం మధ్య నీకెందుకూ?'' అంటూ మొహం ముడుచుకుని లోపలికి వెళ్ళి పోబోతుంటే, ఆమె ప్రాణంలా చూసుకుంటూ అతి అపురూపంగా జాగ్రత్తగా పట్టుకున్న ప్యాకెట్టు, "ఏమిటిది చూడనీ" అంటూ తీసుకున్నాడు శంకరం.

మంజుల చెప్పే లోపునే పర పరా పైపేపరు చింపేసి ఆత్రంగా లోపలి బొమ్మ చూశాడు. అతని కళ్ళు సంతోష సంభ్రమాలతో తళుక్కున మెరిశాయి

"అబ్బ! ఇదా! ఎక్కడిది నీకు?'' అన్నాడు పట్టలేని ఆనందంతో అతని మాటలు తడబడ్డాయి.

ఏం చెప్పాలో తెలియక ఒక్క క్షణం తెల్లబోయి చూసిన మంజుల అంతలోనే తేరుకుని "మా ఫ్రెండ్సు నా బర్త్‌డేకి ప్రెజెంట్ చేశారు'' అంది తొణక్కుండా.

"దీని ఖరీదెంతో తెలుసానీకు?'' ఉప్పొంగి పోతున్న ఉత్సాహంతో మంజుల కళ్ళల్లోకి చూస్తూ అడిగాడు.

"ఏమో నేనడగ లేదు.''

"నాకు తెలుసు. మాటయాభయ్.''

క్షణం నోటమాటరాక నిలబడిపోయిన మంజుల ఎలాగో అయిపోతూ "నీ కెలా తెలుసు?'' అంది.

"నేను దీన్ని నిన్న సాయంత్రమే చూశాను. సందేహంలేదు. ఇదే మా ఫ్రెండొకడు తన కజిన్ మేరేజ్ అని ఏదైనా ప్రెజెంటేషన్ కొంటానంటే అందరం బయలుదేరి వెళ్ళాం. ఏదైనా ఇక్కడి స్పెషలిటే ఇవ్వాలని ఈ నిర్మల్ షాపులో దూరబడ్డాం. వెళ్ళీ వెళ్ళగానే మా అందరి కళ్ళనీ ఆకట్టేసుకుందీ చిత్రం. అదివర కెప్పుడూ అలాంటివి కొనని మేము అది తీసుకో, అని సలహా ఇచ్చాం. తీరా ధర తెలుసుకునే సరికి మా అందరికీ, కళ్ళు తిరిగిపోయాయి.

"అది మాటయాభయ్ అవుతుందని, ఒకవేళ మేము అంత డబ్బు ఇచ్చి తీసుకోడానికి తయారుగా వున్నా అమ్మడానికి తను సిద్ధంగా లేనని చెప్పాడు షాపు అతను.''

"అది కొనాల్సిన బెడద లేదు కదా అని మా వాడు మహా కొనేవాడిలాగే ఇంకొంచెం మోజు చూపిస్తూ 'ఎందుకివ్వవు' అని అడిగాడు.

"సాధారణంగా అంత ఖరీదైన చిత్రాలు అమ్ముడుపోతాయో పోవోననే భయంతో రెడీగా చేసి వుంచమనీ, ఎవరైనా కావాలని ఆర్డరిస్తే చేసి పెడతామనీ చెప్పాడు.''

వింటున్న మంజులకి గుండె కొట్టుకోటం

ఆగిపోయిందేమో ననిపించింది. అయిపోయుంది. ఎంతో తెలివిగా తప్పించుకున్నా ననుకుంది. కాని లాభంలేదు అయినా ఇదేమిటి? తాను కోపగించుకోటం లేదేం? తిప్పి వాల్చకుండా, చెవులు దోరగించుకుని నిలబడిపోయిన మంజుల,

"అయితే నీ స్నేహితురాళ్ళంతా కలిసి ఇచ్చారన్నమాట." అంటున్న శంకరం మాటలు విని బ్రతుకు జీవుడా అనుకుంటూ గుండెల నిండా ఊపిరి పీల్చుకుంది.

"మొత్తానికి మంచి బహుమతి కొట్టేశావు! కంగ్రాట్స్!" అంటూ మరోసారి ఆ చిత్రాన్ని పైనించి కింది దాకా తనివి తీరా చూసి మంజుల కిచ్చేశాడు.

"దీని ఖరీదు ఇంత వుంటుందని నేను అనుకోలేదు. తెలిస్తే తీసుకునే దాన్ని కాదు. అయినా ఎక్కువ స్నేహంగాని బంధుత్వం గాని లేని నన్ను మరీ బలవంత పెట్టి ఆవిడ ఇది ఇవ్వటం ఏమిటి?" ఎంతో తప్పు చేసినదానిలా ముడుచుకుపోతూ గది లోకి వెళ్ళిన మంజులకి హఠాత్తుగా మరో ఆలోచన వచ్చింది. ఆ వూహ వస్తూనే మంజుల చెక్కిళ్ళు ఎర్రబడ్డాయి. తన రెప్పలు సిగ్గుతో బరువెక్కి వాలిపోయాయి. ఆ క్షణంలోనే తన కోరిక నెరవేరినంత సంతోషంతో అంతరంగం నిండిపోయింది. తృప్తిగా, ఎంతో ఆప్యాయంగా మరోసారి ఆ చిత్రాన్ని చూసి మురిసిపోతూ, పెట్టెలో దాచేసుకుంది.

* * *

ఆదివారం సాయంత్రం పనేమి లేక సినిమా ప్రోగ్రాం వేసుకున్నాడు హరీష్. ఏ పిక్చరుకి వెడదామా అని ఆలోచిస్తూంటే ఎదురుగా వున్న ఓ పోస్టరు అతని దృష్టి నాకర్షించింది.

ఆ పిక్చరు తను అదివరకు చూశాడు. చాలా బాగుంది. మళ్ళీ వచ్చిందన్నమాట. సెకండ్ రన్ కాబట్టి ఎక్కువ రోజులుండదేమో. ఇవాళ ఇదే చూసేస్తే సరి అనుకుంటూ ఆ థియేటర్ వేపు కారు తిప్పాడు.

టికెట్ తీసుకుని లోపలికి వెళ్తూంటే బాల్కనీ నానుకుని నిలబడి వున్న గోపాలం చటుక్కున చేతిలో వున్న సిగరెట్ అవతలకి విసిరేసి, "నమస్కారం డాక్టరు గారూ." అని పలకరిస్తూ దగ్గరగా వెళ్ళాడు.

ఎవరా అని యిటు తిరిగిన హరీష్ గోపాలాన్ని చూస్తూనే చిరునవ్వుతో ప్రతి నమస్కారం చేశాడు.

ఇద్దరూ లోపలికి వెళ్ళి కూర్చున్నారు. జనం అట్టే మందిలేరు. అందుకోసమూ ఆ క్లాస్ మరీ ఖాళీగా వుంది.

"ఈ వారంలో బోలెడు క్రొత్తపిక్చర్లు రిలీజయినాయి. అందుకే దీని కెవరూ రాలేదు. పాపం వీడికీ ఏదో కొత్త పిక్చర్ రావలసిందే. డేట్‌తో సహా పోస్టర్లు అంటించటం కూడ అయిపోయింది. ఇంతలో అనుకోకుండా మరో హాలుతో పేచీ వచ్చి ఆ పిక్చర్ ఎవరికీ కాకుండాపోయింది" అన్నాడు గోపాలం చుట్టూ కలయజూస్తూ.

"ఇదీ మంచి పిక్చరే. అదివరకు వచ్చి నప్పుడు చూశాను. బాగుంది కదా అని మళ్ళీ వచ్చాను."

"నేనూ అంతేలెండి....ఎలా వున్నాడు మీ పేషెంటు?"

"ఎవరు? సుదర్శనంగారి మాటేనా మీరడుగుతున్నది. ఫరవాలేదు. రికవరవుతున్నారు. అసలు మరీ అంత సివియర్ అటాక్ కాదు. అయినా ఇంప్రూవ్‌మెంటు చాల స్లోగా వుంది......." హరీష్ మాటలు పూర్తి కాకముందే గోపాలం కల్పించుకుని,

"ఎన్నాళ్ళు అయినా వాళ్ళకేం బాధ లేదులెండి. ఎన్ని మందులు మింగడానికయినా కావలసినంత డబ్బు వుంది." అన్నాడు కాస్త చికాగ్గా.

"మీకు వాళ్ళు బాగా తెలుసా?"

"అబ్బెబ్బే, ఏదో ఇరుగూపొరుగూ అవడం చేత ఏ పదిరోజులకో ఓసారి వీధిగుమ్మాల దగ్గర కలుస్తూ వుండేవాళ్ళం. వచ్చిన కొత్తలో పలకరించాలా వద్దా అన్నట్లు మొహంపెట్టి చూసేవాడు. అతను అంత ఎత్తులో వుంటే నాకేమిటని నేనూ వూరుకునే వాడిని. కొన్నాళ్ళ తరువాత నించి కనిపించినప్పుడు కాస్త నవ్వుమొహం పెట్టసాగాడు. సరే పోయేదేముందని నేనూ ఓ చిరునవ్వు పారేస్తున్నాను."

"ఆడవాళ్ళకి బాగా స్నేహం వుందేమో."

"అబ్బే అదీలేదు. వాళ్ళు యింట్లోకి వచ్చి రెండు సంవత్సరాల పైనే అవుతున్నా ఆ ఇంట్లో వాళ్ళు మా యింటికి రావడం గాని, మా ఆవిడ అక్కడికి వెళ్ళడంగాని జరగలేదు అసలు కొంతమంది ఆడవాళ్ళు, మొగవాళ్ళు ఆఫీసులకి వెళ్ళిపోగానే వాళ్ళు నాలుగు మెతుకులు నోట్లో వేసుకుని ఇంటికి తాళం పెట్టి పెత్తనాలకి బయలు దేరుతారు. మా ఆవిడకి అలాంటివి నచ్చవు. పని ఉన్నంతసేపు చేసుకోటం, ఆ తరువాత ఏ పుస్తకాలో అల్లికలో పెట్టుకుని కూర్చోటం. బహుశ ఆ యింట్లోవాళ్ళు అలాంటి వాళ్ళేనేమో. అందుకే మాతో మాకు ఇన్నాళ్ళనించీ ఎలాంటి స్నేహంగాని, అభిప్రాయభేదాలుకాని లేకుండా, ఎవరి, మట్టుకు వాళ్ళం హాయిగా కాలక్షేపం చేస్తున్నాం.

* * *


ఆనాడు ప్రొద్దుటే నేను కాఫీ తాగుతూ వుండగా, ఆ అమ్మాయి కళ్ళంట నీళ్ళు పెట్టుకుంటూ వచ్చి మా ఆవిడని బ్రతిమాలింది. ఎవరినైనా డాక్టర్ని పిలిచి పెట్టమని తను ఫలానా అని తన పేరు మంజుల అని ఆ అమ్మాయే పరిచయం చేసుకుంది. అప్పటికి వాళ్ళ గురించి నా కసలు ఏమీ తెలియదు. ఈ మధ్య చాలా విషయాలు తెలిశాయి. దాంతో ఆయనంటే అసహ్యం వేసి, మర్యాదకయినా వెళ్ళి ఆయన్ని పలకరించటం మానేశాను." గోపాలం కంఠంలో దాచుకోలేని కాఠిన్యం, ఏవగింపు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

'బహుశ ఆయన భార్య ప్రవర్తన గురించే అయి వుంటుంది.' అనుకుంటూనే ఏమిటది? అన్నట్లు చూశాడు హరీష్.

"నేను ప్రత్యేకంగా చెప్పడం ఎందుకు? వాళ్ళు అంత విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెట్టడం చూసి మీరు గ్రహించే వుంటారు అదంతా ఎక్కడ నించి వస్తోందో?"

హరీష్‌కి మతిపోయింది. వాళ్ళని గురించి ఇతనికి ఏమీ తెలియదన్నమాట. ఎప్పుడూ వాళ్ళింటికి వెళ్ళడు, వాళ్ళతో పరిచయం అయినా ఎక్కువలేదు. మరి ఇవన్నీ ఎలా చెప్తున్నాడు. తను నిజంగా చూసినట్లు? బహుశ ఎవరి ద్వారానో విన్నాడేమో. హు, అది అంతా యదార్థానికి బోలెడు దూరంగా వుంది. వాళ్ళు వీళ్ళు చెప్పినవి విని ఒక మనిషి మీద అభిప్రాయం ఏర్పరచుకోడం ఎంత పొరబాటో తెలుసుకోడానికి ఈ ఒక్క దృష్టాంతం చాలు."

"ఏమిటి ఆలోచిస్తున్నారు? నేను అనవసరంగా ఆయన మీద అభాండాలు వేస్తున్నాననుకుంటున్నారా? అదేం లేదు. ఆయనకి జీతం కంటె పై సంపాదనే ఎక్కువనే విషయం అందరికీ తెలుసు. ప్రక్కనే వుంటూ ఆ సంగతి కాస్త ఆలస్యంగా తెలుసుకున్న వాడిని నేనొక్కడినే. పోనీ డబ్బంటే తిన్నాడు. – ఆ పనికి అడ్డంగా వున్న వాళ్ళందరికీ హాని తలపెట్టడం ఎంత ఘోరమో ఆలోచించండి. అసలు అలాంటి మనుష్యులు వుంటారనేది కూడా మన ఊహాకి అందదు. కాని ప్రత్యక్షంగా



బలము మరియు శక్తి కోసం!
క్రోకో
పంచదార
మాల్ట్
పాలు
Cadbury's
Bournvita
THE IDEAL FOOD DRINK FOR STRENGTH AND VIGOUR
బోర్న్‌విటా పోషకత్వమునకు సమున్నతమైనది.
కండరములు మరియు టిష్యూలను బలపరచుటకు ప్రోటీన్‌లు,
బలము మరియు శక్తి కోసం కార్బోహైడ్రేట్‌లు, ఎముకలను
దృఢముగా చేయుటకు ఖనిజ లవణములు మరియు ఆరోగ్యమునకు
అతి ముఖ్యమైన విటమిన్‌లు మీకు లభించును. బోర్న్‌విటా
తయారు చేసుకోవడం సులభం మరియు అది రుచిగా కూడా నుండును!
క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా
BENSONS/I-CF 23

చూస్తున్నప్పుడు.......”

“మీరు చెప్తున్నది ఒక్కటీ నా కర్థం కావటంలేదు. వాళ్ల స్థితి మీరు చెప్పిన దానికి పూర్తిగా విరుద్ధంగా వుంది. మీరు చెప్తున్న ఆడంబరాలు, అవసరానికి మించిన ఖర్చుల వాళ్లింట్లో మచ్చుకి కూడ లేవు. అసలు ఆయనకి వైద్యం చేయించడం తన వల్లకాదని, ఆయన్ని ఆస్పత్రిలో చేర్పించే ఏర్పాటు చేసి పెట్టమని ఆయన భార్య నాకు ఆనాడే చెప్పింది. పాపం ఆ మంజుల అడ్డువచ్చి, ఎంతడబ్బయినా తను ఇస్తానని నన్నే చూడమని ప్రాధేయపడింది. వాళ్ల యింట్లో పరిస్థితులు ఆ మనుష్యుల స్వభావాలు నేను అర్థం చేసుకోలేకపోయాను. ఇంట్లో డబ్బు పెత్తనమంతా భార్యదే కాబోలు, మంచం ఎక్కిన భర్త కోసం ఎక్కువ డబ్బు వృధా చేయడం ఆవిడికి ఇష్టం లేదేమో అనుకుంటూ, లోకంలో ఇలాంటి ఆడవాళ్లు కూడా వుంటారా అని ఆశ్చర్యపోయాను. అయినా ఈ మంజుల ఇక్కడెందుకుంది? ఈవిడికి డబ్బు ఎక్కడి మంచి వస్తుంది అనే విషయాలు మాత్రం నా వూహకందలేదు. బహుశ ఈ అమ్మాయి తల్లిదండ్రులు ఏ పల్లెటూరిలోనో ఉండి వుంటారు, చదువు కోసం ఈమె ఇక్కడ వుంది అని సరిపెట్టుకున్నా. ఆ తరువాత వారంరోజులకి మంజుల రెండువందల రూపాయలు నా చేతిలో పెట్టి ప్రస్తుతానికి అవి దగ్గరుంచుకోమని చెప్పింది. ఆ అమ్మాయి దగ్గర డబ్బు తీసుకోడానికి నాకు మనస్కరించలేదు. ఉద్యోగం అదీ అన్నీ వున్న ఆయన ఏమీ ఇచ్చుకోలేకపోవడం ఏమిటి అనిపించింది. ఏమో ఒకవేళ ఆయన భార్య ఇవ్వకపోతే, మొదలు పెట్టినందుకు కొన్నాళ్లు వూరికేనే ట్రీట్ చేద్దామనుకున్నాను. కానీ అవన్నీ ఆ అమ్మాయికి చెప్పలేదు. మీ మామయ్యగారికి పూర్తిగా నయం అయిన తర్వాత ఆయన దగ్గరే వసూలు చేసుకుంటానులెండి అని చెప్పాను.”

నోరు తెరుచుకుని వింటూ వుండిపోయిన గోపాలం చటుక్కున హరీష్ చేయి అందుకుని,

“ఏమిటి?..అయితే వాళ్లు మీ కింత వరకు ఫీజు ఏమీ ఇవ్వలేదు. ఐయామ్ వెరీ సారీ. తెలియక మిమ్మల్ని తీసుకు వెళ్లి అలాంటి వాళ్లకి పరిచయం చేశాను. మీరు నన్ను క్షమించాలి. అప్పటికీ వాళ్లని గురించి నా కసలు ఏమీ తెలియదు.” అన్నాడు నొచ్చుకుంటూ. సిగ్గుతో బాధతో అతను తల ఎత్తలేక పోతున్నాడు. అతని

అర్ధాంగి

అవస్థ గ్రహించిన హరీష్ ఆదరంగా అతని భుజం తట్టుతూ,

“ఫరవాలేదులెండి... .అయినా మీరేం కావాలని చేయలేదుగా. ఇంతకీ వాళ్ల మిగతా గొడవలేమిటి? మీకు ఆయనంటే అంత అసహ్యం ఎందుకు కలిగింది.” అన్నాడు.

“మా ప్రసాదరావు తమ్ముడు మూర్తి ఈ సుదర్శనంగారి ఆఫీసులోనే ఆయన చేతి క్రిందే పని చేస్తున్నాడు. అతని వల్లే ఈ సంగతులన్నీ తెలిశాయి.

“చెప్పానుగా సుదర్శనంగారు బాగా లంచాలు మేసే రకమని. ఆ అలవాటు వల్లే ప్రతి వూళ్లోను పట్టుబడి చావు దప్పినంత దాకా రావటం, చివరికి ఎలాగో వీళ్ల కాళ్లు, వాళ్లకాళ్లు పట్టుకుని ట్రాన్స్ఫరు చేయించుకోటం జరుగుతోందిట. అలాగే రెండేళ్ల క్రిందట అనుకుంటా యిక్కడికి వచ్చాడు.

ఒకసారి రుచి మరిగినవాడూ, అందులోనూ కష్టపడకుండా డబ్బు సంపాదించే మార్గం కనిపెట్టినవాడు. ఎప్పటికైనా బుద్ధి తెచ్చుకుంటాడనే మాట కల్ల. ఇక్కడికి వచ్చాక కాస్త నలుగురూ పరిచయం అయిన దాకా ఏమైనా కుదురుగా వున్నాడేమో, తరువాత మళ్లీ తన పాత ధోరణి మామూలుగా సాగించడం మొదలు పెట్టాడు. అవి రానురాను మరీ భరించలేనంత మితిమీరిపోయాయి. ఓ కాగితం మీద సంతకం కావాలంటే అతని చేతిలో మరో కాగితం పడాల్సిందే. ఫైలు తన టేబిలు మీద నుంచి కదలాలంటే తను కోరిన ముడుపు చెల్లించాల్సిందే. ఇచ్చుకోలేనివాళ్ల పాట్లు ఇంక ఆ భగవంతుడికే తెలియాలి. పదిరోజులలో కావలసిన పని పదినెలలయినా మురిగిపోతూ అలాగే వుండేది. చివరికి ఒకరిద్దరు ధైర్యం చేసి పై ఆఫీసరుకి రిపోర్టు చేశారు. అతను పిలిచి గట్టిగా అడిగేసరికి ఏమాత్రం బెదరకుండా వాళ్లు చెప్పిన దాంట్లో అబద్ధం ఏమీ లేదని ఒప్పేసుకుని, “ఉద్యోగంలో వుండగానే అవకాశాలు వచినప్పుడే నాలుగు రాళ్లు వెనకేసుకోవాలనీ, తరువాత వాళ్ల మొహం ఎవరూ చూడరనీ, ఇంత బ్రతుకూ బ్రతికి చివరికి ముసలి కాలంలో పైసా పైసాకి మొహం వాచిపోవాలనీ” ఏమిటో హితోపదేశాలు చేసి అతన్ని కూడ తన మార్గానికి లాక్కువచ్చాడు. అలవాటు లేని అతను కాస్త భయపడుతూంటే, మీకెందుకు ఆ భారం అంతా నా మీద వదిలేయండి అంటూ తను సంపాదించిన దాంట్లోనే ఆయనక్కూడ వాటా ఇవ్వడం మొదలుపెట్టాడు. ఇంకొకరితో షేర్ చెయ్యాలనే సరికి అవసరం మరీ పెరిగింది. అందుకే మామూళ్ల రేటు కూడ పెంచాడు. ఈ బాధలకి తట్టుకోలేక చాల మంది వెళ్లి మూర్తితో మొరపెట్టుకున్నారు. అతను చాల మంచివాడు. అమాయకుడు. ఎంత అమాయకుడైనా అవసరం వస్తే నీతినిజాయితీ కోసం ధైర్యంగా నిలబడగలిగే మనిషి. అయినా తనపై వాడిని ఏమీ చేయగలిగే శక్తిలేక, తనలాటి వాళ్లని పదిమందిని కూడగట్టుకుని ఈయన్నివేరే డిపార్టుమెంటుకి ట్రాన్స్ఫరు చేయించడానికి ప్రయత్నించాడు. పాపం అతని ప్రయత్నాలు ఫలించలేదు కాని, అతనూ ఆ ప్రయత్నంలో వున్నట్లు మాత్రం ఈయన గ్రహించేశాడు. మళ్లీ తన దారికి అడ్డం రాకుండా అతనికి గుణపాఠం నేర్పాలనుకున్నాడు.

తన చేతి క్రింద వున్న నలుగురిని పిలిచి ఏ సాయంత్రమో మూర్తి వంటరిగా వున్నప్పుడు కాస్త దేహశుద్ధి చేసి, తన తడాకా ఏమిటో చూపించమన్నాడుట. మీకు ఆశ్చర్యం వేస్తోంది కదూ. వినగానే నాకూ అలాగే అనిపించింది. సరే తరువాత జరిగింది కూడ వినండి. ఆ పని చేసి పెట్టడానికి తగిన ప్రతిఫలం ముందే ముట్టచెప్పేశాడేమో, మరి, దాంతో వాళ్లపీకల దాకా తాగి వెళ్లి, చీకటి పడుతూండగా మూర్తి ఎక్కడినుంచో వస్తూంటే హఠాత్తుగా చుట్టుముట్టి తమ పని కానిచ్చేసుకున్నారు. మరీ వళ్లు తెలియకుండా ఉన్నారేమో, అంచనా తప్పిమోతాదు కాస్త ఎక్కువయి మూర్తిస్పృహ తప్పి రోడ్డుమీద పడిపోయాడు. అది చూస్తూనే వాళ్లు భయపడి పారిపోయారు. చూసిన వాళ్లెవరో అతన్ని ఆ చావు బ్రతుకుల స్థితిలో తీసుకెళ్లి ఆస్పత్రిలో జేర్పించారు.”

వింటున్న హరీష్ శరీరం భయంతో జలదరించింది. అది స్పష్టంగా అతని కళ్లల్లో చూడగలిగిన గోపాలం.

“వినగానే అందరం మీలాగే హడలిపోయాం...ఆషాక్‌తోనే ఈయనికి ఈస్ట్రోక్ వచ్చింది” అన్నాడు వేదాంతిలా నవ్వుతూ.

అప్పటికి ఎలాగో శక్తితెచ్చుకొని “మరి ఆ మూర్తిగారు...” ఆవాక్యం పూర్తిచేసే ధైర్యంలేనట్లు బాధగా భయంగా గోపాలం కళ్లల్లోకి చూశాడు.

"లేదులెండి ఓనెల రోజులు ఇన్‌పేషెంటుగా ట్రీట్‌చేసి ఆస్పత్రివాళ్లు డిస్చ్ఛార్జి చేశారు. తరువాత క్రమంగా కోలుకున్నాడు. ఇప్పుడు మామూలుగా ఆఫీసుకి వెడుతున్నాడు.

"మరికేసు అది ఏమికాలేదా?"

"లేదు. మొదట్లో ఆవేశం వచ్చి, ఏమో చాలా చెయ్యాలనుకున్నారు గాని క్రమంగా అంతా సద్దుమణిగిపోయింది. అయినా అనుమానం వున్న సుదర్శనంగారు మంచం పట్టాడాయెను. ఆ శిక్షేదో ఆ భగవంతుడే వేశాడని వాళ్ళూ వూరుకున్నారు." అన్నాడు.

అంతలోనే లైట్లు ఆరిపోయాయి. న్యూస్‌రీల్ మొదలయింది.

"అయితే ఆ డబ్బంతా ఏం చేసినట్లు?" ఊరుకోలేక అడిగాడు. గోపాలం మళ్లీ—

"ఏముంది, సంపాదించినదంతా భార్య చేతిలో పోశాడేమో. ఇంక మళ్లీ ఈయనకి సంపాదించే అవకాశం వస్తుందో రాదోనని ఆవిడ ముందునుంచే జాగ్రత్తపడుతోంది."

"అంతే అయివుంటుంది లెండి. అయినా కట్టుకున్న భార్యే కొంచెం అయినా అభిమానం అనేది లేకుండా ఆయన్ని మరీ అంత హీనంగా పురుగుని చూసినట్లు చూస్తోందంటే నమ్మలేకుండా వున్నాను. అందుకే, ఆడవాళ్లు బాగా సంపాదిస్తున్న భర్త అడుగులకు మడుగు లొత్తుతూ సకలోపచారాలూ చేస్తారని, సంపాదన లేని భర్తని ఏమాత్రం లక్ష్యపెట్టక ఎగతాళి కూడ చేస్తారని— మన పెద్దలు ఏనాడో చెప్పారు.

ఎన్నో అక్రమాలు చేసి ఎంతమందినో పీడించి రెండుచేతులా సంపాదించాడు.. అయినా ఏం లాభం. కనీసం అనారోగ్య పరిస్థితిలో వున్నప్పుడయినా దానివల్ల ప్రయోజనం పొందలేకపోతున్నాడు. ఎంతమంది వుసురు పోసుకున్నాడో ఈనాడు అనుభవిస్తున్నాడు. బహుశ తను చేయించిన పని ఒక మనిషి ప్రాణం తీయబోయింది, అనే భయమే అతనిలో ఏమైనా మార్పు, పరివర్తన తీసుకొచ్చి వుండొచ్చు. చేసిన దుష్కృత్యాలన్నీ తలుచుకుని బాధతో పశ్చాత్తాపంతో రాత్రింబగళ్లు కుమిలిపోతున్నాడేమో. అందుకే మీరు చెప్పినట్లు వ్యాధి తీవ్రమైనది కాకపోయినా తగ్గుముఖం పట్టటంలేదు."

"నిజమే" చెంపని చేయి ఆన్చుకుని దీర్ఘంగా ఏదో ఆలోచిస్తూ కూర్చున్న హరీష్ ఇంకఎక్కువగా ఏమీమాట్లాడలేదు.

"ఏదో, పాపం పండి ఈ సంఘటన ఇలా ఎదురు తిరిగిందిగాని, ఈ పాతికేళ్ల నుంచీ ఎన్ని అక్రమాలు చేశాడో అతనికే జ్ఞాపకం వుండి వుండదేమో.

ఒక దగ్గరెక్కడో, క్రిందవాడు తనకు అనుకూలంగా మసులుకోలేదని అతని కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్సులో చెడ్డగా వ్రాసేశాడుట. దాంతో అతనికి రావలసిన ప్రమోషను ఆగిపోయి నానా అవస్థలు పడ్డాడుట.

మరో దగ్గర, అమాయకుడైన అసిస్టెంటుని మంచిమాటలతో బుట్టలో పెట్టి తన మీదికి వచ్చిన కేసులో అతన్ని యిరికించేశాడుట. పాపం అతను సస్పెన్షన్‌లో వుండి వుండి చివరికి ఏ ధర్మాత్ముడో సహాయం చేయగా మళ్లీ ఉద్యోగంలో చేరాడు. చెప్పాలంటే ఇలాంటి సందర్భాలు బోలెడున్నాయి. మనకి తెలిసినవే ఇన్ని వుంటే, మనదాకా రానివి ఇంకా ఎన్ని వున్నాయో ఆలోచించుకోవచ్చు."

న్యూస్‌రీల్ అయిపోయి రెగ్యులర్ షో మొదలవడంతో గోపాలం మాటలు ఆపి సినిమా చూస్తూ కూర్చున్నాడు. హరీష్ కళ్లు యాంత్రికంగా తెర మీది బొమ్మలని చూస్తున్నాయి. మనస్సు మాత్రం ఇష్టం వచ్చినట్లు పరుగులు పెడుతోంది....

"హు. నేనెంత మోసపోయాను. జాలి చూపులతో కన్నీటితో ఎదుటి మనిషి కరిగిపోయేలా చేసే సుదర్శనంగారిలో అంత భయంకర పిశాచం దాక్కుని వుందని ఒక్కసారైనా పసిగట్టలేకపోయాను. బహుశః ఆయనకీ తెలుసేమో, భార్య ఒక్కపైసా అయినా విదల్చదని. అందుకే కానీ ఖర్చు అక్కర్లేకుండా జబ్బు నయం చేసేసుకోడానికి నన్ను తీయటి మాటలతో చల్లటి చూపులతో మంచి చేసుకుంటున్నాడు. ఇదివరకంటే ఆయన సంగతులేమీ తెలియవు కాబట్టి ఆ అభిమానం అంతా ఆయన హృదయంలోంచి పుట్టుకువచ్చిందే అనుకున్నాను. ఇంక ఇప్పుడు ఆయన కల్లబొల్లి కబుర్లు, కురిపిస్తున్న ఆదరాభిమానాలు నిజం అని నమ్ముతానా? అలాంటి వ్యక్తికి దయదలచి చికిత్స చేయడం, మళ్లీ ఆయన మామూలుగా లేచి మనిషిలా బ్రతకగలిగేలా చేయడం, కేవలం పాముకి పాలుపోసి పెంచినట్లే— సాధ్యమైనంత త్వరలో, త్వరలో ఏమిటి వెంటనే రేపటినుంచే ఆయన పరిచయాన్ని వదులుకుంటాను, మందులివ్వడం మానేస్తాను. కారణం ఏమిటి అని అడిగితే ఎవ్వరికీ ఎలాంటి అనుమానం రాకుండా, ఇంక ఆయన వ్యాధి బాగుచేసే శక్తి నాకు లేదని చెప్పేస్తాను. చికిత్సకు లొంగదని తెలియగానే ఆ జానకమ్మగారు మరింకో డాక్టరుకి కూడ చూపించదు. అలాగే మంచంలో తీసుకుంటూ, చేసిన పాపాలన్నీ తీరుబడిగా తలుచుకుంటూ, చేతనైతే పశ్చాత్తాప పడుతూ కుళ్లి కుళ్లి ఏడుస్తూ ఏదో ఒకనాడు కన్ను మూస్తాడు"

"తప్పుకాదూ!" అంతరాత్మ మందలించింది. "ఆయన పాపాలకి తప్పులకి శిక్ష విధించే అధికారం నీకెవరిచ్చారు? ప్రతి మనిషిలోనూ ఏవో లోపాలు వుంటూనే వుంటాయి. వాటిని చూసీచూడనట్లు వదిలేసి, ఈ భూమి మీద బ్రతికిన నాలుగు రోజులు మంచిగా వుండడానికే ప్రయత్నించాలి. అందులో నువ్వు డాక్టరువి. ఎదుటి మనిషి గుణగణాలతోటి, కలిమిలేములతోటి నీకేమీ సంబంధం ఉండకూడదు. నీ దగ్గరికి వచ్చినవాడికి నీ చేతనైన సహాయం చేయడం ఒక్కటే నీ ధర్మం. శత్రువులైనా ప్రాణదానం చేయాలనే నీ పవిత్రమైన కర్తవ్యాన్ని ఎలాంటి పరిస్థితులలోనూ విస్మరించరాదు. అలాంటిది ఆయన ఎప్పుడో, ఎవరికో, ఏదో చేశాడని నువ్వు కక్ష సాధిస్తూ శిక్ష విధించాలనుకోడం ఎంత మూర్ఖత్వమో చూడు. ఇంకా చెప్పాలంటే నీదే అమానుషం........"

"వద్దు వద్దు. ఇంక చెప్పకు. నేను వినలేను." మనస్సు రెండు చెవులూ మూసుకుంది. "ఇందాక పొరబాటు పడిన మాట నిజమే. ఇప్పుడు నీ హితోపదేశంతో నాకళ్లు తెరుచుకున్నాయి. ఆయన వ్యక్తిగత జీవితంతో నాకెలాంటి జోక్యమూ లేదు. మా యిద్దరి మధ్యా వుండే అనుబంధం కేవలం ఒక రోగికీ డాక్టరుకీ మధ్య వుండవలసిన పరిచయం మాత్రమే. అంతకన్న ఆయన విషయమై నేనేమీ ఆలోచించను. ఇంక ఆయన్ని వదిలిపెట్టను. నా శక్తి వంచన లేకుండా ఆయనకి వైద్యసహాయం చేస్తాను." మనస్సులోనే ప్రతిజ్ఞ చేసుకున్న హరీష్ ఒక్కసారి హాయిగా నిశ్చింతగా వూపిరి పీల్చుకున్నాడు. తెర మీద నడుస్తున్న కథ వేపు దృష్టి మరల్చి సర్దుకు కూర్చున్నాడు ఏకాగ్రత కోసం ప్రయత్నం చేస్తూ. చటుక్కున ఏదో సమయం చూసుకుని అతనికి తెలియకుండానే అతని మనసు కట్టు త్రాళ్లు తెంచేసుకుని తన దారిన తను పరుగులెత్తింది...

(సశేషం)

మోహన్ రామ్

అపసరణ సిద్ధాంత స్వరూపం

[ద్రావిడోద్యమాలని పరిశీలిస్తూ శ్రీ మోహన్‌రామ్ రాసిన వ్యాసాలలో ఇది చివరిది. ఈవ్యాసాలు న్యూఢిల్లీనుంచి వెలువడే 'మెయిన్ స్ట్రీమ్' వారపత్రికలో ఇంతకు ముందు వెలువడ్డాయి. వారి అనుమతితో ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులకి అంద చేస్తున్నాము.]

రాజకీయాలలో, ఆదర్శాలలో ద్రా.ము క. కన్నా తక్కువ బాధ్యతతో ప్రవర్తించే పార్టీ లేదేమో— అసలు ఆదర్శాల విషయంలో సంపూర్ణ స్వాతంత్ర్యమే ఈ పార్టీ బలమనిపిస్తుంది లేకపోయినట్లయితే ఒక చీలిక వర్గం ఒక మహోద్యమంగా ఎలా మారిందో చెప్పటం కష్టం.

ద్రా. ము. క. బ్రాహ్మణద్వేషం ప్రధానాశయంగా కల పార్టీగా ప్రారంభం అయింది. కాని,1957, 1962ఎన్నికలలో బ్రాహ్మణ వోటర్లు దీనిపట్ల చూపిన విశ్వాసం నేడెవరూ చూపలేదనవచ్చు. ఈపార్టీ నాయకులు మహమ్మదీయులనీ, క్రైస్తవులనీ చాలాసార్లు అవమానపరచారు. అయినా ముస్లింలీగ్, కాథలిక్ నాయకులు ద్రా. ము. క. నికే వోట్లు వెయ్యమని ఉద్ఘాటించారు. ద్రా. ము.క. తనూ ఒక సోషలిస్టు పార్టీనే అని చెప్పుకుంటూ ఉన్నా దాని ఆశయాలూ, ఆదర్శాలూ స్వతంత్ర పార్టీకే దగ్గరగా ఉంటాయి. సాధారణంగా ఆదరింపబడే సాంఘిక నైతిక విలువలన్నిటినీ ద్రా. ము. క. ఖండిస్తూనే అస్పష్టవాదులతో పొత్తు కలపటానికి వెనుదియ్యలేదు.

అందుకనే, ద్రా. ము. క. నాయకులు 'ద్రావిడ నాడు' సిద్ధాంతం విషయంలోనూ వెనుకంజ వేస్తున్నారంటే ఆశ్చర్యం లేదు. వోట్లసంఖ్య పెరుగుతుందను కున్నప్పుడెల్లా ఈవిషయంలో వారుకొంచెం వెనుకాడిన మాట నిజం.

ఇక తక్కిన విషయాలలోనూ ద్రా.ము.క. నిశితమయిన ఆలోచనా శక్తిని ప్రదర్శించ లేదు. పార్టీ ఆర్థిక నిపుణులు ఉత్తర భారత దేశం వ్యాపారులు దక్షిణాదివారి రక్తం పీల్చేస్తున్నారని చెప్తారు కాని నేటి వరకూ ప్రణాళికలని గురించి స్పష్టంగా తమ అభిప్రాయాలేమిటో చెప్పలేదు. ఒక సారి శ్రీ అన్నాదురయి తమిళనాడుకి రూ. 1000 కోట్ల ప్రణాళిక కావాలన్నప్పుడు శ్రీ సి. సుబ్రమణ్యం, ఆయన (అన్నాదురయి) గనుక రూ. 1000 కోట్ల ప్రణాళిక నిర్మాణం తెలుప గలిగితే తాము రాజీనామా ఇస్తానన్నారు. ఆయన సవాలుని శ్రీ అన్నాదురయి స్వీకరించలేదు. వామ పక్షం అని చెప్పుకునే పార్టీవారు సారి శ్రామికుల వైపూ, రైతుకూలీల వైపూ మాట్లాడుతారని అనుకోవచ్చు. వారిని కమ్యూనిస్టులు ఏ ఉద్యమంలో చేరమని కోరినా అంగీకరించ లేదు. ఒక్క ధరల పెరుగుదల విషయంలో తప్ప మరెందులోనూ కలుగజేసుకోలేదు. 'రూపాయికి మూడు పళ్ల బియ్యం' ఇప్పిస్తామని మాట ఇచ్చారు. అయితే యీ మాట ఎలా నిలబెట్టుకుంటారని అడిగితే అన్ని పక్షాల వారూ కలిసి ఒక కమిటీ ఏర్పరచాలని మాత్రం అన్నారు.

ద్రా. ము. క. తను సామ్రాజ్యవాదుల శత్రువునని చెప్పుకుంటుంది. అసలు ఈ పార్టీ సామ్రాజ్యవాదుల వల్లనే జన్మించింది. కాబట్టి ఈప్రచారం హాస్యాస్పదంగానే ఉంటుంది. మొదటి రోజుల్లో ద్రా. ము. క. నికి విదేశ విధానం అంటూ ఉండేదికాదు. కమ్యూనిస్టు ద్వేషంతప్ప. 1957లో ఈపార్టీ నాయకులు బహిరంగంగా, కాశ్మీరుమీద భారత దేశానికి అధికారం లేదనీ, ఆ రాష్ట్రం పాకిస్తాన్‌కి వెళ్లాలనీ ఉపన్యాసాలలో చెప్పారు ఈ మధ్య ద్రా. ము క. నెహ్రూని ఎదిరిస్తూ వచ్చిన కాంగ్రెసు నాయకులకి దగ్గరగా జరుగుతూ వచ్చింది. ఉత్తర బొంబాయి ఎన్నికలలో శ్రీకృష్ణమీనన్ ద్రావిడుడు కాబట్టి ఆయనని బలపరుస్తామని చెప్పిన ద్రా. ము. క. త్వరలోనే తటస్థవైఖరిని అవలంబించి, చివరికి శ్రీ కృపలానీనే బలపరిచింది.

అందుకనే ద్రా. ము. క. 'ద్రావిడ నాడు' అంటే ఏమిటో స్పష్టంగా ఆలోచించలేదన్నా ఆశ్చర్యంలేదు. 1944లో బయటపడిన ద్రావిడనాడు కోరిక ఇంకా శ్రీ అన్నాదురయి భావనలో ఒక కల్పనగానే ఉండిపోయింది. మొదట్లో అది సంయుక్త మద్రాసు రాష్ట్రం; తర్వాత తమిళనాడు, కేరళ, ఆంధ్ర, కర్ణాటక ప్రదేశాలనీ ద్రావిడ నాడులో చేర్చాలన్నారు. ఈ ప్రాంతాల వారంతా ద్రావిడ సంస్కృతికి చెందినవారని. కాని ఏడు సంవత్సరాలక్రితం ఈ రచయిత అన్నాదురయిని 'గోండ్', 'బ్రాహుయి' మొదలయిన భాషలు మాట్లాడేవారిని సయితం ద్రావిడనాడులో చేర్చుకుంటారా అని అడిగినప్పుడు ఆయన సరయిన సమాధానం ఇవ్వలేదు. అటువంటి భాషలు, ద్రావిడ భాషలు ఉన్న సంగతి ఆయనకి తెలియదనిపించింది.

'ద్రావిడ'పదానికి సరయిన అర్థంచెప్పటం కష్టం. ద్రా. ము. క. మేధావులకి ఈపని ఇంకా కష్టం. వీరు చదువుకున్న సిద్ధాంతాలు చాలా నేటి చరిత్రకారులు అంగీకరించేవికావు.

ద్రా. ము. క. తన మూల సిద్ధాంతాన్ని కొంచెం మార్చి 'జాతి'ని ఆధారంగా తీసుకుని ద్రావిడనాడు నిర్మించాలంటున్నది. కాని 'జాతి'వాదాలలో ఎన్ని లోపాలున్నాయో గ్రహించినట్లు కనిపించదు. 'ఆర్యుల'నబడే వారు 'ద్రావిడు' లనబడేవారూ కూడా ఒకే (కాకసాయిడ్) మూలజాతికిచెందినవారన్న విషయాన్ని వారు పట్టించుకోరు. మంగోలాయిడ్, ఆస్ట్రలాయిడ్, నిగ్రాయిడ్ జాతుల వంటి విభాగాలు చాలా ఈదేశంలో ఉన్నాయని వారు గుర్తించినట్లు తోచదు. కాని, దక్షిణదేశంలో ప్రత్యేకంగా తమిళనాడులో బ్రాహ్మణులందరూమాత్రం ఆర్యులంటారు.

ద్రావిడనాడు తమ లక్ష్యం అయినప్పుడు ద్రా. ము. క. నాయకులు తమ లక్ష్య సిద్ధికోసం ఎంత తీవ్రంగా కృషి చేస్తున్నారు? నాలుగు దక్షిణాది రాష్ట్రాలూ ఒకటి కావాలనేవారు కేరళ ఆంధ్ర రాష్ట్రాల లోని ప్రాంతాలుకొన్ని తమిళనాడులో కలవాలని ఎందుకు అల్లరి చేస్తున్నట్లు? నిజం చెప్పాలంటే ద్రా. ము. క. నాయకత్వం తమిళ దురభిమానం ఆధారంగా కలది మాత్రమేకాని తక్కిన దక్షిణ భాషలపట్ల అభిమానం కలది కాదు. అభాషలుమాట్లాడే

ప్రాంతాలలో వారికి అంత పలుకుబడిలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు కర్మాగారం కావాలనికాని, మైసూరులో పెట్రోలు రిఫైనరీ కావాలనికాని ద్రా. ము. క. ప్రచారం చెయ్యటంలేదు. ఒకసారిమాత్రం శ్రీ అన్నాదురయి ఆచార్య వినోబాభావేతో భారత దేశంలో ఫెడరేషన్ ఏర్పరిస్తే తను అంగీకరిస్తానన్నారు.

'ద్రావిడనాడు' అంటే 'తమిళనాడు' అన్న సంగతి బయటపడిపోయింది. శ్రీ రామస్వామినాయకర్‌గారి ద్రావిడకజగం కోరినది కూడా ఇదే. కాని, ద్రా. ము. క. నాయకులు స్వతంత్ర 'తమిళనాడు' నిలవలేదని నమ్ముతున్నారు. నమ్ముతూనే తమ అనుచరులతో 'ద్రావిడనాడు' అవతరించటానికి సిద్ధంగా ఉందని చెప్తున్నారు.

మరి ద్రావిడనాడు అనే భావం ఇంత అస్పష్టంగా ఉండీ కూడా ఇందరి ఊహలలో ఎలా పాతుకుపోయింది? ఈప్రశ్నకి సమాధానం కావాలంటే సాధారణంగా ద్రా.ము.క.న్ని బలపరచే వ్యక్తుల మనస్సుని అర్థం చేసుకోనటం అవసరం.

తక్కిన ఫాసిస్టు పార్టీలకి మల్లేనే ద్రా. ము. క. నికి ఒక ప్రత్యేకవర్గం వారి ప్రోత్సాహం అంటూలేదు. సంఘ శత్రువుల నుంచి, నిస్పృహ చెందినవారి దాకా ఈ పార్టీలో చూడవచ్చు. ప్రారంభంలో ద్రా. ము. క. విద్యార్థులకి, మధ్యతరగతిలో కింది వారికి మాత్రం పరిమితం అయిఉండేది.

అపసరణ

న్యూనతా భావం

తమిళ మధ్య తరగతులవారిని కొంత కాలంగా ఒక న్యూనతాభావం ఆవరించింది. హిందీని దక్షిణ ప్రాంతాలవారిమీద బలవంతంగా రుద్దుదామనే విధానం దీనికి ముఖ్య కారణం. వేరేస్వతంత్రరాజ్యం లేకపోతే తమకి భవిష్యత్తు లేదనే భయం చాలామందికి కలిగిందంటే, అది కేవలం తిండిగుడ్డల అవసరం మీద ఆధారపడిన భయమే. చాలాకాలంగా కేంద్రంలో, సంయుక్త మద్రాసురాష్ట్రంలో తమిళులదే ఉద్యోగాలలో పైచేయిగాఉండేది. ఇంగ్లీషు భాషపోయి, హిందీ అధికారభాషగా వస్తే ఈ ఆధిక్యం తగ్గుతుందనే భయం ఎందరో తమిళులని ద్రా. ము. క. అభిమానులుగా చేసింది. హిందీ ద్రా. ము. క.కి తోడ్పడినట్లుగా మరేదీ దానికి తోడ్పడలేదు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడేముందు సంయుక్త రాష్ట్రంలోని ఉద్యోగాలలో తమిళులే ఎక్కువగాఉండేవారు. విడిపోయిన తర్వాత మద్రాసు రాష్ట్రం ప్రాముఖ్యత తగ్గిపోయింది. మలబారు, దక్షిణ కెనరాపోయినతర్వాత మద్రాసు స్వరూపం బాగా మారిపోయింది. ఈ విషయాలన్నీ మామూలు ద్రా. ము. క. అభిమాని న్యూనతాభావాన్ని రెచ్చగొడ్తాయి. తమిళుల ఆధిక్యతకి పోటీ, ఉద్యోగాలలోనే కాక వ్యాపారంలో కూడా వచ్చేసింది.


దీనికితోడు బర్మాలో, సిలోన్‌లో తమిళులని హింసించి అక్కడినుంచి వెళ్ళగొట్టారు. విదేశాలలో నివసించే తమిళులు సాధారణంగా అక్కడివారితో కలిసిపోయేవారు కాదు. నేడు కూడా ద్రా. ము. క. నికి మలేసియా, సిలోన్‌లలో కొన్నిచోట్ల పలుకుబడి ఉంది. ఆ ప్రదేశాలనుంచి పారిపోయి వచ్చిన తమిళులందరూ మద్రాసురాష్ట్రంలోని ద్రా. ము. క. ప్రచారాలకి తేలికగా లొంగిపోతారు.

ప్రాంతీయ పత్రికవర్గాలు పైకివస్తున్నప్పుడు, వచ్చినప్పుడు అంతకుముందు పాతుకుపోయిన వర్గాలతో పేచీలు రావటంలో ఆశ్చర్యంలేదు. అందులోనూ, ఈ వర్గాలు అఖిల భారత ప్రాముఖ్యత కలిగిన వారయినప్పుడు ఈ పేచీలు ప్రాంతీయ భాషాభిమానాల స్వరూపాలు ధరిస్తాయి.

పై వ్యాఖ్య ఎంతవరకూ సరయినదో ముందు ముందు పరిశీలన వల్లనే తెలియగలదు.

నిరాశ: విద్యార్థులు

ఒక తరం వారు ఒక రకం కారణాలవల్ల ద్రా. ము. క. ప్రచారానికి లొంగిపోతే, విద్యార్థులు, ఆ తర్వాతి తరంవారు మరోక రకం కారణాలవల్ల ద్రా. ము. క. ప్రచారాన్ని స్వీకరించారు. ఈ తరంవారు అధికంగా విద్యార్థులు. వీరికి జాతీయ నాయకులపట్ల విశ్వాసం పోయింది. తమమీద తమకే విశ్వాసం పోయింది. ప్రత్యేకమయిన పథకం ఒకటి లేకపోవటంచేత వారిలో దాగి ఉన్న ఉత్సాహం, శక్తి—వీటికి పోషణలేక వారిని ఒక విధమయిన నిరాశ ఆవరించింది. స్వాతంత్ర్యానికి పూర్వం విద్యార్థులకి స్వతంత్రోద్యమం జాతీయలక్ష్యం ఇవ్వగలిగింది. ఎంతోమంది కాంగ్రెసు నాయకులు స్కూలు, కాలేజి వదిలి వచ్చినవారేకదా! స్వాతంత్ర్యం వచ్చినతర్వాత విద్యార్థులు చాలా మంది నిరాశకి లోనయ్యారు. ఆంధ్ర, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్టులు కొంత దాకా విద్యార్థులని కూడ గట్టుకో గలిగారు. వారిలో 'చరిత్రలో పాల్గొంటున్నా' మనే భావాన్ని కలగచెయ్యగలిగారు. వారందరినీ ఎడమవైపుకి జరిపారు. సోషలిస్టు దృక్పథం కలిగించారు. తమిళనాడులో కమ్యూనిస్టుపార్టీ దానిని సాధించలేక



పోయింది కాంగ్రెసు సాధించలేక పోయినట్లే.

ఎటుచూసినా నిరాశ, నిరాధార పరిస్థితులు విద్యార్థులని బాగా నిరుత్సాహ పరిచాయి. ఈ నిరుత్సాహంతోబాటు మనోక్లేశం కూడా ఏర్పడి, వారు అన్నిటి మీదా విశ్వాసాన్ని కోల్పోవటం జరిగింది. జరుగుతోంది. అందుకనే తమిళనాడులో ద్రా. ము. క. విద్యార్థులకి మానసికంగా ఒక ఆధారం కల్పించ గలుగుతోంది. సమాజంలో తమకీ స్థానం ఉందనేభావం కల్పించగలుగుతోంది. ద్రా. ము. క. ఉద్యమంలో చేరిన వారికి అన్నీ ఫలించే అవకాశాలుగానే ఉంటాయి కాని వారికి పెద్ద బాధ్యతలంటూ ఉండవు. కమ్యూనిస్టుపార్టీ విషయంవేరు. ఇందులో చేరిన వారికి అన్నీ బాధ్యతలే కాని ఫలితాలు అధికంగా ఉన్నట్లు కనిపించవు. ద్రా. ము. క. లో చేరిన విద్యార్థికి ఈ రకం బాధ్యతా రహితమయిన అనుభూతి కలగటమేకాక ఉద్యోగాల అన్వేషణ కూడా తేలిక అవుతుంది. ఎందుచేతనంటే, ప్రస్తుత ప్రభుత్వం కుల, భాషీతత్వాలకి మంచి ప్రాముఖ్యత ఇస్తున్నది.

ఆర్థిక దుస్థితి, పేదరికం, వీటిని ద్రా. ము. క. బాగా వినియోగించుకుంది. హిందీపట్ల భయం ఈ పార్టీ అభివృద్ధికి విపరీతంగా తోడ్పడింది తమిళభాషా దురభిమానం ఉత్తర దేశంలో ఉన్న హిందీ భాషా దురభిమానానికి సమాధానం మాత్రమే. ద్రా. ము. క. నాయకుల ధోరణి అంత ఉజ్వలంగా కనిపించదు. కాని, ఆత్మవంచనలో వారిని మించినవారు లేరు. ప్రతి విషయానికీ పెద్ద వంచలనం తీసుకు రాగలవారు. నోటిమాట పెద్ద ప్రదర్శనలు—ఇవి ప్రపంచం అంతటా ఫాసిస్టులు వాడే ఆయుధమే. ఈ ఆయుధాన్ని ద్రా. ము. క. ఆశ్చర్యకరమయిన ఫలితాలు సాధించటానికి వాడుకుంది. ద్రా. ము. క. నాయకుల మిథ్యా పాండిత్యం వారి సాధారణ అనుచరులని చకితులని చేసి వేస్తుంది. అసత్య ప్రకటనలు, చరిత్ర దుర్వ్యాఖ్యానాలు, 'సగం నిజాలు', అబద్ధాలు రాజకీయ ప్రతిభ కింద చెలామణి అవుతున్నాయి. ద్రా. ము. క. ఒక ఉద్యమం. దీని స్వరూపం విప్లవాత్మకం, లక్ష్యం తిరోగమన ప్రధానం; స్వభావం నియంతృత్వం ముఖ్యంగా కలది. ఇది చరిత్రలో ఏదో గతకాలానికి చెందటానికి ప్రయత్నిస్తున్నది.

(అయిపోయింది) ●

మూలం. రామచంద్ర ఠాకూర్

ఆమ్రపాలి

అనువాదం ఆకెళ్ల సీతారామం

జరిగినకథ

ఆమ్రపాలి అందచందాలను గురించి విన్న మగధరాజా బింబిసారుడు ఆమె వెలాగైనా తన దాన్ని చేసుకోవాలనే ఉద్దేశ్యంతో వైశాలీ నగరంలో నృత్తశాల సూత్రధారుడుగా ప్రవేశిస్తాడు. రేవా ఆదేశానుసారం పాలి భవనంలో ప్రవేశించి ఆమె దృష్టిని ఆకర్షిస్తాడు. బింబిసారుడు నేర్పుతో ఆచెందుడివి, పాలిని ఆపదనుంచి తప్పిస్తాడు. పాలి, బింబిసారులు ఉద్యానవనంలో కల్సుకుంటూరు. ఇరువురిహృదయాలలో ప్రేమ అంకురిస్తుంది. పాలి, బింబిసారుల హస్తాల్ని పరీక్షించి కోర్కెలు నెరవేరుతాయని చెప్తాడు వేదాంతి. అభిరాముడు వేదాంతిని గౌతమునివద్దకు తీసికెళ్తాడు. తననిగురించి అడిగిన పాలికి అప్పటికప్పుడు తానేమీ చెప్పలేనని సమాధానమిస్తాడు బింబిసారుడు.

11

పాలి మండి పడింది. అకస్మాత్తుగా లేచి నిలబడింది. బింబిసారుడూ లేచాడు—అతనికి పాలికళ్లల్లో భయంకరమైన గ్లాని, స్వాభిమానమూ కన్పిస్తున్నాయి. 'అతిథీ, నేను లిచ్ఛవీయను. లిచ్ఛవీయ అయిన ఆమ్రపాలి తన నామానికి కళంకం అంటించదు. నాకు నీమీద విశ్వాసం ఉందా లేదా అని అడుగుతున్నావు. అయితే విను, నాకు నీమీద విశ్వాసంలేదు..... ఇలా అని ఆమె వేగంగా వెళ్లిపోయింది. ఆమెమనస్సు ఖండఖండాలవుతోంది. విశ్వసించడానికి యోగ్యురాలను కానని ఆమెకు స్పష్టంగా అనిపిస్తోంది.

కింకర్తవ్య విమూఢుడైన బింబిసారుడు ఆమెవైపు చూస్తున్నాడు. అతనిహృదయం తీవ్రమైన వేదనతో కలవర పడుతోంది. పాలి వెనక్కి చూడకుండానే తన శయనాగారంవైపు వెళ్లిపోయింది. ఆమెకళ్లల్లో అశ్రువులున్నాయి.

* * *

సుధీరుని కళ్లనుండి అశ్రువులు జారుతున్నాయి. కొందరు స్నేహితులు అతని దగ్గర నిలబడి కిల కిల నవ్వుతున్నారు. ఇద్దరు ముగ్గురు మిత్రుల చేతులలో అలవాటు వశంచేత మదిరా పాత్రలు వూగుతున్నాయి. అనేక మంది చేతులలో మిఠాయి పలుకులున్నాయి. వాళ్లల్లో చాలా మంది అతనిలాగే ప్రేమకోసం పిచ్చివాళ్లయ్యారు ఒకానొకడు తెలివితో సుధీరునితో 'మధురమైన' వేడుక జరుపుతున్నాడు. ఈ వినోదానికి ఏకమాత్రాధారం పాలి. వైశాలికి వరిగ మధ్యగా పణ్యగృహం[1] ఉంది. దాని సప్తఖండ ప్రాసారంలోని ఏడవఖండంలో సంస్థాధ్యక్షుని'[2] కుమారుడు శౌనకుడు ఈ స్నేహిత బృందాన్ని పోగుచేశాడు. వివాహితుడైనా అతని మనస్సు పాలికోసం ఎప్పుడూ క్రిందు మీద అవుతూంటుంది. పాలి మాటలు వినడం అతనికి సుఖంగా ఉంటుంది. పాలికోసం ఉన్మత్తులయ్యే వాళ్లల్లో సుధీరుని మించినవాళ్లు లేరని అతనికితెలుసు కాబట్టి అతడు సుధీరుడితో స్నేహం చేశాడు. అచిరకాలంలోనే అతనికి ఆప్త మిత్రుడయ్యాడు. సుధీరుడు ఎల్లప్పుడూ పాలిని గురించి ప్రసంగిస్తూ ఉంటాడు. శౌనకుడు అదివిని సంతుష్టి పడుతూ ఉంటాడు.

నేడు సుధీరుడు కాకుండా అతని ఇతర మిత్రులు పాలిని గురించి ఆరంభించారు. ఒకడు సుధీరుని ప్రేమను గురించి తప్పుగా విమర్శించాడు. అయితే నేమి? మరొకడు వెంటనే సుధీరుని వెక్కి వెక్కిరించాడు మోసగాడనీ అతణ్ణి బలపరచడు. కౌశికుడు, గోవిందుడు అను ఇద్దరు వినోదప్రియులైన వ్యక్తులు సుధీరునితో 'పీక్కుపోయి, గౌరవం పెంపొందించు' అను అర్థమిచ్చే శ్లేషపూరితమైన వాక్యాలు పలకసాగారు. ఒకడు భూషిస్తూ ఉంటే ఇంకొకడు దూషిస్తున్నాడు. వివాదం చరమస్థాయి నందుకొంది. సుధీరుడి హృదయం తన స్థానంలోలేదు. అతని మెదడుకు నిషా పూర్తిగా ఎక్కిఉంది. అతడు ప్రకటంగా తన్ను గురించి, పాలిని గురించి ప్రసంగింపసాగాడు. మాట్లాడుతున్నప్పుడు అతడు తన అజ్ఞానానికి మెల్లగా నవ్వుకోసాగాడు. కళ్లవెంబడి నీరు కారేలాగ అతడునవ్వాడు. ఉపాటిదానికి ఆ యువక మిత్రులు సంతోషించేవాళ్లు కారు. వాళ్లు సుధీరుణ్ణి ఇంకా ప్రోత్సహించారు. గోవిందుడు మద్య పాత్రనంతా ఒక్కసారిగా త్రాగేసి అన్నాడు—

'ఇదంతా సరేకాని సుధీరా, నీవు ఆనాడు సంథాగార సమీపంలో పాలిరథం ముందు ఎందుకు పడుకోలేదు? పాలితనంత తానే ఆగి ఉండేది.'

'నీవూ మాట్లాడ వేమిటి గోవిందా?...' అని కౌశికుడు అగ్నిలో వెయ్యివేసి, 'అరే, పాలి రథం సమీపించేలోపునే అతనికి తెలివి తప్పుతుంది. ఆమెతో మాట్లాడడం ఎలాగ? అవును, నన్ను వెంట తీసుకుపోతే ఆటంకం ఉండదు ఇతనికి తెలివి తప్పితే నేను ఆమెతో మాట్లాడ తాను..... ఈ మాత్రం స్నేహధర్మాన్ని పాటించడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటాను' అంటూ అతడు సురాభాండాన్ని నోటికి తగిలించాడు. అంతా ఒక్కసారిగా నవ్వారు. గోవిందుని మీద మదిరాప్రభావం గాఢమవుతోంది. కృత్రిమ క్రోధం చూపించి అతడన్నాడు— 'అంటే కష్టం సుధీరుడు పడతాడు, సుఖం సుధీరుడు పొందుతాడు, పాలితో ప్రేమాలాపాలాడి ఆమె మనస్సు నీవు చూరగొంటావా? ఇదెన్నటికీ కాదు.'

.....'ఓరి గోవిందా, నీకు పరిహాసంగా ఉంది! కాని అక్కడ సుధీరుని గుండె తరుక్కుపోతోంది' అని ఎవడో హెచ్చరించాడు

'ఇతన్నిగుండె తరుక్కుపోతె ఇక్కడెం కాను

---

1. పచ్చియిటికలతో కట్టబడిన ఒక పెద్ద బజారు. దానికి నలువైపులా దుకాణాలు ఉంటాయి.

2 వ్యాపారవృత్తికి అధ్యక్షుడు.

ష్టో. నీ చెంప్పు [illegible] గుండెదడ చూడు— 'పాలీ, పాలీ, నా పాలీ' అని అంటున్నదా లేదా?'...నిషాలో గోవిందుడికి తెలివి తప్పుతోంది. మనస్సులో దాగియున్న మాటలు వెలువడసాగాయి. గోవిందుని ముఖమూ, అతని స్వేచ్ఛా సమీపంలో నిలబడ్డ మద్యనిషేధం పొందిన యువకుల్ని కూడా ప్రభావితులుగా చేసింది.

'పాలిని గురించి ఇంకేమీ చెప్పకు. ఆమె నాకు సంబంధిని.'

'హరీ మనక్షేత్రా, నీకు సంబంధిని సోదరి అవుతుంది. అందుచేత ఆమెను వివాహ మొదటి ప్రధానం నాది.'

'ఇదేం మూర్ఖుడివి సంపత్తి [illegible] కొన్నావా? ఎవని దృష్టి మొదటపడితే వారి దానికి యజమాని అవడానికి?' అని శౌనకు డన్నాడు.

'కాకా, పాలిని వివాహమాడడమంటే ఎవరికైనా ఆకాశ పాతాళాలను ఏకం చేయడమే అవుతుంది.' అని గోవిందుడు మళ్లీ తన వణుకుతున్న వేళ్లను మీసం మీద తిప్పుతూ అన్నాడు.

ఆ సమయంలోనే 'ఎవడన్నాడు?', 'ఎట్లా?' 'నీకేమ్మైనా మత్తెక్కిందా, గోవిందా?'


పాలిని [illegible]

'ఎప్పుడు?' అని ఒకను నిలదీస్తూ అడిగాడు.

'నా [illegible]....నిశాగమనంతరం పాలి [illegible] వేషమ్ని ధరించి నా శయనాగారానికి వచ్చింది.....'

[illegible] గోవిందుడు చెప్పసాగాడు— [illegible] వస్త్రాన్ని ధరించి, [illegible] సిగ్గువరకే [illegible] పాలి నా కళ్ళకు [illegible].....'

[illegible] యువకుల నోటినుండి



మాడవుకదా?' అని శౌనకుడు నవ్వుతూ అడిగాడు.

'ఎవరి సోదరి వివాహమాడడు?' అని గోవిందుడు జవాబుగా అడిగాడు.

'మూర్ఖుడా, కృత్రిమ సోదరికోసం వది ప్రధానాలు అవుతాయి.'

'అవునవును. మొదటి ప్రధానం నాది' అని గోవిందుడు స్వేచ్ఛగా వదరసాగాడు.

'ఓరీ' మొదటి ప్రధానం మధీరుడిదే కావాలి' అని ఒకడన్నాడు.

'మధీరుడికి పాలపండ్లు రాక పూర్వం నుండీ గోవిందుడు పాలిని చూస్తూ వస్తున్నాడు' అని గోవిందుడు మూగుమీసాలు మరివెట్టి చెప్పాడు—

'నిజం చెప్పు' అను వేరు వేరు ఘోర నినాదాలు ఒక్కసారిగా యువకులందరి నోళ్లనుండీ వెలువడ్డాయి. పాలికి వివాహం కాజాలదన్న విషయాన్ని విని ప్రేమికు లందరూ ఒక్కసారిగా ఉలికిపడ్డారు.

'ఎందువలన?' అని అందరూ శాంతిం చిన వెనక అడిగాడు.

'ఎందువలన?' అని గోవిందుడు కళ్ళు పెద్దవిచేసి శౌనకుణ్ణి అడిగి ఇలా చెప్ప సాగాడు—'ఎందుచేతనంటే, నేను నిన్ననే పాలిని పెళ్ళాడాను.'

'ఆ.....' అందరి కంఠాలనుండీ ప్రాణాలు వెలివడ్డట్టయ్యాయి.

'అవునవును. నిన్న అర్ధరాత్రి, నిన్న కంపనం వెలువడింది.

'మెల్లగా నేను పాలి దగ్గర కూర్చున్నాను.'

'నే నప్పుడు పాలి చేతులు పట్టుకున్నాను. ఆమెను [illegible].....'

'లేదు, లేదు.....' అని ఏడుస్తున్న యువకుడు బిగ్గరగా కేక వేశాడు.

'శాంతం, శాంతం, భట్టీ' అని మనక్షేత్రు డన్నాడు.

'అప్పుడేమైంది గోవిందా? అప్పుడు..?'

'అప్పుడా?' గోవిందుడు పకపక నవ్వి అన్నాడు—

'ఏం జరగాల్నా అప్పుడు జరగవలసిందే జరి

గింది. నే నామె అధరామృతాన్ని తాగాను. ఇంకా......'

'నోరు మూసుకో చండాలుడా, నోరు మూసుకో!'

వధ్యాగృహమంతా కంపించింది. సుధీరుడు గర్జించాడు. అతడు దూకి గోపాలుని కంఠాన్ని అణచివేశాడు. తరవాత అతణ్ని కసి వంగా కొట్టడం మొదలెట్టాడు. పాలికోసం ఉన్మత్తులైన ఇతర యువకులు కూడా గోవిందునిమీద పడ్డారు. క్రోధోన్మత్తుడైన సుధీరుడు సగం చచ్చిన గోవిందుణ్ణి వూపుతో నిలబెట్టి కోపంతో పళ్లు పట పట కొరుకుతూ అడిగాడు—

'వివాహం ఎక్కడ జరిగింది? మహానాముడు సింహరాజ ప్రాసాదంలోనా?'....

'కాదు. నా యింట్లో.'

'పాలి ఎక్కడున్నది?'

'నాకు తెలియదు.'

'నీచుడా, పామరుడా, నిన్నరాత్రి వివాహమాడావు. నీ భార్య ఎక్కడుందో నీకు తెలియదూ? గోవిందా నిజం చెప్పు.'

'నా మాట వినడమే లేదు.' గోవిందుడు కష్టంతో వూపిరి తీసుకొని అన్నాడు — 'నే నామె అధరామృతం తాగాను. అప్పుడే నా కళ్లు విచ్చాయి. నా కప్పుడే తెలిసింది. ఇది స్వప్నం అని. తరవాత నేను పాలి విరహంతో వికలుడనై కేకలు వేయసాగాను. తరవాత మూర్ఛలో మునిగిపోయాను.'

ఇలా అని గోవిందుడు నేలకూలాడు. అతడు నిజంగా మూర్ఛిల్లాడు. కాని సొమ్మసిల్లిన గోవిందునిపై గూడా సుధీరుని కోపం తగ్గలేదు. గోవిందుడు స్వప్నంలోనైనా పాలిని ఎందుకు వివాహమాడాడు? ఇది సుధీరుడు సహించలేక పోయాడు. మదిరోన్మత్తుడై మూర్ఛలో మునిగిన గోవిందుణ్ణి కూడా అతడు రెండు మూడు సార్లు కాలితోతన్ని, పిడికిటితో పొడిచాడు. అతని హృదయం మండుతోంది. వెలలకొద్దీ పాలిని నిరంతరం ధ్యానిస్తూ ఉన్నా, ఒక్క రాత్రి అయినా క్షణంపాటు కూడా పాలి అతని స్వప్నంలో రాలేదు.

కొంచెం సేపటిలో శౌనకుని పరిచర్య చేత గోవిందుడు మేలుకున్నాడు. మిత్రుడన్న చిన్నమాటకు సుధీరుని ఈ క్రూర వ్యవహారంవల్ల అతనికి అధికమైన కోపం వచ్చింది. పూర్తిగా స్వస్థుడు కాగానే అతడు సుధీరుని దగ్గరకు వచ్చాడు. ఇద్దరూ మళ్లీ కలియబడకుండా శౌనకుడు సావధానంగా ఉన్నాడు. సుధీరుని దగ్గరకువచ్చి గోవిందుడు గంభీరస్వరంతో అన్నాడు— 'వీరంతా మన్ని చూచి నవ్వుతున్నారు. నేనూ వాళ్లతోపాటు నవ్వాను—కాని ఇప్పుడు నవ్వడంలేదు. నిన్ను చంపడంవల్ల నాకు పాలి లభిస్తే నిన్నిక్కడనుండి ప్రాణాలతో పోనీయను. కాబట్టి పాలిమీద నీ చేయి పడ్డానికిముందే ఈ నిరుపేద గోవిందుని చెయ్యి పడిపోయి ఉంటుందని ఇటుపైని జ్ఞాపకముంచుకో!' ఇట్లని గోవిందుడు అక్కడినుండి వెళ్లిపోయాడు. ఎవ్వరూ మాట్లాడలేదు. కేవలం ఆ పిచ్చివాడు మాత్రం కేక వేశాడు. 'పాలి నాది, పాలి నాది, పాలి నా.....' అంటూ వాడూ గోవిందునివెంట పారిపోయాడు.

మరునాడు లిచ్ఛవీయ నగరంలో శ్రావణాష్టమి పండుగ. మహోద్యానంనుండి కొంత దూరం లిచ్ఛవీయ యువకులు వరదలా వచ్చారు. దేహానికి అద్దిన సుగంధితతైలం, గంధం, మందార పుష్పమాలలు, స్త్రీల వేళ్లలో వాసన తీను గోరింట, కుంకం ఆ ప్రదేశాన్నంతా విచిత్రంగానూ, కాంతివంతంగానూ చేస్తోంది. వివాహితులూ, అవివాహితులూ అయిన యువతుల ఉనికి రసిక యువకుల్ని విచిత్రమైన ఉత్తేజనతో పరిపూర్ణులుగా చేసింది. నేడు యువకుల బలం పరీక్షించే దినం. కాబట్టి కొరత ఏముంటుంది?

ధనుర్విద్యా ప్రయోగాలతో మహోత్సవం ఆరంభమయింది. ప్రతి యువకుడూ, తన శక్తినీ కళనూ చూపడానికి ఆతురపడుతున్నాడు. దాదాపు ప్రతి గురికాని ప్రయోగమూ ఫలప్రదం అయినట్టు నిర్ధారితమయింది. వారిలోనూ దాదాపు వందమంది యువకులు మితిమీరిన ప్రశంస పొందారు. ఒక్క బాణంతో, ఒక్క గుక్కలో, ఒక్క చేతితో ధనుస్సు పట్టుకొని ఒక్కసారిగా అందరూ లక్ష్యాన్ని భేదిస్తున్నారేమో అన్నట్లుంది. ఈ వంద మంది యువకులలో సుధీరుడూ, గోవిందుడూ కూడా ఉన్నారు. వినోదప్రియుడైన కౌశికుడు సుధీర గోవిందులకు మధ్య నిప్పు పెట్టడానికి ఉపాయం అన్వేషిస్తున్నాడు. పాలిని గురించిన జగడం అంత మొందించడానికి అత డిద్దరికీ ఒక విన్నపం చేశాడు. ఒక వట వృక్షంమీద ఒక వెదురు పెట్టబడింది. దానిమీద ఒక కృత్రిమ మైన సింహం ఒక ప్రత్యేకమైన విధంగా ఉంచబడింది. రెండువందల అడుగులదూరంనుండి ఆ సింహమును భేదించువానితో పాలి వివాహం చేయబడుతుంది. కౌశికుని ఈ నివేదన ఇంకో రూపు దాల్చింది. క్రమంగా ఈ విషయం అందరి యువకులకూ తెలిసిపోయింది. ఒకరి తరువాత ఒకరు ఆ యువకులంతా సింహాన్ని భేదించారు. నిమ్మటి ఇతర పందెములూ ఆరంభమయ్యాయి. వీరంతా పాలిని చూడ్డానికి సిద్ధంగాఉన్నారట. ఏడు పందాలు అవడంతోటే సాయంకాలమైంది. ఉత్సవం సమాప్తమైంది. పాలిని పొందు పోటీలో ఎవరూ మరొకణ్ణి వోడించలేకపోయాడు. ఈ సామాన్య వినోదం గంభీర రూపం దాల్చింది. ఈ నూరుమంది యువకులూ గొప్ప లిచ్ఛవీయ కుటుంబాలకు చెందినవాళ్ళు. వీరందరి జిహ్వామీదా పాలి నామమే ఉంది.

అందరికంటెనూ హీన దశ సుధీరుడిది. అత డీ వందమంది యువకులలో సరితూగకపోయినా, అందరికంటెనూ అతడు కఠిన పరిశ్రమ చేశాడు.

రాత్రి తొలిజాములో అతడు మధుశాలలో కాలు పెట్టినప్పుడు అలిసిఉన్నాడు. మొదటిగుక్క తాగగానే పాలిని వివాహమాడేవాణ్ని చంపివేస్తానని అతడు నిశ్చయించుకున్నాడు ఇంతలో కౌశికుడు వేగంగా అతని భుజం వూపుతూ అన్నాడు—

'మూర్ఖుడా, నీ విక్కడ కూర్చున్నావు. శౌనకుని మేడలో ఆ వందమంది యువకులూ ఈ పాలికోసం ఏదో అసాధారణమైన నిర్ణయం చేయడానికి గుమిగూడారు.'

'అసాధారణ నిర్ణయమంటే?'

'పాలిని పంచుకోడానికి వాళ్లంతా ఒక రహస్య సమావేశం జరుపుతున్నారు. పాలిని చివరగా వివాహమాడుతారో దానిలో నిర్ణయమవుతుంది.'

సమ ధానంగా సుధీరుడు తలవాల్చి కానశీన సురను ఆస్వాదించి వెళ్లడానికి లేచి నిలబడ్డాడు.

శౌనకుని ఏడవ సౌధ భాగంలో కాలు పెట్టగానే సుధీరుడు ఆగిపోయాడు వంద మంది యువకులూ శస్త్రపాణులై, పాలి కోసం ఒకరి నొకరు నరకడానికి సిద్ధంగా ఉన్నారు. పాపము శౌనకుడు ఇటూ అటూ పరుగెడుతూ వాళ్లను శాంతింపజేయడానికి యత్నిస్తున్నాడు. వైశాలిలోని యువతి శ్రేష్ఠులంతా అక్కడ గుమి గూడారు. యువకులంతా పాలికోసం చావడానికైనా, చంప

డానికైనా నిశ్చయించుకున్నారు. వారందరి మధ్య సుధీరుని పరమ శత్రువు గోవిందుడు కూర్చున్నాడు. ఆ ఏడుస్తున్న యువకుడు పిచ్చివాడిలా మెట్లమూల నవ్వుతూ నిలబడి ఉండటం సుధీరుడు వెనుదిరిగిచూశాడు. త్రాగిన మైకంలో మదించి సుధీరుడు కోపవశంచేత ఉన్మత్తుడు కాసాగాడు. అతడు ఒక చిన్న కృపాణం ఒరనుండి తీసి, దాన్ని చేతితో పట్టుకొని మధ్యగా నిల్చి కోపంతో చూస్తూ చెప్పసాగాడు—మీలో పాలిని వివాహమాడేవాడు మొదట నా ఎదుటికివచ్చి, కత్తి పుచ్చుకొని ద్వంద్వయుద్ధం చేయాలి. ఎవడు జయిస్తాడో వాడు పాలిని పెళ్లాడతాడు. పాలిని వివాహమాడేవాణ్ణి చంపివేస్తానని నేను ప్రవేణి పుస్తకంమీద ఒట్టు పెట్టుకొని చెప్తున్నాను'

ప్రవేణి పుస్తకంమీద ఒట్టు పెట్టుకోవడంవల్ల సభలోఅంతటా ఉద్వేగం అలముకొంది. నూరుమందినుండి ఒకడూ కొంచెమైనా కదలకుండా ఉన్నాడు. గోవిందుడు నిలబడ్డాడు. అతడు సభాపతితో అన్నాడు—'సభ కంగీకారమయితే ఇప్పుడే ఈ విషయం నిర్ణయింపబడాలి. పాలిని వివాహమాడేవాణ్ణి నేను ప్రాణాలతో విడవలేను.'

గోవిందుని వాక్యం పూర్తి అవడానికి ముందే సుధీరుడు కత్తి పట్టుకొని అతని వీపు కురికాడు. గోవిందుడు ఒక్క వూపుతో తన కత్తి తీస్తూ ఆగిపోయాడు.....ఆ ఏడుస్తున్న యువకుడు ఒరలో ఉన్న కత్తిని దూరంనుండి విసరి సుధీరుడి కరవాలాన్ని పైకి ఎగరగొట్టాడు. రోదిస్తున్న భట్టు అకస్మాత్తుగా కిలకిల నవ్వి తల ఆడిస్తూ వెళ్లిపోయాడు. అందరూ శాంతంగాఉండడం చూచి సేవకుడు మాట్లాడడాని కారంభించాడు.

'పాలిని గురించిన తుది నిర్ణయం కత్తితో కాకుండా తెలివితో చేయాలి.'

'నిజమే. బుద్ధికూడా ఉపకరించకపోతే ప్రవేణీ పుస్తకం, సంధాగారం ఉండనే ఉన్నాయి. పాలి కత్తితో లభింపజాలదు.' ఎవడో పరిచితమైన మనుష్యుని పై వాక్యాలు అంతా విన్నారు. అందరూ వెనక్కి తిరిగి చూశారు. చిరంజీవి ఎదుట నిలబడ్డాడు. చిరంజీవిని చూడగానే సుధీరుడు శాంతింపసాగాడు. పది రోజుల క్రితం ఇంటికి పోతానని చెప్పి దాగి ఉండడం వల్ల సుధీరుడు అపరాధిలా నిల్చున్నాడు. చిరంజీవి నేడే తన గ్రామం నుండి వైశాలికి వచ్చాడు. అతడు సంధాగారంలో కూర్చుండే లిచ్ఛవీయ యువకుడు. యువకుల గుప్తమైన సభను చూచి సుధీరుని రక్షించడానికి అతనికొక మంచి అవకాశం లభించింది. అక్కడ చేరిన యువకుల అజ్ఞానానికి అతనికి కోపం వచ్చింది. స్వయంగా ఆలోచనాపరుడవడం వల్ల అతడు యువకుల నాడి పరీక్షించాడు. నలువైపులా ఒకసారి చూచి సభ నుద్దేశించి అతడు చెప్పసాగాడు—

'వీర లిచ్ఛవీయ రాకుమారులారా, యువకులారా, నేనీ సభలో ఒక్కటే విన్నపం చేయడానికి వచ్చాను. సమీపంలో నిల్చున్న ఈ సుధీరుడు నా మిత్రుడు. నేడు ఇతడు నన్నేకాదు, మన గ్రామాన్ని, మన కుటుంబాల్ని, స్నేహితులనూ, చుట్టాలనూ విడిచి ఇక్కడ తిరుగుతున్నాడు. ఇతని ముఖారవిందాన్ని సరిగా చూడండి. నాలుగు నెలలకు పూర్వం మన గ్రామములో శౌర్య పరాక్రమాలలో ఇతనికి ఉజ్జీ అయిన యువకుడు లేడు. శస్త్ర నైపుణ్యంలోను, నిర్భీతిలోనూ సుధీరుణ్ణి మించిన ప్రవీణుడైన యువకుడు సభలో ఎవ్వడూ లేడనే ఇప్పటికీ నా విశ్వాసం. ఈ సభలోని ఏ యువకుడూ ఇతణ్ణి చంపడానికి సమర్థుడు కాలేడని మీరు నిశ్చితంగా తెలుసుకోండి. కారణ మెరుగుదురా? మిత్రులారా, యవ్వనం తిరిగి లభిస్తుంది. సుఖం, తిరిగి లభిస్తుంది. సంపత్తి కూడా మళ్లీ పొందవచ్చును. కాని ఒకసారి పోయిన ప్రతిష్ఠ తిరిగి లభింపజాలదు.'

'ఇక్కడ లిచ్ఛవీయ రాజకుమారులు ఏబదిమందీ వైశాలీనగర రణవీర లిచ్ఛవీయ యువకులు డెబ్బదిమందీ ఒక స్త్రీ కోసం ఒకరి నొకరు చంపుకొనడానికి ఉన్మత్తులవుతున్నారు. నేను సభముందు ఒక ప్రశ్న ఉంచుతున్నాను— వైశాలీనగర భావి రక్షకులారా, ఇట్టి మీ పనులవలన లిచ్ఛవీయుల ప్రతిష్ఠ నిలుస్తుందా లేక పోతుందా? నా స్నేహితు డొక స్త్రీకోసం పరాక్రమానికి బదులు పశుత్వాన్ని చేపడుతున్నాడు. నే డతని దశయే రేపు మీకూ పడుతుంది. నేను మళ్లీ ప్రశ్నిస్తున్నాను— యువకులారా, ఏ స్త్రీ తల్లిని కొడుకు నుండి వేరుచేస్తుందో, పుత్రుడికి తండ్రి నవమానించడం నేర్పుతుందో, మిత్రుణ్ణి మిత్రునిచేత చంపిస్తుందో నిజానికి ఒక సోదరుడు రెండవ సోదరుణ్ణి నరకివేయడానికి సిద్ధపడతాడో—ఆ స్త్రీ ఏ లిచ్ఛవీయునికైనా భార్యగా ఉండటానికి యోగ్యురాలు అవుతుందా?'


సభ నిస్తబ్ధంగా ఉంది. ఎవడూ జవాబివ్వలేదు. సభను ప్రభావితం చేశాక చిరంజీవి మళ్లీ ఆవేశంతో చెప్ప సాగాడు—

'లిచ్ఛవీయ కుమారులారా, జవాబిస్తారా? వైశాలికి పాలి అవసరమా లేక యవ్వనవంతులైన యువకులు అవసరమా? అడుగుతున్నాను. యువకులారా, పాలిని వివాహమాడేవాడు ఎంత కాలం జీవిస్తాడు? పాలిని వివాహ మాడాలా? చెప్పండి.'

సమ్మిళితమైన ఒక స్వరం వినిపించింది— 'పాలి ఏ ఒకరిదీ కాజాలదు.'

'అప్పుడు?' చిరంజీవి బిగ్గరగా అరచి అడిగాడు.

'పాలి అందరిదీ అవుతుంది' — దూరం నుండి కేక వచ్చింది.



ఆమ్రపాలి

అందరి ముఖాలూ సింహద్వారం వైపుకు తిరిగి మరలాయి— వైశాలీ రక్షకుడూ, భక్షకుడూ అయిన అభయుణ్ణి అంతా చూశారు. అతడు తన ఎప్పటి విషపూరిత హాసంతో నిలబడ్డాడు. అతడన్నాడు— ‘పాలి తన కౌమారాన్ని అర్పించాలి. పాలి ఒక లిచ్ఛవీయుడిది కాక వైశాలి అంతటిదీ అవుతుంది.’

సభ అంతా వయోవృద్ధుడైన అభయుణ్ణి మన్నించడానికి నిలబడింది. కొంచెం సేపయిన తరవాత అంతా తమ తమ స్థానాలలో ఆసీనులయారు.....

‘పాలి అందరిదీ అవుతుంది’— ఈ మాట విని సుధీరుడు మళ్లీ ఒళ్లు మరచిపోయాడు. అతడు దుమికి అభయునితో తలపడ్డాడు. చిరంజీవి వేగంగా సుధీరుణ్ణి దూరంగా తొలగించాడు. ఇది మంచిదే అయింది. లేకపోతే అభయుడికి గ్రీవాభంగం అయ్యేది. అభయుడు కొంచెమైనా కోపించకుండా సభలోని గడబిడను శాంతింప చేశాడు. అతడు మందహాసం చేసి భూమిపై దొర్లుతున్న సుధీరునివైపు చూచి, ‘మూర్ఖబాలకా’ అన్నాడు. సరిగ అదే సమయంలో పాలి కోసం ఉన్మత్తుడూ, రోదించేవాడూ అయిన భట్టు భీషణ అట్టహాసం వినిపించింది. ఇద్దరు యువకులు అతణ్ణి పట్టుకొన్నారు. అతనికి కూడా అభయుడు ‘మూర్ఖబాలకా’ అను మాట ఉపయోగించాడు

తరవాత స్తబ్ధమైన సభ మధ్య నిల్చుండి ఏమీ జరగనట్లు శాంతంతో తనయెప్పటి విషపూరిత మందహాసంతో అభయుడు అనసాగాడు.— ‘చిరంజీవి చెప్పిన దానినే నేడు బుద్ధిమంతుడైన ప్రతి లిచ్ఛవీయుడూ వేరొక లిచ్ఛవీయునితో చెప్తున్నాడు. సభ ఆజ్ఞ అయితే, కోరితే పాలిని గురించి నేను రెండుమాటలు మీతో చెప్తాను.’

తక్షణం సభంతా ఆ రెండుమాటలూ వినడానికి ఉద్యమించింది. పాలి భీషణ భవిష్యం ఈ సభలో నెలకొల్పబడసాగింది.

(సశేషం)


విజయలక్ష్మీ పిక్చర్స్ సమర్పించు
గూఢచారి 116
నిర్మాతలు సుందర్‌లాల్ నహతా, డూండీ
దర్శకత్వం: ఎం. మల్లికార్జునరావు
ఈస్టిండియా రిలీజ్

రూపురేఖల్ని వూహించుకోవటంతోనే సరిపోతూ వుంది. నిన్ను చూడాలనీ, ఏవేవో మాట్లాడాలనీ నా మనస్సు తహతహ లాడుతోంది. నీ పేరే అంత అందంగా వుంటే యిక నీ వెంత అందంగా వుంటావో. నీకు

కథ తెచ్చిన వ్యథ

(12వ పేజీ తరువాయి)

మాత్రం యింతగా నిన్ను అభిమానించే ('ప్రేమించే' అంటే బాగుంటుందేమో) నన్ను చూడాలని లేదూ. మన యిరువురి అభిప్రాయాలూ ఒకేలా వుంటాయి కదూ! నా విద్యార్హతలు అవీ తెలుసు కదూ! ఇక అట్టే మౌనం వహించకు దేవీ!

నీ, సుధాకర్.

"ఈ వుత్తరానికి జవాబీయకుండా వుంటుందా. తను వుత్తరాలు వ్రాసే అమ్మాయిలు చాలామంది యిలాంటి వుత్తరాలకు కరిగిపోయిన వారే. ఎంత గడుసుదాన్నయినా తను మాటలతో కరిగించేయ లేడా" ఆలోచిస్తూనే వుత్తరాన్ని వదిలాడు సుధాకర్.

"మళ్ళీ యిదేదో వచ్చింది చూడు రాధీ. ఈ వెధవ ఎక్కడ దాపురించాడో కానీ, మనల్ని వదిలేలాలేడు వీడుత్తరాలూవీడూను." సుధాకర్ రాసిన వుత్తరం చూపెడ్తూ అంది రజిని.

చదవడం ముగించిన రాధిక, "ఓహో ఏవిటేమిటో తెగ వ్రాశాడే, ప్రేమలేఖలా. ఈలా యెంతమంది ఆడపిల్లలతో ఆటలాడుతున్నాడో ఈ రాస్కెల్" కోపంగాలంది.

"ఈలాంటి వాళ్ళకు సరిగా బుద్ధి చెప్పాలి. వూహాలోకాల్లో తేలిపోతూ వెధవ రాతలన్నీ రాస్తూ ఆడపిల్లల్ని అవమానపరచటం వీడికి బాగా అలవాటున్నట్లుంది. నీవు 'వూ' అంటే వీడికి మంచిపాఠం నేర్పుదాం" అంటూ తన ప్లాను చెప్పింది.

"అలాగే. ఇప్పుడే రాసిపడేయ్ ఈ దెబ్బతో వాడికి పట్టిన దయ్యం వదుల్తుంది." ఒప్పుకుంది రజిని ప్లానుకు రాధిక.

డియర్ సుధాకర్,

నా వుత్తరంరాకుంటే పిచ్చి పట్టినట్టు వుందా? డాక్టర్లే పిచ్చివారైతే ఇక రోగులగతి అధోగతే మీ అభిప్రాయాలు తెలుసుకున్న నాకుచాలాసంతోషమయింది! మిమ్మల్ని చూడాలని వుంది మర్నాడు సాయంత్రం మూడు గంటలకు రండి. నేను స్వయంగా స్టేషనుకు వస్తా. మిమ్మల్ని రిసీవుచేసుకుందుకు ఎర్రటి చీర, అదే రంగు జాకెట్టు వేసుకుంటా. నన్ను గుర్తించ గలరుగదూ.

రజిని.

పదేపదే వుత్తరం చదువుకున్న సుధాకర్ ఎగిరి గంతేశాడు. వెరిగుడ్. తన వూహా సుందరి ప్రత్యక్ష దేవతగా మారి, వరం ప్రసాదింప బోతూంది సరదాగా కొన్నాళ్ళు కాలక్షేపం అవుతుంది.

మరుసటి దినం వుదయం బ్యాగులో రెండు జతల గుడ్డలు కుక్కుకొని స్టేషన్‌కు వరుగెత్తాడు. రైలుకంటె ముందే సుధాకర్

మనస్సు రజినిని చేరుకుంది. తాను దిగాల్సిన స్టేషనొచ్చింది కూడ తెలీ లేదు.

"బాబూ ఈ స్టేషన్‌లోనే కదూ మీరు దిగాలన్నది." అంటూ తన నింతకు ముందు వాకబు చేసినాయన హెచ్చరించే వరకు వూహాల్లో మునిగి తేలుతున్నాడు. గబగబా బ్యాగ్ తీసుకొని రైలు దిగాడు. ప్లాట్‌ఫారమ్ మీద అంత రద్దీగాలేదు. ఎర్రచీర కోసం ఆత్రంగా వెదుకుతున్న అతడి కళ్ళు ఒకచోట టక్కున ఆగిపోయాయి. ఎవరో ఎర్రటి చీర జాకెట్టుతో తనవైపే వస్తూ౦ది. రజినీ నే అయివుంటుంది. ఆవిడ దగ్గరగా వచ్చేస్తూంది. ఆమె నా రజిని? నిశ్చేష్టుడయి చూశాడు. ఛా. ఆవిడ రజిని ఎలా అవుతుంది? నల్లగా ముఖమంతా స్ఫోటకం మచ్చలతో నిండి వున్న ఆవిడ రజిని ఎప్పటికీ కాదు. మరి ప్లాట్‌ఫారం మీద ఇంకే ఎర్ర చీరా లేదే!

"నమస్తే. సుధాకర్‌గారు మీరే కదూ." రెండుచేతులు జోడించి చిన్నగా నవ్వుతూ అంది ఆవిడ

సుధాకర్ తల గిర్రున తిరిగినట్లుయింది.

అనుకోకుండానే "నమస్తే" అన్నాడు అలాగే చూస్తూ.

"అలా చూస్తారేం? రండి బయటికి వెళ్దాం."

"తను చూస్తున్నది కలా నిజమా? కొంపదీసి ఈవిడెవరో ఇంకో సుధాకర్ కోసం రాలేదుకదా" అనుమాన మొచ్చింది సుధాకర్‌కు.

"ఏమండీ నేనే సుధాకర్‌నని ఎలా అనుకున్నారు?" అనుమాన నివృత్తి కోసం అడిగాడు.

"ఇది మరీ బావుందండీ. నేను మీకు రాసిన ప్రకారం ఎర్ర చీరతో వచ్చాను. మీ చూపులు ప్లాట్‌ఫారమంతా గాలించి నా చీర మీదే నిలిచాయి. ఇక మిమ్మల్ని పోల్చుకోవడం ఏమంత పెద్ద కష్టమంటారు? అన్నీ యిక్కడే మాట్లాడేలా వున్నారు ఇంటికి వెళ్దాం పదండి." పెదవుల మీద నవ్వు సన్నగా కన్పిస్తూ వుంది.

"ఇదే నండోయ్ మా యిల్లు. స్టేషన్ నుంచి పదడుగులయినా లేదుకదూ! అందుకే మిమ్మల్ని నడిపించే తీసుకొచ్చాను." ఇంటి తాళం తీస్తూ అంది.

అంతవరకు గుడ్డిగా అనుసరించిన సుధాకర్ ఈ లోకంలోకి వచ్చాడు.

"రండి లోపలికి అలాగే నించుండి పోయారేం?" అన్న ఆవిడ మాటతో యాంత్రికంగా లోపలికి నడిచాడు.

"బాగా అలసినట్లున్నారు. అదో, అదే బాత్‌రూం. బ్యాగలావుంచి కాళ్ళు ముఖం కడుక్కుంటారో, స్నానమేచేస్తారో మీ యిష్టం."

ఇంటో ఎవరూ లేనట్లుందే. తనూ హించిందివేరు. జరుగుతున్నది వేరూను. ఆలోచించే సుధాకర్‌కు ముచ్చెమటలు పోస్తున్నాయి.

"ఆలా నించుండి పోయారేమిటండీ. కాళ్ళు కడుక్కుని రండి కాఫీ తాగుదురు కానీ."

'కాఫీకాదు. విషం కావాలి' అని అరవాలనుకుని చేతకాక బ్యాగ్ పడేసి, బాత్‌రూంలోకెళ్ళి కాళ్ళు ముఖం చల్లగా కడుక్కున్నాడు.

'ఆలా కూర్చోండి. కాఫీ టిఫెన్ పట్టుకొస్తా' నంటూ లోపలికెళ్ళి రెండు ప్లేట్లతో వుప్మా, కాఫీఫ్లాస్కు, గ్లాసులూ పట్టుకొచ్చింది.

'తీసుకోండి' అంటూ ప్లేటు ముందుకు జరిపింది.

ఒక్క మాటైనా మాట్లాడడానికి తోచలేదు సుధాకర్‌కు. చివరికెలాగో 'మీరూ తీసుకోండి' అన్నాడు.

"ఇదిగో నాకూను. ఏవైనా, మీ కాలేజీ సంగతులు చెప్పండి. అంత హుషారుగా వుత్తరాలు రాసిన వారు యింత

వహొనంగా వున్నారేమండి?" నొక్కినొక్కి మాటా డుతోంది

"అబ్బే ఏమున్నాయి. మీ నవలలు కథలు చాలా బావుంటాయి అందుకే మీతో స్నేహం చేయాలనిపించింది కానీ " మాటలకు వెతుక్కున్నాడు.

"ఇప్పుడు ఒద్దనిపిస్తుందా ఏమిటండీ కొంపదీసి"

కథ తెచ్చిన వ్యథ

"అబ్బెబ్బే, అదికాదండీ మీ యింటో ఇంకెవ్వరూ లేనట్టుందే." సన్నగా అన్నాడు.

"ఎవరూ లేరండి. నేను ఒక్కదాన్నే. చిన్నతనంలోనే తల్లి తండ్రి పోయారు. మేనమామ సహాయంతో యస్సెల్సీ పాసై సెకండరీ గ్రేడు టీచరుగా యిప్పుడు పని చేసు న్నాను. ఈ రోజు మిమ్మల్ని రవి లీవు పెట్టాను. నాకు చిన్నప్పటి నుండి తెలుగు సాహిత్యమంటే తగని పిచ్చి. ఎప్పుడూ ఏదో నా చదవడం వ్రాయడం నా అలవాటు......"

ఇంకే మాటలు సుధాకర్ చెవులో దూరలేదు. ఈ లాంటి సాధారణ స్త్రీ తో తనకు సరదా ఏమిటి. వెధవ చచ్చు కథలు కావాలంటే ఎవడు రాయలేడు ఛీ ఛీ దరిద్రపు ముఖం.

"ఏమండోయ్ మిమ్మల్నే అంత పరధ్యానంగా వున్నారేమిటండీ. టిఫిన్ అయ్యిపోయినా వుత్తిచేయి అలాగే వుంచుకుని ఆలోచిస్తున్నారు. అందులో నే కడిగేసుకోండి. కాఫీ తీసుకుందురు గాని." అతడి మనో భావాల్ని పసికడుతూ అంది. కడుక్కుని ఒక్క గుక్కలో తాగేశాడు కాఫీ.

"ఇప్పుడు చెప్పండి. ఏవేవో మాట్లాడాలని వుందని వ్రాశారే"

"ఆ ఏమున్నాయి. ఏమిటో వ్రాశాను కానీ......" నసుగుతూ అన్నాడు.

"అయితే రాసే దానికీ చేసే దానికీ సంబంధం లేదంటారా?" నిలదీసి అడిగింది.

"ఆ... హొ, వూ....." తికమక పడ్డాడు.


'ఎందుకొచ్చిన బాధరా బాబూ. వూరికే వుండలేక కోరి తెచ్చుకున్నాడు వెధవ గొడవ.' తన్ను తానే మనసులో తిట్టుకున్నాడు

"మీ వుత్తరాలు చూచి వూపిరి సలుపుకోకుండా మాట్లాడుతారేమో నను కున్నాను సుమండీ. ఇంత గంభీరంగా వుంటారనుకోలేదు." కాస్త ఎగతాళి ధ్వనించింది కంఠంలో.

'వూపిరి సలుపుకో లేకుండానే అయిపోయింది పరిస్థితి' అనుకొని "మీ కథలు చాలా బాగుంటాయి. ఏవైనా క్రొత్త వి రాస్తున్నారా? మా కాలేజీలో అందరూ మీ కథలంటే పడి చస్తారు. అన్నాడు కంఠస్థం చేసిన మాటలను వల్లించినట్టు .

"అవుతే మీ కాలేజీ శాశ్వితంగా మూత పడి పోతుందే పాపం" కాస్త గట్టిగానే నవ్వింది.

'గట్టి పిండమే. ఎంత గడుసుతనంగా మాట్లాడుతుందీ. ఛ, తన కేమయ్యింది? సరియైన సమాధానాలే చెప్పలేక పోతున్నాడేం? ఆడపిల్ల ముందు తెల్లబోవడ



అతిత్వరలో విడుదల!
సురేష్ ప్రొడక్షన్స్
శ్రీకృష్ణ తులాభారము
దర్శకత్వం: K.కామేశ్వర రావు. B.A. నిర్మాత: D.రామానాయుడు
రచన: సముద్రాల రాఘవాచార్య * సంగీతం: పెండ్యాల * కెమెరా: అన్నయ్య
కళ: రాజేంద్రకుమార్ B.A., * నృత్యం: K.S.రెడ్డి * కూర్పు: మార్తాండ్
VIJAYA
ఆంధ్ర-సీడెడ్: విజయ రిలీజ్... నైజాం: వాణి... మైసూర్: విజయ పిక్చర్స్

కథ తెచ్చిన వ్యథ

మేమిటి. ఇన్‌సల్ట్.' లో లోపలే వుడికి పోయాడు.

"సరే కానీండి. మీ ఆశయాలు నాకు చాలా బాగా నచ్చాయండీ. గుణానికి, తెలివికే ప్రాధాన్యత నిచ్చే మీలాంటి యువకులు అరుదే. పెద్ద చదువుకు తోడు వున్నతాశయాలు గల మీరు భవిష్యత్తులో ఎంతైనా రాణిసారు."

ఆమె మాట లతనికి సూటిగా తగులు న్నాయి.

"ఛీ ఛీ, పొద్దుపోక లేనిపోని రాతలు రాసి నెత్తికి తెచ్చుకున్నాడు ఏలా అయినా యిక్కడి నుండి బయట పడితే రాణించినట్టే. బుద్ధి గడ్డితిని ఈ పనిచేశాడు" లోలోపలే బాధ పడ్తున్నాడు

"ఏమండోయ్ టీచరు గారూ ఏం జేస్తున్నారు! ఓ హో వీరు ఆదర్శమూర్తులు డాక్టరు సుధాకరు గారు కదూ!" అకస్మాత్తుగా సుడిగాలిలా గదిలోకి వచ్చి తనతో పరిచయమున్నట్టు గుర్తించిన ఆ అందాలరాసిని దిగ్భ్రమచెంది చూశాడు సుధాకర్. అలా చూస్తూ అచేతనంగా ఎంత సేపున్నాడో కానీ,

"అలా చూస్తారేమిటండి. ఈవిడ మిస్ సుధారాణి బి. ఎ. నా డియరెస్ట్ ఫ్రెండ్." అనే మాటలు వినిపించేవరకు ఏదో లోకంలో వున్నట్టే వున్నాడు.

"ఈయన సుధాకరే సుధా. సరిగానే కనిపెట్టావే" రజిని పరిచయం చేసింది.

"నీవు చెప్పావు కదూ. మూడింటి కల్లా వస్తారని" అని సుధాకర్ వైపు తిరిగి "నమస్తే" అంది సుధారాణి తమాషాగా కళ్ళు తిప్పుతూ.

తామర మొగ్గల్లావున్న ఆమె చేతుల వంకే చూస్తూ "నమస్తే" అన్నాడు.

"రజనికి, నాకూ మధ్య రహస్యాలు లేవులెండి. క్షీర నీరన్యాయంగా వుంటుంది మా స్నేహం. అందుకే ఆదర్శ భావాలతో నిండిన మీ వుత్తరాలు నాకు చూపెడ్తూ వుంటుంది. మొత్తానికి మీరు బలే వారండీ. మీలాంటి వారు కొద్ది మంది వున్నా చాలు సంఘానికి మీలాంటి వారు స్నేహితులు కావడం అదృష్టమే. ముఖ్యంగా మీకు రచయిత్రులంటే ఎంత గౌరవభావ మండీ! మీలా ప్రోత్సాహమిచ్చే వారు ఎక్కడ దొరుకుతారు." వీణలో మీటినట్లుగా వున్నాయి పలుకులు.

ఆ కళ్ళలో ఏదో దాచినా దాగని కొంటెతనం తొంగి చూస్తూవుంది మంత్రముగ్దుడిలా ఆ సుధారాణి వంకే చూస్తున్నాడు సుధాకర్.

"ఏమండోయ్. అంతగా చూడకండి. మా స్నేహితురాలికి దిష్టి కొడుతుంది." గలగలా నవ్వుతూ అంది రజిని

ఈపాడు మోహ మొకటి మధ్యన. ఈ సుధారాణే తాను కోరిన రజిని కాకూడదూ. ఆమెతో అయితే ఎంత హుషారుగా మాట్లాడేవాడు. ఈ దరిద్రపు ముఖాన్ని చూస్తే వున్న వుత్సాహమంతా చప్పగా చల్లారి పోతుంది కూడాను. చూపులు మళ్ళించుకొన్న సుధాకర్ మనసులోనే విసుక్కున్నాడు.

"పోన్లెండి. మా రజిని అదృష్టవంతురాలు. లేకుంటే మీలాంటి వారు 'ప్రేమించాను' అని వ్రాయుట మంటే సామాన్యమా. అయితే పెళ్ళి భోజన మెప్పుడండోయ్ మాకు" గుక్క తిప్పుకోకుండా మాట్లాడేస్తోందావిడ

'దరిద్రం రజిని నేం కర్మ. నీవు వూ అంటే అందర్నీ యెదిరించి అయినా నిన్నే చేసుకోనూ' సుధాకర్ మనస్సు బాధగా మూల్గింది

"అవును.... అబ్బెబ్బే .... పెళ్ళా? దానికేం తొందరండీ. ఇంకా నాచదువు అదీ అవ్వాలికదూ" తడబడ్తూ అన్నాడు.

ఇంతసేపటినుండి అతడి ధోరణి తిలకిస్తున్న ఆవిడ యిక తన కోపాన్ని నిగ్రహించుకోలేక పోయింది.

"అవునవును. పెళ్ళికేం తొందర. సరదాలూ ఆదర్శభావాలు అంటూ ఆడపిల్లలకి వుత్తరాలు రాయడానికే తొందర కాని. నిజం చెప్తున్నాను విను. నాపేరు సుధారాణి కాదు. నీవను కుంటున్నట్టు ఈమె రజినీ కాదు. నేను రజినిని. ఈమె నా స్నేహితురాలు రాధిక."

వెర్రి చూపులు చూశాడు సుధాకర్.

"నీవు స్టేషన్‌లో ఎర్ర చీరావిడే నే ననుకొని రాధికను చూచిన క్షణంలో, నీముఖంలో రంగులు ఏలా మారిందీ గమనించలేదను కున్నావా. అప్పుడే నీ అసలు రంగు పసిగట్టాను. నీడలా అనుసరించి వచ్చి వరండాలో నుండి నీ పరిస్థితి అంతా గమనిస్తూనే వున్నాను. మిస్టర్, యిదేం చిన్న పిల్లల బొమ్మలాట కాదు. ఆడ పిల్లల జీవితాలతో చెలగాట మాడటమేనా సరదా నీకు? పెద్దలతో చెప్పి

నీ యెముకలు చితక పొడిపించాలను కున్నాను. కానీ నీమీద దయ దలిచే మంచిగా బుద్ధి చెప్పాలను కున్నాను. జాగ్రత్త. ఇక మంచైనా, ఆడ పిల్లలతో జాగ్రత్తగా వ్యవహరించు. వాళ్లకు గౌరవం, అబిమానం వుంటాయనే సంగతి మరిచి పోకు. ఏదో వ్రాశావని జవాబిస్తే అమర్యాదగా, పొగరుబోతు రాతలురాస్తావా. ఇవేనా నీ ఆదర్శాలూ ఆశయాలూను డామిట్! బుద్ధిగలిగుండు." కోపంతో వూగి పోతూంది రజిని. దెబ్బ తిన్న ఆడ సింహంలా గర్జిస్తూంది ఆమె.

సుధాకర్ ముఖం అవమానంతో నల్ల బడి పోయింది. వంచిన తల యెత్త లేక పోయాడు.

"ఇక పోనీ రజినీ పాపం ఏదో బుద్ధి గడ్డితిని అలా చేశాడు. తనలో లేని భావాలను చాటుకొని ఆదర్శవాది కావాలను కున్నాడు పాపం" రాధిక కాస్త సానుభూతి చూపింది.

సిగ్గుతో చచ్చిపోయాడు సుధాకర్. ఈలాంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని ఎన్నడూ వూహించలేదు వేజేతులా చేసుకున్నాడు తను. నిజంగానే అందమైన అమ్మాయిలంటే పడి చచ్చే తాను ఈ కోతలు ఎందకు కోయాలి? వీళ్లతో యింత అవమానం ఎందుకు పొందాలి. ఛీ రాక్షసుల్లాంటి ఆడపిల్లలు. ఎంత అవమానం! రోషంతో ముఖం ఎఱ్ఱ బడింది. ఒక్క వుదుటున లేచి బయట పడ్డాడు

"ఏమండోయ్ మీ బ్యాగ్" పరుగున బయటికి తీసు కొచ్చింది రాధిక.

"థాంక్స్" కసిగా తనలోనే గొణుక్కున్నాడు.

"ఈ 'అండి' లకు గుడ్ బై కొట్టారాండి" వెనుక వైపు నుండి సూటిగా వచ్చిన మాటలు పక పకలు మరి కాస్త వేగంగా పరుగు తీయించాయి సుధాకర్‌ను. ●



ఒకనాడు సంభాషణల్లో ప్రసంగ వశాత్తూ తైమూరు మౌల్వీ నసీరుద్దీన్‌ని అడిగేడు.

"స్వర్గం పెద్దదా? నరకం పెద్దదా?" ఆ ప్రశ్న విని అందరూ ముఖముఖాలు చూచుకున్నారు. అది నిజంగా అపూర్వమైన ప్రశ్న.

మౌల్వీ తడుముకోకుండా జవాబు చెప్పేడు.

"స్వర్గమే పెద్దది."

"ఆ సంగతి నీకెల్లా తెలుసు?"

"ప్రపంచంలో భాగ్యవంతులకన్న, బీదవాళ్ల జనాభాయే ఎక్కువ కనుక" అని మౌల్వీ సమాధానం ఇచ్చాడు. ●

మౌల్వీనసిరుద్దీన్ - కథలు

*మహీధర్ నళినీ మోహన్

బాలనటి బేబీ పద్మిని



'ఆస్తిపరులు'లో బేబి పద్మిని, నాగేశ్వరరావు.

వీధిలోను, ఇంట్లోను అంతా ఒకటే గొడవగా చెప్పుకుంటున్నారు "శ్రీధర్ కొత్త చిత్రంలోకి నటించగలిగే అందమయిన అయిదేళ్ల అమ్మాయి కావాలిట! వెళ్లేవాళ్లేవరూ నచ్చటంలేదుట శ్రీదర్‌కి" అని.

ఈ మాటలన్నీ—గెడ్డంకింద చేతులానించి ఓ అయిదేళ్లపిల్ల వింటున్నది. ఆ చిన్ని బుర్రనిండా ఆలోచనలు కలదిరుగుతున్నవి. ఉన్నట్టుండి ఒక్క ఉదటున పైకిలేచి, "నాన్నా, నన్ను శ్రీధర్ దగ్గరికి తీసుకెళ్లు! నేను ఆయనకి నచ్చేలా చేసి మెప్పిస్తాను" అన్నది ఆ చిన్నారి. ఆ ఆవేశానికి తండ్రి ఆశ్చర్య చకితుడయి—నవ్వి పూరుకున్నాడు "లేదునాన్నా! నన్ను తీసుకెళ్ళు. తప్పకుండా విజయం సాధిస్తాను" అంటూ ఆయన్ని ఒత్తిడి చేసింది. శ్రీధర్ దగ్గరికివెళ్లి నమస్కారంచేసి తనను తనే పరిచయం చేసుకున్నది. సంభాషణ చెప్పింది. అభినయించేసి చూపింది. ఆ పసిదాని సంస్కారానికీ, నటనకూ, ముద్దులొలికే మాటలకూ ఆయన ముగ్ధుడయి—"వెరీగుడ్ పప్పీ, నీలాంటి ఆర్టిస్టుకోసమే నేను వెతుకుతున్నది" అన్నాడు, నవ్వుతూ.

*   *   *

'పప్పీ' అనేది బేబీ పద్మినికి ముద్దుపేరు తెలిసినవాళ్ళు, సన్నిహితులు అలానే పిలుస్తారు. శ్రీధర్ దర్శకత్వంలో నిర్మించబడిన "నెంజిల్ వోర్ ఆలయమ్" పప్పీ తొలి చిత్రమయితే, "అనుబంధాలు" ఆ అమ్మాయి నటించిన తొలి తెలుగు చిత్రం. రెండు మూడేళ్ల పిల్లగా ఉన్నప్పుడే రేడియోలో వచ్చే పాటల్నివింటూ—వాటికి అనుగుణంగా అభినయించేస్తూ, అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఉండేది. పప్పీ నటించిన మొదటి చిత్రం విడుదలకాగానే— ఎందరో ఆమెని ప్రశంసించారు. ఊహ తెలిసీ తెలియని ఆ వయసులో అంత బాగా చేసినందుకు ఎంతగానో అభినందించారు.

*   *   *

తల్లిదండ్రులనుంచే పిల్లలకు సంస్కారం అలవడుతుందనే దానిలో ఎంత నిజం ఉందో తెలీదుగాని, ఆ మాటమాత్రం అసత్యం కాదనిపిస్తుంది నాకు—పప్పీని చూసినప్పుడు. ఆమె తలిదండ్రులు శ్రీ చక్రవర్తి, శ్రీమతి రాధాబాయి ఇరువురూ విద్యాధికులు. వారి పెంపకంలో శిక్షణలో చక్కని బాట అలవడింది 'హోలీఏంజల్స్' కాన్వెంటులో గత సంవత్సరం ఫోర్త్ స్టాండర్డ్ చదువుతూండగా—షూటింగుల బిజీవల్ల—పప్పీ స్కూలు విద్యాభ్యాసానికి అంతరాయం కలిగింది. ఇపుడు యింటి వద్దనే చదువుకుంటోంది.

*   *

పప్పీ ఇంతవరకు 30 చిత్రాలలో నటించింది. అవి తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ బాషా చిత్రాలు ఈ పంచ



"లేతమనసులు"లో జమున, బేబి పద్మిని.

బేబీ పద్మిని

భాషల నటి ఆంధ్ర ఫిలింస్ ఫాన్స్ అసోసి యేషన్‌వారు నిర్వహించిన ఫిలిమ్ బాలెట్స్ (1963)లో ఉత్తమ బాల నటిగా ఎన్ని కయింది. ఆ సంవత్సరమేకాదు. ఈ ఏడాది కూడా కేరళ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ చేత, మద్రాసు ఫిలింఫాన్స్ అసోసియేషన్ వారిచేతా కూడా ఉత్తమ బాల నటిగా ఎన్నిక కావడం ముదావహమయిన విషయం. ఇటీవల స్థానిక నెహ్రూ స్టేడియంలో కేంద్ర రేడియో సమాచారశాఖా మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ పప్పీకి షీల్డు బహూకరించారు.

ఏ. వి. యమ్. వారు నిర్మించిన "కుళం దయుమ్ దైవముమ్" చిత్రంలో ద్విపా త్రాభినయం చేసింది. వైవిధ్యంగల ఆరెండు భూమికల్నీ నేర్పుతో పోషించింది పప్పీ. ఆ చిత్రానికి కేంద్ర ప్రభుత్వ బహుమతి లభిం చింది. మే 25న ఢిల్లీలో జరిగిన బహు మతి ప్రదానోత్సవంలో పాల్గొని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధినుంచి వెండి షీల్డ్ అందుకున్నది. ఈ పసిదాని నటనకు ప్రధాని కూడ ముగ్ధురాలై ఎత్తుకు ముద్దాడారు. ఎంతగానో కొనియాడారు.

బేబీ పద్మిని ప్రస్తుతం మూడు తెలుగు చిత్రాల్లో నటిస్తున్నది. అవి: ఏ. వి. యం. వారి "లేత మనసులు", రవీంద్రా ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి "డాక్టర్ ఆనంద్" జగ పతీ పిక్చర్స్‌వారి "ఆస్తిపరులు" చిత్రాలు. తీరిక వేళల్లో ఈతకొడుతుంది. పుస్త కాలు చదువుతుంది. డాన్స్ చేస్తుంది. దర్శకులు శ్రీధర్, కృష్ణన్ పంజు, వి. మధు సూదనరావుగార్లంటే పప్పీకి అభిమానం.

పప్పీకి దైవభక్తి ఎక్కువ. కారులో వెళ్తున్నప్పుడు మార్గమధ్యంలో ఎక్కడయినా దేవాలయం కనిపిస్తే అక్కడ కారు ఆపు చేయవలసిందే. పెద్ద పెద్దవాళ్ళమధ్యకువచ్చి కూచుని సమయస్ఫూర్తిగామాట్లాడి నవ్విం చడం యీ చిన్నారి మంచి లక్షణాలలో ఒకటి. సంస్కృతం కూడ నేర్చుకుంటోంది.

తొమ్మిదేళ్ల యీ అమ్మాయిని "నీ కోరిక ఏమిటివప్పీ?' అని అడిగినప్పుడు ఆమె యిచ్చిన జవాబు విన్నవారు ఆశ్చర్య పడకమానరు. "అంతర్జాతీయ తారనయి, ఖ్యాతి గడించాలనేది నా కోరికండీ!" అన్నది. అంతటి కృషి పట్టుదలా పప్పీలో ఉన్నవి.

—మోహన కుమార్ ●

చిత్రలహరి



'శ్రీకృష్ణతులాభారం'లో జమున

పరమానందయ్య శిష్యులకథ శతదినోత్సవ విశేషాలు!

గత నెల 17 వ తేదీన హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో శ్రీ దేవీ ప్రొడ క్షన్స్‌వారి "పరమానందయ్య శిష్యులుకథ" చిత్రానికి 15 కేంద్రాలను జోడించి శత దినోత్సవం జరిపారు. నిర్మాత—శ్రీ తోట సుబ్బారావు, పూర్ణా అధినేత శ్రీ కామరాజు, రాష్ట్రమంత్రులు శ్రీ చల్లపల్లి రాజాగార్ని సభాధ్యక్షులుగాను, శ్రీ ఎం. ఎస్. లక్ష్మీ నర్సయ్యగార్ని సభకు ముఖ్య అతిథిగాను ఆహ్వా నించి పూలమాలలతో సత్కరించారు నటీ నటులకు, సాంకేతిక నిపుణులకు, చిత్ర ప్రదర్శనదార్లకు, పంపిణీదార్లకు మొత్తం 42 షీల్డులు బహుకరించారు నిర్మాత. పూర్ణావారు 150 షీల్డుల్లోను ఒకటినిర్మా తకూ, మిగిలినవి థియేటర్లవారికేయిచ్చారు. పలువురు ప్రసంగించిన తదుపరి శ్రీ సెల్వ రాజ్ వందన సమర్పణతో సభ ముగిసింది.

భువనసుందరి కథ

శ్రీదేవి ప్రొడక్షన్స్‌వారు యీసారి "భువన సుందరి కథ" చిత్రాన్ని నిర్మించే తలం పుతో ఉన్నారు. యన్. టి. రామారావు కథానాయకుడిగా నటిస్తారు. కథానాయిక భూమిక ధరించేందుకు వో చక్కని యువతి కోసం అన్వేషిస్తున్నారు. పరమానందయ్య శిష్యులు కథ చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులందరూ యీ చిత్రానికీ ఉంటారు. కథ : జి. వి. జి., మాటలు : బి. ఎల్. ఎన్. ఆచార్య, దర్శకత్వం : సి. పుల్లయ్య, నిర్మాత : తోట సుబ్బారావు.

అడుగుజాడలు

నవజ్యోతి ఫిలింస్‌వారి "అడుగుజాడలు" చిత్ర నిర్మాణం పూర్తి కావస్తున్నది. సెప్టెం బరులో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దర్శకత్వం: తాపీ చాణక్య, నిర్మాతలు: సాంబశివరావు, వందనం.

* * *

పద్మ పట్టుపాన్పుపై మోచేయి ఆన్చుకు



'పిడుగురాముడు'లో రాజశ్రీ, యన్. టి. రామారావు

కూచుని జరిగిపోయినదానికి దుఃఖిస్తున్నది. గోపి మెల్లగా ఆమె చెంతకువచ్చాడు. భుజం మీాద చెయ్యివేసి, "పద్మా, నీచిన్ని బుర్రను యిటువంటి గడ్డు సమస్యలతో కలతపర చడం అంత మంచిదికాదు!" అన్నాడు. పద్మ బుసలు కొడుతూ, విసురుగా లేచి, "హు! ఎంత ప్రేమ నామీాద!" అంటూ విది లించుకుంది. "ప్రేమ!" చెప్పబోయాడు గోపి. పద్మ మెరపుతీగలా అతడి మొలలోని బాకులాగి తీవ్రంగాచూస్తూ "దుర్మార్గుడా! మళ్లీ నన్ను తాకావంటే యీ బాకు నీ గుండెల్లో దిగిపోతుంది" అన్నది. గోపి నవ్వాడు "శభాష్, శభాష్! భారతనారి గౌరవం నిలబెట్టావ్! మానుషంగల మగు వకు ప్రాణంకన్న మానం విలువయినదని రుజువు చేశావ్!" అంటూ ఆమె చేతిలోని బాకు లాక్కున్నాడు. రసభరితమయిన యీ సన్నివేశం గౌరీ ప్రొడక్షన్స్‌వారి 7 వ చిత్రం లోనిది. రచన. పాలగుమ్మి పద్మరాజు, సంగీతం: కోదండపాణి, దర్శకత్వం: జి. విశ్వనాథం, నిర్వహణ· యస్. భావనారాయణ.



'ఆస్తిపరులు'లో జయలలిత, నాగేశ్వరరావు

రామ్సేఆర్ట్ ప్రొడక్షన్స్

రామ్సే ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారు వినూత్న విశిష్టపంథాలో ఒక సాంఘిక చిత్రం నిర్మించే సన్నాహాలలో ఉన్నారు ఈ చిత్రానికి ప్రసిద్ధ దర్శకుడు శ్రీ కె ప్రత్యగాత్మ దర్శకత్వం వహి వహిస్తారు ఆచార్య ఆత్రేయ రచనా బాధ్యత చేపట్టారు ప్రస్తుతం స్క్రిప్టు పని జరుగు తున్నది. అభ్యుదయ భావాలుగల యువకుడు శ్రీ వై. సి. రామమూర్తి ఎం. ఏ., ఎల్. ఎల్. బి. యీ చిత్ర నిర్మాత. వీరి నిర్మాణ పర్యవేక్షణలో "కల్పన చిత్ర" అనే కొత్త సంస్థ శ్రీ గిడుతూరి సూర్యం దర్శకత్వంలో ఒక సాంఘిక చిత్రం నిర్మించనున్నది.

మద్రాసులో శ్రీ కోరాడ నృత్య ప్రదర్శనలు

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు తన బృందంతో ప్రప్రథమంగా ఆగస్టు 6 వ తేదీన స్థానిక వాణీ మహల్ (టి. నగర్)లో శ్రీ బి. యన్. రెడ్డి అధ్యక్షతను, ఆగస్టు 7 వ చిల్డ్రన్స్ థియేటర్‌లో ప్రొఫెసర్ శ్రీ సాంబమూర్తి అధ్యక్షతను — కూచిపూడి నాట్యప్రదర్శ నలు యిస్తారు.

తొలిసారిగా కూచిపూడి నాట్యమును విదేశాల్లో ప్రచారం చేసిన ఘనత శ్రీ కోరాడ నరసింహారావుకే దక్కింది.

1960 లో యునెస్కో, పారిస్ సాంస్కృతికోత్సవాలలో పాల్గొని ప్రపంచ ఉత్తమ నర్తకుని బహుమతిని పొందారు. శ్రీ నరసింహారావు ఇరవయిమూడు దేశాలలో పర్యటించి — ఎలిజబెత్ రాణి, డ్యూక్ ఆఫ్ ఎడింబరో, జాన్ కెనెడి, బుల్గానిన్, కృశ్చేవ్, లిండన్ జాన్సన్, కల్నల్ నాజర్, ఎన్క్రూమా



'రతీ మన్మధ'లో కృష్ణకుమారి

సుకర్నో, జవహర్‌లాల్, డా. రాధాకృష్ణ మొదలయినవారి ప్రశంసలను పొందారు. భారత సైనికుల వినోదం కోసం లడక్, నీఫా రంగాలలో కూడా శ్రీ కోరాడ ప్రదర్శనలు యిచ్చారు.

నెఫ్జా తృతీయ నాటకపోటీలు

నెల్లూరు ఫిలిమ్ జర్నలిస్ట్స్ అసోసి యేషన్ వారు 1967 జనవరి 5 నుండి 11 వరకు నెల్లూరు టవున్ హాలులో రాష్ట్ర స్థాయిన నాటక, నాటిక, ఏక పాత్రాభినయ పోటీలు భారీయెత్తున నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వివరములకు: కార్యదర్శి, నెఫ్జా నాటక కళాపరిషత్, 170, ఎం. వి. అగ్రహారం, నెల్లూరుకు వ్రాయాలి.

—మోహన్‌కుమార్

మద్రాసులో ఎం. ఆర్. ఏ. బృందం సంగీత కచేరీలు

మద్రాసులో పది రోజులపాటు జరిగిన సింగ్—అవుట్ ఆస్ట్రేలియా సంగీత కచే రీలు పాశ్చాత్య సంగీతాభిమానులకు చక్కని విందు చేశాయి.

ఆస్ట్రేలియానుంచివచ్చిన ఈ ఎం ఆర్.ఏ. (మోరల్ రీ ఆర్మమెంట్) ఔత్సాహికబృందాన్ని

...సంగీత కచేరీలు

ప్రధాన అతిథులుగా ఆహ్వానించి శ్రీమతి, శ్రీ టి. టి. రంగస్వామిగారలు మద్రాసులో న్యూ ఉడ్‌లాండ్స్‌లో జూలై 18 వతేదీ సాయంత్రం తేనీటి విందు నొకదాన్ని ఏర్పాటు చేశారు.

ఈ బృందంలో ఎక్కువభాగం విద్యార్థులు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండియా, కొరియా, చైనా, ఫిలిప్పైన్, జర్మనీ దేశాలకు చెందిన ఈ బృందంలోని సభ్యులు ఎంతో కలిసి కట్టుగా, ఉత్సాహంతో కృషిచేసి రూపొందించిన చక్కని సంగీతాన్ని శ్రోతలకు వినిపించారు.

జూలై 19 వ తేదీనుంచి 28 వ తేదీ వరకూ మద్రాసులో వీరి ప్రదర్శనలు జరిగాయి.

ఈ బృందం ప్రధాన ఆదర్శం అంతర్జాతీయ సహకారం పెంపొందటం దేశ దేశాలు అభ్యున్నతిని, ఔన్నత్యాన్ని సాధించాలన్న కాంక్ష, ఆశాభావం వీరి ప్రదర్శనలలో ప్రస్ఫుటమవుతుంది.

వీరి ప్రదర్శన ఉన్నట్టుండి పెద్ద ధ్వనితో ప్రారంభమై, అతివేగంగా కొనసాగుతూ వినే వారికి ఆనందోత్సాహాలను, ఎంతో వినోదాన్ని అందిస్తుంది.

ఈ కార్యక్రమాలు విజయవంతం కావటానికి వారిలోని సంఘీభావం, ఉత్సాహం ఒక ఆదర్శంకోసం చేస్తున్న కృషితోకూడిన ఆరాధనలే ముఖ్యకారణం అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

వీరి పాటలు, వాటికి మరింత శోభను చేకూర్చే వాద్య సంగీతం ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి

ఈ బృందంలో ఉన్న ఇద్దరు భారతీయ బాలికలు "బఢే ఛలో" అన్న కోరస్ పాటకు నాయకత్వం వహిస్తారు. పెనలోప్ త్వాయ్‌టెస్ సంగీత దర్శకత్వం వహిస్తారు. పెనలోప్ త్వాయ్‌టెస్ సంగీత దర్శకత్వంలో జరిగిన ఈ ఎం. ఆర్. ఏ. ప్రదర్శనలు ప్రకటనలలో పేర్కొన్నట్టు నిజంగా ఒక "మ్యూజికల్ ఎక్స్‌ప్లోషన్" అనటంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు.

—మాధవ్

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras 1. Phone. Editorial 21747; Other depts. 29766. Chief Editor. S. Sambhu Prasad.

Regd. No. 4439 ANDHRA SACHITRA VARA PATRIKA

